308044

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ANDHRA PATRIKA
Regd.No. H/HD. 231
ఉదయం

ఆంధ్రపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

సంపుటం: 76 సంచిక: 304 | హైదరాబాదు సోమవారం 5-2-90 | పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా సర్వత్ర పది పైసలు అదనం)

వివాదాలమంటల్లో కొత్తభవనం కాలింది

మల్కాజిగిరి, ఫిబ్రవరి 4: తార్నాక సమీపంలోని హబ్సిగూడా ప్రాంతంలో ఆదివారం ఉదయం 11 గంటలకు క్రొత్తగా కడుతున్న భవనం అగ్ని ప్రమాదానికి గురైంది.

సెంట్రింగ్‌చెక్క, సెంట్రింగ్ అధారంగా యుండే కట్టెలు, తడకలు, స్కూటరు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ భవనం యజమాని శ్రీ యాదగిరి రెడ్డి కథనం ప్రకారం 290 నర్సేనం బర్‌గల ఈ చారిత్ర నామధారం గ్రామం లోకి వస్తుందనీ, మేజర్ హాజరుద్దీన్ దగ్గర తాను పది సంవత్సరాల క్రితం కొన్నట్లు తెలిపారు.

కాగా ఈ స్థలం హబ్సిగూడా విలేజిలోకి వస్తుందని, కనుక అది యూనివర్సిటీకి చెందినదని అప్పటి వైస్‌ఛాన్సలర్ శ్రీ జగన్‌మోహన్‌రెడ్డి కోర్టుకు వెళ్లారని ఆయన చెప్పారు. అయితే పది సంవత్సరాల క్రితం కోర్టులోయున్న ఈ కేసు ఒక నెలరోజుల క్రితం హైకోర్టులో ఆ భూమినావారం విలేజ్ క్రిందకే వస్తుందని, అది శ్రీ యాదగిరిరెడ్డికి చెందినదని తీర్పు నిచ్చారు

కోర్టునుండి తీర్పువచ్చిన వెంటనే శ్రీ యాదగిరిరెడ్డి అక్కడ భవన నిర్మాణం చేపట్టారు కాగా తమస్థలంలో అక్రమంగా శ్రీ యాదగిరిరెడ్డి భవనం నిర్మిస్తున్నాడని ఎ.బి.వి.పి కి చెందిన యూనివర్సిటీ విద్యార్థులు వంద మంది వచ్చి పెట్రోలుపోసి ఎ.హెచ్. ఎక్స్. 4035 నెంబరుగల స్కూటర్, 3 హెచ్.పి. కరెంటు మోటారును తగులబెట్టారు. తడకలు, కట్టెలుకూడా తగులబెట్టారు. అక్కడే కూలీలుగా పనిచేస్తున్న పనివారిని బెదిరించగా కొట్టారని శ్రీ రెడ్డి తెలిపారు. తన అన్నకొడుకు వెంకటరెడ్డిపైకూడా దౌర్జన్యం చేసారని అన్నారు.

అంతేకాక దిల్‌సుఖ్‌నగర్ బస్‌డిపోకు చెందిన 90-డి బస్సుపై దాడిచేశారు. ప్రయాణీకులు ఉన్నారని చూడకుండా రాళ్ళతో దౌర్జన్యం చేయగా ఒకచిన్నబాలుడికి, మహిళలకు గాయాలు అయినట్టు బస్‌డ్రైవర్, కండక్టర్ తెలిపారు.

ఈ భవనం ముహూర్తంరోజున ఇప్పటి వైస్‌ఛాన్సలర్ శ్రీ నవనీతరావ్ వచ్చి పూజలు జరిపారని ఆయన చెప్పారు. అంతేకాక తమభూమి ఎక్కడినుండో చూపి అక్కడ యూనివర్సిటీకి చెందిన గార్డులనుకూడా కాపలాగా పెట్టారని ఆయన అన్నారు. ఈ రోజు ఎ.బి.వి.పి. విద్యార్థులు యూనివర్సిటీ గార్డులను కూడా బెదిరించారనీ, మళ్ళీ ఇక్కడ భవననిర్మాణం చేబడితే ప్రాణాలు తీస్తామని బెదిరించారనీ ప్రత్యక్ష సాక్షులు తెలిపారు ఈ కేసును యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ సి.ఐ. శ్రీ బాబ్జి, ఎస్.ఐ. శ్రీ బి సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నారు

రెండుమూడేళ్ళలోచెన్నపట్నానికిగంగమ్మపయనం

ప్రయాణఖర్చులో 30 కోట్లకు కరుణ 'శాంక్షన్'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4:

మద్రాసునగరానికి 5 టి.ఎం.సిల మంచినీరును సరఫరాచేసే తెలుగుగంగ ప్రాజెక్టుకు 30 కోట్ల రూపాయలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇవ్వడానికి తమిళనాడు ప్రభుత్వం అంగీకరించింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రభుత్వాలమధ్య ఈ మేరకు ఆదివారంనాడు ఒప్పందం కుదిరింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఈ రోజు తార్నాకలోని డా. చెన్నారెడ్డి నివాసగృహంలో సమావేశమై ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నారు. తెలుగుగంగ ప్రాజెక్టుద్వారా 1992-93 నాటికి మద్రాసుకు నీరును సరఫరాచేయడానికి ఈ ప్రాజెక్టు పనులను త్వరితగతిని పూర్తిచేయాలని ఈ సమావేశంలో ఇద్దరు ముఖ్యమంత్రులు నిర్ణయించారు.

తెలుగుగంగ ప్రాజెక్టు పనులకు తమిళనాడు ప్రభుత్వం ఈ సంవత్సరం మార్చిలో 15 కోట్ల రూపాయలు, ఏప్రియల్ నెలలో 15 కోట్ల రూపాయలు తనవాటా నిధుల క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇవ్వడానికి ఈ సమావేశంలో అంగీకరించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి ఈ సమావేశానంతరం పత్రికావిలేఖరులకు తెలిపారు. తెలుగుగంగ ప్రాజెక్టు పనులకు 47 కోట్ల రూపాయలను ఇదివరకే తమప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇచ్చిందని, వచ్చే రెండు నెలలలో మరో 30 కోట్ల రూపాయలను ఇస్తుందని, దీనితో కలసి తమిళనాడు ప్రభుత్వం మొత్తం 77 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు అవుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి తెలిపారు.

తెలుగుగంగ ప్రాజెక్టుకు ఇప్పటివరకు 310 కోట్ల 11 లక్షల రూపాయలను ఖర్చుచేయడం జరిగిందని, దీనిలో తమిళనాడు ప్రభుత్వం తనవాటా క్రింద 83 కోట్ల 61 లక్షల రూపాయలు ఇవ్వవలసివున్నదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి తెలిపారు. తెలుగుగంగ ప్రాజెక్టుకు నిధుల వాటాలకు సంబంధించి రెండు రాష్ట్రాలమధ్య ఆర్థికపరమైన ఇబ్బందులు ఏమీలేవని డా. చెన్నారెడ్డి తెలిపారు. తెలుగుగంగ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 73 శాతం నిధులు, తమిళనాడు ప్రభుత్వం 27 శాతం నిధులు సమకూర్చాలని సవరించిన అంచనాల ప్రకారం 900 కోట్ల రూపాయల వ్యయం ఈ ప్రాజెక్టుకు అవుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సోమశిల ప్రాజెక్టు రెండవదశకు 12 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని ఆయన తెలిపారు. తెలుగుగంగ ప్రాజెక్టు ఇబ్బందులను అధిగమించి ఆ పనులను త్వరితగతిని కొనసాగించాలని రెండు ప్రభుత్వాలు నిర్ణయించాయని డా. చెన్నారెడ్డి తెలిపారు తెలుగుగంగ ప్రాజెక్టు రెండవ విషయంలో సిబ్బంది కొన్న విషయంలో ఎదురైన ఇబ్బందులవల్ల, శాసనసభ, లోక్‌సభ ఎన్నికలమూలంగాను ఈ ప్రాజెక్టు పనులలో జాప్యం జరిగిందని ఆయన తెలిపారు. ఈ రోజు జరిగిన సమావేశంలో తెలుగుగంగ ప్రాజెక్టు పనులను సమీక్షించడం జరిగిందనీ, నిర్ణీత గడువు నిర్ణయించి ఈ ప్రాజెక్టుపనులను పూర్తిచేయాలని నిర్ణయించామని ఆయన తెలిపారు.

వచ్చే రెండు వారాలలో రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులు మద్రాసులో ఈ ప్రాజెక్టుపనులను సమీక్షించి తమిళనాడు ముఖ్యమంత్రికి వివరిస్తారని రెండు పక్షాలు ఈ ప్రాజెక్టుపట్ల ఎంతో ఆసక్తితో ఉన్నారని డా. చెన్నారెడ్డి తెలిపారు. ఈ సమావేశంపట్ల తాను ఎంతోసంతోషంగా ఉన్నానని, సుహృద్భావంతో, రాజకీయాలకు అతీతంగా తెలుగుగంగ ప్రాజెక్టును పూర్తిచేయడమే తమధ్యేయమని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి అన్నారు. డా. చెన్నారెడ్డి, తాను పాతస్నేహితులమని స్నేహం విజయానికి సూచకమైనదని ఆయన చెప్పారు. సింగరేణి బొగ్గుగనులనుంచి తమిళనాడుకు బొగ్గు సరఫరావిషయంలో ట్రాఫిక్‌పరమైన కొన్ని సమస్యలు ఎదురైనాయని కేంద్రప్రభుత్వం అనుమతితో బొగ్గు లింకేజి విషయంపై ఆంధ్రప్రదేశ్ తమిళనాడు ప్రభుత్వాలు సంయుక్త సమావేశం జరపాలని ఈ సమావేశంలో నిర్ణయించామని ఆయన తెలిపారు.

తెలుగుగంగ విషయంలో జలసంబంధమైన అనుమతి, కృష్ణానది మిగులు జలాల విషయంపై తాను కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నానని, గతప్రభుత్వం ఇటువంటి సమావేశానికి విముఖత చూపిందని ఆయన తెలిపారు. కల్వకం, నైవేలి విద్యుత్ ప్రాజెక్టులనుంచి మనరాష్ట్రానికి కేంద్రప్రభుత్వం సూత్రం క్రింద రావలసిన విద్యుత్ విషయంలో సమస్య ప్రస్తుతం ఏదీలేదని డా. చెన్నారెడ్డి తెలిపారు.

ప్రాంతీయపార్టీలపట్ల దేవీలాల్ ప్రకటన వ్యక్తిగతమైనది

ప్రాంతీయపార్టీలపట్ల ఉపప్రధాని శ్రీ దేవీలాల్ చేసిన ప్రకటన ఆయన వ్యక్తిగత ప్రకటన మాత్రమేనని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి వ్యాఖ్యానించారు. జాతీయపార్టీ అయిన జనతాదళ్ ఇటీవల లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలలో కర్ణాటక రాష్ట్రంలో అపజయం పాలైందని, ప్రాంతీయ పార్టీలు కొన్ని రాష్ట్రాలలో విజయం సాధించాయని ఆయన అన్నారు.

జనతాదళ్, డి.ఎం.కె. పార్టీలు నేషనల్‌ఫ్రంట్ ప్రభుత్వంలో భాగస్వామ్యం అయినందున దేవీలాల్ వ్యాఖ్య పెద్దగా పట్టించుకోవలసిన పనిలేదని ఆయన అన్నారు.

తమిళనాడులో లోక్‌సభ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్(ఐ) పార్టీని గెలిపించిన విషయాన్ని విలేఖరులు శ్రీ కరుణానిధి దృష్టికి తీసుకురాగా దక్షిణాది ప్రజలు శ్రీ రాజీవ్‌గాంధీని ప్రధాని చేయాలని ఆకాంక్షించడంవల్లనే దక్షిణాదిలో కాంగ్రెస్(ఐ) పార్టీ విజయం సాధించిందని ఆయన అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి శ్రీ రాజీవ్‌గాంధీ 11 సార్లు తమిళనాడులో ప్రచారం చేసినప్పటికీ డి.ఎం.కె. పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారని శ్రీ కరుణానిధి తెలిపారు.

తెలుగుగంగ ప్రాజెక్టు విషయంపై తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలమధ్య జరిగిన చర్చలలో ఆంధ్రప్రదేశ్ తరపున ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి, ఆర్థికశాఖ మంత్రి శ్రీ కె. రోశయ్య, ప్రభుత్వప్రధాన కార్యదర్శి శ్రీ జి ఆర్ రాయర్, ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ ఎస్.ఆర్. రామమూర్తి, అదనపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సంతానం, ప్రణాళికకార్యదర్శి శ్రీ సి.ఎస్ రావు, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. నారాయణ, ఇరిగేషన్‌శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీ కె. మాధవరావు, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు తదితర ఉన్నతాధికారులు పాల్గొనగా, తమిళనాడు తరపున ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి, విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ ఎన్. వీరాస్వామి, పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ దురై మురుగన్, పబ్లిక్ హెల్త్‌శాఖమంత్రి డా. పానుమడురైవ శిగామణి తమిళనాడు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ ఎం.ఎం. రాజేంద్రన్, ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ [illegible] గువగుహాన్ తదితర ఉన్నతాధికారులు [illegible]

సి.బి.ఐ.సహకారానికి 'ఇంటర్‌పోల్' సూచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 4

బోఫోర్స్ ముడుపులపై సమాచారాన్ని అందించేందుకు వీలుగా సి.బి.ఐ "లెటరాగేటరీ" ఇవ్వాలని స్వీడిష్ ఇంటర్‌పోల్ కోరింది

బోఫోర్స్ ముడుపుల విచారణలో స్వీడన్ అధికారుల సహాయాన్ని పొందేందుకు "లెటరాగేటరీ" కీలకమైంది కావటంతో, ఇంటర్‌పోల్ విజ్ఞప్తి, బోఫోర్స్ పరిశోధనలో ముందడుగుగా భావిస్తున్నారు. స్టాక్‌హోమ్‌లోని ఇంటర్‌పోల్ ఈ నెల రెండున విజ్ఞప్తి చేసిందని ప్రధానమంత్రి కార్యాలయవర్గాలు తెలిపాయి.

అయితే ఈ లెటరాగేటరీని స్వీకరిస్తారా? లేదా? అన్న విషయాన్ని స్వీడిష్ అధికారులు స్పష్టం చెయ్యలేదని ఆవర్గాలు చెప్పాలు

బోఫోర్స్ ముడుపుల ఖాతాకు సంబంధించి ఎన్నో అధికారాలు అందజేసే సమాచారాన్ని బోఫోర్స్ ముడుపుల విచారణలో తప్ప ఇతరవిధంగా ఉపయోగించకూడదని కేంద్ర దర్యాప్తు సంస్థ(సి.బి.ఐ.) ఢిల్లీకోర్టుకు హామీ ఇచ్చింది

సి.బి.ఐ. డైరెక్టర్ రాజేంద్రశేఖర్ ఈ మేరకు లిఖిత హామీపత్రాన్ని ప్రత్యేకన్యాయమూర్తి ఆర్.సి. జైన్‌కు శనివారం నాడు అందజేశారు.

సి.బి.ఐ. బోఫోర్స్ ముడుపుల ఖాతాలపై పరిశోధన చేసేందుకు వీలుగా డాక్యుమెంట్లను, సమాచారాన్ని అందజేయటానికి స్వీడన్ అధికారులను ఆదేశించాలని సి.బి.ఐ. శుక్రవారంనాడు ఢిల్లీకోర్టులో "లెటరాగేటరీ" ని దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అయితే సిబిఐ శుక్రవారంనాడు లిఖిత హామీపత్రాన్ని ఇవ్వనందున కేసును పరిశీలించటానికి శ్రీ జైన్ నిరాకరించారు.

బోఫోర్స్ కేసులో మరొముందడుగు

రష్యాకమ్యూనిస్టుపార్టీలో పెరిస్త్రోయికా

మాస్కో, ఫిబ్రవరి 4

రష్యా పాలనాధికారులపై కమ్యూనిస్టుపార్టీ ఏడు దశాబ్దాలనుంచి కొనసాగిస్తున్న గుత్తాధిపత్యాన్ని వదులుకొని వివిధరాజకీయ పార్టీలకు స్థానం కల్పించాలని పార్టీ నాయకత్వాన్ని అధ్యక్షుడు గోర్బచెవ్ కోరబోతున్నారు.

సోవియట్ వార్తాసంస్థ ఇంటర్‌ఫాక్స్ ఈ విషయాన్ని తెలియజేస్తూ సోమవారం నుంచి జరగబోయే పార్టీ కేంద్ర సంఘం వ్యవస్థను మార్చే ప్రతిపాదనను కూడా చేయబోతున్నట్లు పేర్కొంది.

పార్టీలోని అతివాదుల బలాన్ని తగ్గించేందుకు కేంద్రసంఘం సభ్యులసంఖ్య 251 నుంచి 200కు తగ్గించాలని కూడా గోర్బచెవ్ కోరబోతున్నారు.

గోర్బచెవ్ అధికారంలోఉన్న ఐదేళ్లకాలాన్ని విశ్లేషించే ఈ పార్టీ కేంద్రసంఘం సమావేశాలు, రష్యా భవిష్యత్ కార్యక్రమాలకు వేదికగా కూడా భావిస్తున్నారు.

శ్రీలంకకు జ్వరతొలగింది: శాంతిదిశగాఅడుగుపడింది

కొలంబో, ఫిబ్రవరి 4:

శ్రీలంకను పట్టిపీడించిన సమస్యలు తొలగిపోయాయని, అభివృద్ధి, శాంతి యుత వాతావరణంలోకి దేశం అడుగు పెడుతున్నదని, శ్రీలంక 42వ స్వాతంత్ర్యపు దినోత్సవ సందర్భంగా అధ్యక్షుడు రణసింగే ప్రేమదాస సందేశాన్ని ఇచ్చారు.

శ్రీలంక ప్రతిపక్ష నాయకురాలు, మాజీప్రధాని సిరిమావో బండారునాయకె స్వాతంత్ర్య దినోత్సవ ప్రకటనను చేస్తూ శ్రీలంకలో నేరాలు, హింసాత్మక సంఘటనలు పెచ్చుమీరి పోయాయని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాలను పాటించాలన్న ఉత్సాహం అధికారంలో ఉన్నవారికి తప్ప మిగిలిన వారెవ్వరికీ లేదని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.

కొలంబోలోని "ఇండిపెండెన్స్ స్క్వేర్" లో మాట్లాడుతూ శ్రీ ప్రేమదాస, 1989లో శ్రీలంక ఎక్కువ సమస్యలను ఎదుర్కొన్నా, ప్రజాస్వామ్యాన్ని కూలదోసేందుకు జరిగిన హింసాత్మక సంఘటనలను ప్రజలు సమర్థవంతంగా ప్రతిఘటించగలిగారని అన్నారు.

"ఇండిపెండెన్స్ స్క్వేర్"లో మొదట ప్రేమదాసకు బాలికలు స్వాగతం పలికారు. దేశంలోని యువతకు దేశభద్రత అవసరాన్ని వివరిస్తే శ్రీలంక తప్పకుండా అభివృద్ధిపథంలో సాగుతుందని ప్రేమదాస అన్నారు.

అయోధ్యగుడిపని 14నే ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

కేంద్ర ప్రభుత్వం జాతీయ ఎమర్జెన్సీని విధించటంకాని, ఉప ఎన్నికలే తేదిల్లో మార్పులు చేయటంకాని జరిగితే తప్ప అయోధ్యలో రామజన్మభూమి ఆలయానిర్మాణం ఈ నెల 14నే ప్రారంభిస్తామని విశ్వహిందూపరిషత్ ప్రధాన కార్యదర్శి సదానంద కాకడే ప్రకటించారు.

ఆయన శనివారంనాడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ, శాసనసభకు జరగనున్న ఎన్నికలలో ఓట్లను కోల్పోతామని భయపడే నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం రామజన్మభూమి వివాదాన్ని పరిష్కరించటంలో ఎటువంటి చొరవ తీసుకోవటం లేదని అన్నారు. ఈ నెల 14 న కార్యక్రమాన్ని ఆపివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తే ఈ నెల 16న ఉత్తర ప్రదేశ్ బంద్ నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

ఫ్రాన్స్‌లో తుఫాన్లు (పన్నెండు [illegible] 10మంది మృతి

పారిస్, ఫిబ్రవరి 4:

వాయవ్య ఫ్రాన్స్‌లో శనివారం 170 కిలోమీటర్ల వేగంతో వెనుగాలులు వీచి 10 మంది మరణించారు. అట్లాంటిక్ తీరంలో 5గురు మరణించారు. భవనం కూలి పారిస్‌వద్ద ఇద్దరు మహిళలు, ఒకపురుషుడు మరణించారు.

దేశంలోని పలుప్రాంతాలలో టెట్లు కూలి హైటెన్షన్ విద్యుచ్ఛక్తి లైన్లు పడిపోయి రాకపోకలకు అంతరాయం కలిగింది.

పారిస్ చుట్టుప్రక్కల విమానాశ్రయాలలో పలువిమానాలు ఆగిపోయాయి. పారిస్‌నుండి పశ్చిమ ఫ్రాన్స్‌కు రైళ్ళ రాకపోకలు నిలిచిపోయాయి.

వారం తర్వాతకూడా భారీవర్షాలు, తుఫాను శాంతించలేదు. పలు నదులు పొంగి ప్రవహిస్తున్నాయి.

పశ్చిమ ఇంగ్లాండ్‌లో భారీవర్షాల కారణంగా మామూలు మట్టంకంటే [illegible] మీటర్ల ఎత్తులో నదులు ప్రవహిస్తున్నాయి. నదీతీరంలోని పట్టణాలు వ్యవసాయ భూములు జలమయమయ్యాయి. ఈశాన్య లండన్‌లోని వాల్టర్ పట్టణం గత 25 ఏళ్ళలో ఎన్నడూ కనివినీ ఎరుగనంతగా వరదకు [illegible] యింది.

పారిస్‌లో అన్నిటికంటే రద్దీగా ఉండే సెయింట్ లాజర్ రైల్‌రోడ్ స్టేషన్ శనివారం మధ్యాహ్నం మూతపడింది. నార్మండీకి అన్నిరైళ్ళసర్వీసులు రద్దయ్యాయి. పలుప్రాంతాలలో రైల్వేసొరంగాలపై చెట్లు, విద్యుచ్ఛక్తి లైనుపడటంతో రైల్వేస్టేషన్ మూసివేశారు

పారిస్‌లోని చార్లెస్ డీగాలె, ఆర్లీ విమానాశ్రయాలలో విమానసర్వీసులు చాలావరకు రద్దయ్యాయి

'మనిషి'ని బ్రతికించండి

కొచ్చిన్, ఫిబ్రవరి 4:

శాస్త్రీయ విజ్ఞానం "పరిపూర్ణమానవుడి"ని రూపొందించటానికి కృషి చేయాలి కాని మానవుడిని బలితీసుకోవడానికి కాదని ప్రధాని శ్రీ వి.పి.సింగ్ అన్నారు.

భారత శాస్త్రీయ కాంగ్రెస్ 77వ సమావేశాన్ని ప్రారంభిస్తూ మానవుడి ప్రతిష్ఠను తిరిగి నిలబెట్టడం శాస్త్రీయ విజ్ఞానం ఎదుర్కొంటున్న సవాలని ఆయన అన్నారు. ప్రపంచాన్ని, మానవాళిని నాశనం చేయడం శాస్త్రీయత లక్ష్యంకాదని ఆయన చెప్పారు.

మానవుడు సాధించిన అపార విజ్ఞానం ఒక వరంక వుండగా సమాజం మౌలిక నిర్మాణాలను ఎదుర్కోవడం విచారకరమని ఆయన అన్నారు. ప్రపంచంలో ఏటా అయుధాలపై 65,000 కోట్ల డాలర్లు ఖర్చవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

గతంలో అభివృద్ధి విషయంలోనే సవాలు ఎదురయ్యేదని, ఇప్పుడు అభివృద్ధి తోపాటు ఉనికికూడా సవాలుగా తయారైందని ఆయన చెప్పారు. మానవాళి శాస్త్రజ్ఞులవైపు ఆశగా చూస్తోందని, వారే యీ ప్రపంచాన్ని రక్షించాలని శ్రీ సింగ్ అన్నారు.

అభివృద్ధి పనులు, పారిశ్రామికీకరణల ఫలితంగా వెలువడుతున్న కార్బన్ డైఆక్సైడ్ మానవాళి మనుగడకు ప్రమాదకరంగా తయారైందని, కనుక ప్రత్యామ్నాయ ఇంధన వనరులను కనుగొనాలని ఆయన అన్నారు.

ప్రజలకు అధికారాన్ని ఇవ్వడానికి అధికారం, ఉత్పత్తుల వికేంద్రీకరణ అత్యవసరమని శ్రీ సింగ్ అన్నారు.

ప్రకృతి వినాశనాన్ని, బలహీనులను దోపిడీ చేయడాన్ని అనుమతించరాదని ఆయన చెప్పారు. అసలు ఇన్ని సంవత్సరాలుగా మానవుడు విద్యావంతుడు, పురోగామి అయ్యాడా అని ఆయన విస్మయం వ్యక్తం చేశారు.

గుహల్లో నివసించే ప్రాచీన మానవుడు కోసం వచ్చినప్పుడు శత్రువులపై రాళ్లు విసిరితే ఆధునిక మానవుడు క్షిపణులు ప్రయోగించి లక్షలాది మందిని సంహరిస్తున్నాడని శ్రీ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్య యీ విషయంలో నిరుపయోగమైపోయిందని ఆయన విచారాన్ని ప్రకటించారు. "సహాయం కోరిన తోటివానిపట్ల ఎలా ప్రవర్తిస్తున్నామన్నదే విద్యకు నిజమైన పరీక్ష"అని ఆయన అన్నారు. విద్యాభ్యాసంలోని పాత పద్ధతిలో విద్యార్థులు ఉపాధ్యాయులను ప్రశ్నించి సమాధానాలు తెలుసుకునేవారని, ఆ పద్ధతి ఇప్పుడు తారుమారైందని ఆయన అన్నారు.

ప్రశ్నించడానికి, అన్వేషించడానికి తగిన ధైర్యాన్ని మనం యువతరానికి అందించాలని ఆయన చెప్పారు.

నిగ్రహించుకోలేని ఆగ్రహంవల్ల భవిష్యత్తరాలు నాశనం అవుతాయని, అందువల్ల శాస్త్రజ్ఞులు "మానవ హృదయాలలోని వికటి గుహల ఆకర్షణశక్తి"ని తొలగించటానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కొచ్చిన్ విమానాశ్రయంలో ప్రధాని శ్రీ వి.పి.సింగ్ రాకకోసం చేసిన భద్రతావిర్పాట్లన్నీ ప్రజల సమధికోత్సాహం వల్ల చెల్లాచెదరైపోయాయి.

ప్రధాని విమానం నుండి దిగగానే ఆయనను అభినందించడానికి ప్రజలు తోసుకురావడంతో ట్రాఫిక్కునలాట సంభవించింది. పోలీసులు అడ్డుగా పట్టుకొన్నా తాడు నిష్ప్రయోజనమైపోయింది. అభ్యానితులు తోపాటు విలేఖరులు, ప్రెస్ ఫోటోగ్రా

(మిగతా 2 వ పేజీలో)

సైన్స్ కాంగ్రెస్ ప్రారంభం

కొచ్చిన్, ఫిబ్రవరి 4:

ఇక్కడి సైన్స్ టెక్నాలజీ విశ్వవిద్యాలయంలో 11వ భారతీయ సైన్స్ కాంగ్రెస్ ఆదివారంనాడు ప్రారంభమయింది. ఏడాదికి ఒకసారి పెద్ద ఎత్తున జరిగే ఈ సదస్సులో దేశంలోని ప్రముఖ శాస్త్రవేత్తలు పాల్గొంటారు. సదస్సులో పాల్గొనేందుకు 3000 మంది శాస్త్రవేత్తలను ఆహ్వానించేందుకు విశ్వవిద్యాలయ ఆవరణనేకాక, నగరాన్ని కూడా పెద్ద ఎత్తున అలంకరించారు. నాలుగురోజులపాటు జరిగే ఈ సదస్సులో శాస్త్రజ్ఞులు తమ భావాలను పరస్పరం తెల్పుకుంటారు. తమ అనుభవాలను పంచుకుంటారు. ఈ ఏడాది సదస్సులో చర్చించే ముఖ్య విషయం సమాజంలో శాస్త్రీయత వివిధదేశాల సైన్స్ సొసైటీలకు, అకాడమీలకు చెందిన శాస్త్రజ్ఞులు పాల్గొనే ఈ సదస్సును ప్రధాని శ్రీ వి.పి.సింగ్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి కొత్తగా ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంను నిర్మించారు.

ఈ సదస్సులో రికార్డుస్థాయిలో 2,400 పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారు. అందులో రసాయనిక శాస్త్రానికి చెందినవి 500 ఉన్నాయి. ఈ సదస్సులో కేవలం శాస్త్రీయరంగ ప్రముఖులేకాక సామాజిక, తాత్విక, అంతర్జాతీయ సంబంధాల రంగాలకు చెందిన ప్రముఖులు కూడా పాల్గొంటున్నారు. మొదటిరోజు యు.జి.సి. చైర్మన్ ప్రొ. యశ్‌పాల్ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. ఈ కార్యక్రమంలో శాస్త్రీయ, శరీరావయవ విజ్ఞాన, సాంస్కృతిక, తాత్విక విషయాలు చర్చకు వస్తాయి.

ఈ సమావేశంలో బంగ్లాదేశ్ శాస్త్రీయాభివృద్ధి సంస్థ, బల్గేరియా సైన్స్ అకాడమీ, పోలాండ్, చెకోస్లావేకియా, పశ్చిమజర్మనీ ప్రతినిధులు పాల్గొంటారు.

నగరంలోని మెరైన్‌డ్రైవ్ మైదానంలో సైన్స్, టెక్నాలజీ సాధించిన ప్రగతి తెలియజేసే ఒక ప్రదర్శనను "ఇ.ఎస్.సి.ఇ. ఎక్స్-90" పేరుతో ప్రదర్శించనున్నారు.

అపార్థం 'బాబూ'!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4:

ప్రాంతీయపార్టీలు ఏదైనా ఒక జాతీయ పార్టీలో కలిసిపోవటం మంచిదని వాటి అస్తిత్వం పోతుందని తెలుగుదేశంపార్టీని ఉద్దేశించి దేవీలాల్ విశాఖలో అన్నట్లుగా వచ్చిన వార్తలను అపార్థంచేసుకొని చంద్రబాబునాయుడు పత్రికా ప్రకటన ఇవ్వటం ఏంతో విచారకరమని శ్రీ భవనం వెంకట్రామ్ అన్నారు.

ఇక్కడ జరిగిన ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దేశం భాగోళిక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ప్రాంతీయ పార్టీలు ఏదైనా ఒక జాతీయపార్టీలో చేరాల్సిన అవసరకతను ఆయన పేర్కొన్నారు. "ప్రాంతీయపార్టీలు ఈ రోజు వస్తాయి రేపు పోతాయి. వాటి అవసరాలు చాలా పరిమితమైనవి. విశాఖలో దేవీలాల్ ఈ విషయాన్ని తెల్పారు. ఏ ప్రాంతీయపార్టీ పేరు ఎత్తలేదు. అసమయంలో నేనుకూడా అక్కడే ఉన్నాను" అని శ్రీ వెంకట్రామ్ తెలిపారు. శ్రీ గౌతులచ్చన్న జనతాదళ్‌లో చేరటాన్ని మంచి నిర్ణయంగా దేవీలాల్ పేర్కొంటూ 1983లోనే అప్పన్నను "తెలుగుదేశం"లో చేరవలసిందిగా దేవీలాల్ సూచించారని, అతే నేడు ఒకజాతీయపార్టీలో చేరటం చాలా సంతోషకరమని దేవీలాల్ అన్నట్లు ఆయన తెలిపారు దేశంలోని డి ఎం కె, ఎ.జి.పి; టి.డి.పి; లాంటి ప్రాంతీయ పార్టీలు మొన్నటి పార్లమెంటు ఎన్నికలలో ఎదో ఒక జాతీయపార్టీ గొడుకు కిందకు చేరటం రాజకీయంగా కనిపిస్తున్న సగ్గుసత్యమని శ్రీ వెంకట్రాం పేర్కొంటూ "పార్టీ మార్పిడులకు మేం బద్ధవ్యతిరేకులం, అయితే ఏదైనా స్వచ్ఛందంగా మా పార్టీలో చేరడానికి ముందుకు వస్తే ఎలా కాదనగలం" అని ప్రశ్నించారు. నారాయణ స్వామి అనే మాజీ తెలుగుదేశం శాసనసభ్యుడు నిన్న విశాఖలో దేవీలాల్ సమక్షంలో జనతాదళ్‌లో చేరినట్లు ఆయన తెలిపారు. దేవీలాల్ వివాదాస్పద ప్రకటనమీ చేయలేదనీ, తన అభిప్రాయాలను తెల్పుకోవానికి ఆయనకూ అధికారముందని రాష్ట్ర జనతాదళ్ కార్యదర్శి శ్రీ రామబ్రహ్మం అన్నారు.

తెలుగుదేశంవారు ఐక్యంగా ఉండాలని మేము కోరుకుంటున్నామనీ చంద్రబాబు అపార్థం చేసుకున్నారని భావిస్తున్నామనీ వారు పత్రికా ప్రకటన చేయకుండా దేవీలాల్‌తోనే సంప్రదించి నిజానిజాలు తెలుసుకోవలసిందని

పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి పత్తిమణెమ్మ, శాసనసభ్యులు శ్రీ పి.జనార్దనరెడ్డి ప్రభృతులు గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషిని నగరంలో శనివారం సన్మానిస్తున్నప్పటి దృశ్యం.

తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

బొంబాయి, ఫిబ్రవరి 4:

మద్రాసు నుండి ఢిల్లీ వెళ్ళే తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌కు ఆదివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో మథురా స్టేషన్ దగ్గర చిన్న ప్రమాదం జరిగింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు.

జనరల్ మేనేజర్ వి.పి. ఆనంద్, చీఫ్ డిప్యూటీ సూపరింటెండెంట్ తదితరులు ప్రమాదస్థలాన్ని సందర్శించారు.

ఈ ప్రమాదంవలన ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్, జీ.టి. ఎక్స్‌ప్రెస్, కుతూబ్ ఎక్స్‌ప్రెస్, తాజ్ ఎక్స్‌ప్రెస్, బిలాస్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు 3,4 గంటల ఆలస్యంగా నడుస్తున్నాయి.

ఆమె "రాష్ట్రపతి" అయినా ఆశ్చర్యంలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4:

రాష్ట్రగవర్నర్‌గా పదవీ విరమణ చేస్తున్న శ్రీమతి కుముద్‌బెన్‌జోషి భవిష్యత్తులో భారత రాష్ట్రపతిగా పదవీస్వీకారం చేసినా ఆశ్చర్యపడవద్దని ఆమె శేషలు ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాకుండా దేశానికే కూడా ఎంతో అనరుమని రాష్ట్రవ్యవసాయ, అటవీశాఖల మంత్రి శ్రీ ఎన్.జనార్దన్ రెడ్డి అన్నారు. ఆయన అటవీశాఖ నాలుగవవార్షిక క్రీడల మీట్ ముగింపు సందర్భంగా నగరంలో ఆదివారం ఉదయం ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో ప్రసంగించారు.

శ్రీమతి జోషి గవర్నర్‌గా పదవీ విరమణ చేయగానే రాజ్‌భవన్ నుండి నేరుగా గాంధీభవన్‌కు చేరుకుంటారని ఒక నాయకుడు వ్యాఖ్యానించారని, ఆ నాయకునికి గాంధీభవన్ విలువ ఏమిటో తెలియదని శ్రీ జనార్దన్ రెడ్డి అన్నారు. శ్రీమతి జోషికి రాష్ట్రం ఎప్పుడూ కూడా వీడ్కోలు పలుకదని, స్వాగతం మాత్రమే పలకగలుగుతుందని ఆమె ఒక మహాశక్తి అని మంత్రి గవర్నర్ సేవలను కొనియాడారు.

రాష్ట్రంలో అటవీశాఖ అభివృద్ధికి తాను కంకణం కట్టుకున్నానని ఈ శాఖ అభివృద్ధి చెందితేనే రాష్ట్రం పచ్చగా ఉండగలదని, తాను అటవీశాఖకు తాత్కాలిక మంత్రిగా ఉన్నప్పటికీ ఈ శాఖపైనే తనకు ఎంతో శ్రద్ధ ఉందని మంత్రి ప్రకటించారు.

నభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్రగవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి మాట్లాడుతూ తనకు రాజ్‌భవన్ వదలిపెడుతున్నందుకు ఏమాత్రం బాధలేదని, కేవలం రాష్ట్రాన్ని వదలిపెట్టి వెళ్ళవలసి వస్తున్నందుకు బాధ కలుగుతోందని అన్నారు. రాష్ట్రాన్ని వదలిపెట్టి వెళుతున్నా రాష్ట్రప్రజల నుండి వేరు కావడంలేదని ఆమె అన్నారు. రాష్ట్ర అటవీశాఖాధికారులు ఎంతో ఉత్సాహంతో పనిచేస్తున్నారని, అడవులను కాపాడి జాతీయ సంపదను సంరక్షించాల్సిన బాధ్యత అటవీ అధికారులపైన ఉందని ఆమె గుర్తుచేశారు. శాంతియుత జీవనానికి చెట్లు, వన్యజంతువులు అవసరమని గవర్నర్ తెలిపారు. తనకు కూడా పర్యావరణంపై ఎంతో ఇష్టం ఉందని, రాష్ట్రంలోని పలు స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు నర్సరీలు పెంచడం తనకు ఎంతో సంతోషాన్ని కలుగచేసిందని ఆమె వివరించారు.

స్వకీయ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంలో దేశంలో అటవీసంపద రక్షణకు ఎన్నో చర్యలు గతంలోనే తీసుకున్నారని గవర్నర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. అనంతరం గవర్నర్ శ్రీమతి కముద్‌బెన్‌జోషి నగరంలో మూడురోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గవర్నర్‌కు మంత్రి జనార్దన్ రెడ్డి ఒక జ్ఞాపికను బహూకరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపాల్ చీఫ్‌కన్సర్వేటర్ శ్రీ పుష్పకుమార్ స్వాగతం పలుకగా చీఫ్ కన్సర్వేటర్ శ్రీ ఎన్.జయరాం కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయస్థాయిలో అప్పీలుకోర్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:

సుప్రీంకోర్టులో పని ఒత్తిడి తగ్గించడానికి హైకోర్టు, సుప్రీంకోర్టు స్థాయిల మధ్య జాతీయస్థాయిలో "అప్పీలుకోర్టును" నెలకొల్పాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సబ్యసాచి ముఖర్జీ సూచించారు.

అప్పీలుకోర్టు ఆలోచన పరిశీలించదగిన అంశమని ఆయన అన్నారు.

సుప్రీంకోర్టు తన మౌలికవిధులకు పరిమితం కావాలని, దానికి అప్పీలుకోర్టు ఏర్పాటు ఎంతగానో సహకరిస్తుందని శ్రీ ముఖర్జీ అన్నారు.

"పౌరుల ప్రాథమికహక్కులను పరిరక్షిస్తూ రాజ్యాంగానికి వాస్తవరూపం కల్పించడం, వివిధ హైకోర్టుల మధ్య చట్టపరమైన విషయాలలో అభిప్రాయభేదాలు తలెత్తినపుడు అఖిల భారతస్థాయిలో చట్టానికి వ్యాఖ్యానం చెప్పడం, రాష్ట్రాలమధ్య వివాదాలను పరిష్కరించడం, రాజ్యాంగపరమైన విషయాలలో రాష్ట్రపతికి సలహాలు యివ్వడం, చట్టసభలకు,న్యాయవ్యవస్థకు మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించడం సుప్రీంకోర్టు మౌలిక విధులు" అని ఆయన వివరించారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 26 నుండి 101 కి పెంచడం, పెద్దనగరాలలో సుప్రీంకోర్టు శాఖలను ఏర్పాటు చేయడం వంటి సూచనలకు ఆయనవిముఖత వ్యక్తం చేశారు.

"న్యాయమూర్తుల సంఖ్యను పెంచినంత మాత్రాన పెండింగ్ కేసుల సంఖ్య తగ్గద" ని ఆయన అన్నారు.

ఎవరికైనా అన్యాయం జరిగిందని భావిస్తే రాజ్యాంగంలోని 136 వ అధికరణం ప్రకారం సుప్రీంకోర్టు తోక్యం చేసుకోవచ్చునని అయితే యిది అరుదైన సందర్భాలలోనే వినియోగించాలని ఆయన అన్నారు. "దేశంలో అన్యాయాన్నిసరిచేయడానికి ప్రారంభిస్తే అసలు న్యాయమే చేయజాలము" అని శ్రీ ముఖర్జీ వ్యాఖ్యానించారు.

సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల గురించి ప్రస్తావిస్తూ యీ నియామకాలను ప్రభావితం చేయటానికి పాలకవ్యవస్థ ప్రయత్నం చేసిన సందర్భాలు వున్నాయని శ్రీ ముఖర్జీ అన్నారు. ఈ విషయంలో పాలనా యంత్రాంగం తోక్యం చేసుకోరాదని ఆయన అభిప్రాయపడ్డారు.

"గతంలో న్యాయవ్యవస్థలోని కొన్ని నియామకాలలో పాలనాయంత్రాంగం తోక్యం చేసుకోవటానికి ప్రయత్నాలు జరిగాయి. అయితే యింతవరకూ భారత న్యాయవ్యవస్థా చరిత్రలో న్యాయమూర్తులపై సైద్ధాంతిక ప్రభావం చూపాలనే ప్రయత్నం జరగలేదని మాత్రం ఖచ్చితంగా చెప్పగలను" అని ఆయన అన్నారు.

పాలనాయంత్రాంగంకానీ, కొందరు రాజకీయనాయకులు కానీ న్యాయవ్యవస్థలోని ఒక భాగాన్ని కొన్ని బృందాలుగా చేయడానికి మాత్రమే ప్రయత్నించారని శ్రీ ముఖర్జీ చెప్పారు.

న్యాయవ్యవస్థలో నియామకాల నిర్ధారణపై జాతీయస్థాయిలో చర్చసాగించానికి తాను అనుకూలుడినేనని, అయితే ఆచర్చలో అర్హులైనవారు మాత్రమే పాల్గొనాలని ఆయన అన్నారు. "ఈ చర్చను ప్రజాస్వామికానికి వదలివేయరాదు. దీనివల్ల నేనాదాలు బయలుదేరి న్యాయమూర్తులపై ప్రభావాన్ని చూపుతాయి" అని శ్రీ ముఖర్జీ హెచ్చరించారు.

అయితే న్యాయవ్యవస్థ నియామకాలలో పాలక యంత్రాంగం అనుసరించే వైఖరిని ఆయన నిరసించారు.

ఇలాటి నియామకాలన్నీ న్యాయవ్యవస్థ మాత్రమే చేయాలని ఆయన అన్నారు. అయితే న్యాయమూర్తుల పదవికి అర్హతల గురించిన సమాచారం సుప్రీంకోర్టుకు అందుబాటులో వుండదు కనుక దానిని సేకరించి యివ్వడంలో పాలకయంత్రాంగం సహకరించాలని ఆయన అన్నారు. "ఈ సమాచార సేకరణలో పాలకయంత్రాంగం ఆ పనికి మాత్రమే పరిమితం కావాలి. తుది నిర్ణయాధికారం న్యాయవ్యవస్థకు మాత్రమే వుండాలి" అని శ్రీ ముఖర్జీ స్పష్టంచేశారు.

న్యాయవ్యవస్థలో నియామకాలకు "సచ్ఛీలం, సామర్థ్యం" మాత్రమే అర్హతలని ఆయన అన్నారు. కులం, ప్రాంతం, లైంగికభేదాలు ఏవైనాసరే యీ రెండు అర్హతల విషయంలో రాజీపడరాదని ఆయన అన్నారు.

భారత ప్రధానన్యాయమూర్తి సబ్యసాచిముఖర్జీ సూచన

న్యాయమూర్తులకు ప్రవర్తనా నియమావళిని రూపొందించాలా అని ప్రశ్నించగా "న్యాయమూర్తుల జీవన విధానంపై అవదవే అనేక నిర్బంధాలను విధిస్తుంది. కనుక వేరే నియమావళిని విధించలేము" ని శ్రీముఖర్జీ చెప్పారు.

"న్యాయమూర్తులు ప్రజాజీవనానికి దూరంగా ఒంటరి జీవితం గడుపుతూ వుంటారు. సమాజంలో కలిసిమెలిసి పోవడంవల్ల అతడి ప్రతిష్ఠపై దుష్ప్రభావం పడి అతడిని పక్షపాతిని చేస్తుంది" అని ఆయన అన్నారు. అలాగే న్యాయమూర్తులు న్యాయవాదులకు కూడా దగ్గర కాకూడదని ఆయన చెప్పారు.

సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు గురించి వివరిస్తూ క్రిమినల్ కేసుల పరిష్కారానికి త్వరలో రెండు శాశ్వత బెంచ్‌ల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నానని శ్రీ ముఖర్జీ చెప్పారు.

రాజ్యాంగ వివాదాల పరిష్కారానికి తనకు ముందున్న ప్రధాన న్యాయమూర్తి శ్రీ వెంకట్రామయ్య చేసినట్లుగానే రాజ్యాంగ ధర్మాసనాన్ని శాశ్వతంగా కొనసాగిస్తున్నానని ఆయన చెప్పారు.

1989 నవంబర్ 30 నాటికి సుప్రీంకోర్టులో 2,03,653 కేసులు పెండింగ్‌లో వున్నాయని ఆయన చెప్పారు.

ప్రమథగణం చీలిపోతోంది

బొంబాయి, ఫిబ్రవరి 4:

క్రమశిక్షణకు మారుపేరుగా వున్న శివసేనలో అసమ్మతి వాదులు ఇప్పుడిప్పుడే తలెత్తుతున్నారు. 'అసమ్మతివాదులను సహించి వారితో స్నేహంగా వుండడమేలా' అన్న విషయంపై శివసేన మొదటిపారం గతవారమే గ్రహించింది. ఔరంగాబాద్ యూనిట్‌లో తలెత్తిన అసమ్మతి మురాలు పార్టీలో రాజకీయ ఎత్తుగడలు, కల్లోలాలకు అవకాశమిస్తాయి రుజువు చేస్తున్నాయి.

60వ దశకం మధ్యలో ఆవిర్భవించిన శివసేన 'ఏకస్వామ్య పార్టీగానే పెలుగుతున్నది. సార్వభౌమాధికారంలో 'బాల్‌ఠాకరే 'ఆదేశానికి' తిరుగేలేదు. బందు సిగరే వంటి అసమ్మతివాదులుసైతం కాలగర్భంలో కలసిపోయారు. అధికారాన్ని ప్రశ్నించిన వారందరూ రాజకీయ అజ్ఞాతవాసానికి వెళ్ళాల్సివచ్చేది.

29 ఏళ్ళకే మేయర్ అయిన సుధీర్‌జోషి ఈ కారణంగానే యువకులలో మంచి పలుకుడి వున్నాకూడా వారి ఏళ్ళపాటు రాజకీయ తెరవెనుకకు వెళ్ళవలసి వచ్చింది. గత సమవతరాలకు శాసనమండలి టికెట్ యిచ్చి ఆయనకు పార్టీ [illegible] వాసాన్ని కలిగించిం[illegible] విధంగా మంచి [illegible] నావల్కార్, వామనరావు మహాదిక్, దత్తాజీ [illegible]న్నెలబాలున్'లా కొంతకాలం ఎదురుగా [illegible] 7021/7027 టికటిలో వుండిపోతున్నారు.

1985 బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో మరత్వాడ యూనిట్‌ను స్వంత 'జాగీర్'లా చూస్తున్నాడని వారు అంటున్నారు.

అప్పుడు పశ్చిమమహారాష్ట్ర పర్యటనలో ఉన్న బాల్‌ఠాకరే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అసమ్మతివాదుల కోర్కెలమేరకు మరత్వాడ జిల్లాలో కొన్ని చిన్న మార్పులను చేశారు. సచే అనుచరులు చంద్రకాంత్ పైతే పేరును తొలగించారు. అదే విధంగా కన్నడ చక్కెర ఫ్యాక్టరీ డైరెక్టర్ ఉత్తమ్ రాథోడ్ స్థానంలో యశ్వంత్ పవార్‌ను పోటీకి పెట్టారు. పవార్ కన్నడ తాలూకా యూనిట్ అధ్యక్షుడు.

"కాంగ్రెస్‌పార్టీలోపలె నామినేషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం మేము. ఐదుగురు దరఖాస్తుచేస్తే నలుగురు అసంతృప్తి చెందుతారు. అందుకే అసమ్మతి, ముఠాలు తప్పవు" అని సేనలోని పార్టీ నాయకుడొకడు చెప్పారు.

బొంబాయిలోని దాదర్ నియోజకవర్గంలో మనోహర్‌జోషి అభ్యర్థిత్వాన్ని కూడా వ్యతిరేకించారు. యువకుడైన సుధీర్‌జోషికి టిక్కెట్టివ్వాలని స్థానికులు కోరారు. సుధీర్‌జోషి మామ మనోహర్‌జోషి. సుధీర్‌జోషికి మద్దతుగా పోస్టర్లు కూడా వెలిశాయి.

ఇప్పటివరకు సేన 'ప్రముఖ్' సేనఅభ్యర్థులను నిర్ణయించి శివాజీ పార్క్‌వద్ద బహిరంగసభలో ప్రకటించడం ఆనవాయితీ. అయితే అసమ్మతి రాజకీయాల కారణంగా ఈ పద్ధతి ఇకపై కొనసాగదని సీనియర్ నాయకులు అంటున్నారు. కాంగ్రెస్‌పార్టీ రాజకీయాలే ఇందులో ప్రవేశించాయి. కాంగ్రెస్ సంస్కృతి వేళ్ళూనుకుపోతున్నదని వారంటున్నారు. కాంగ్రెస్‌వారు శివసేనలో చేరడం ఇందుకు తార్కాణం.

శివసేనలో అసమ్మతి తాండవం

[illegible]ట్టమొదటిసారిగా అసమ్మతి తలెత్తింది. 8 ఏళ్ళ తరువాత పార్టీ అధికారంలోకి వచ్చింది. అధికారంకోసం గట్టిపోటీ ఇచ్చింది జోషి, [illegible]నావల్కర్‌లకు. పార్టీ ద్వితీయశ్రేణి నాయకులలోండి వ్యతిరేకత వచ్చింది.

చిరల్ రవాన్, నందుసతమ్, కాశీదాస్ కోలంకర్, ధ్యానేశ్వర్ గవడె, అనంతగీతేలకు తమ కార్పొరేషన్ వాటాలలో మంచి ఎలం వుంది. వృద్ధ నాయకత్వాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

లోక్‌సభ ఎన్నికలు జరిగిన తరువాత సేనలోని మురాలు పెచ్చుమీరిపోయాయి. ఇదికూడా మరత్వాడ ప్రాంతంలోనే.

సేన కంచుకోట అయిన ఔరంగాబాద్‌లో రాబోయే ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల జాబితా కల్లోలాన్ని సృష్టించింది. కొత్తగా ఎన్నికైన ఎం పి మోరేశ్వర్‌సవె నియంతృత్వాన్ని వ్యతిరేకిస్తూ 12 మంది కార్పొరేటర్లు, స్థానిక నాయకులు సుభాష్‌పాటిల్, ప్రతాప్‌మరే రాజీనామా చేశారు. పెద్ద వ్యాపారస్థుడైన సచె

ఫ్రంట్ ప్రభుత్వంపై సుబ్రహ్మణ్యాస్త్రం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4:

బోఫోర్స్ శతఘ్నుల కొనుగోలు వ్యవహారంలో జరిగిన అవకతవకలను గుర్తించి, దోషులను శిక్షించే ఉద్దేశం ఫ్రంట్ ప్రభుత్వానికి లేదని జనతాపార్టీ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు శ్రీ సుబ్రమణ్యస్వామి ఆరోపించారు. ఆయన ఆదివారం ఉదయం ఇక్కడ జరిగిన ఒక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ వి.పి.సింగ్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్న పక్షంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన వెంటనే దర్యాప్తు జరిపి, భోఫర్స్‌కు పేర్లు ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు.

స్విట్జర్లాండ్‌లోని "లోటస్"లాంటి ఖాతాలలో మమ అయిన ముడుపులు [illegible]పాటికి మరొకచోటికి చేరిఉండవచ్చనీ ఆయన సూచించారు.. కేవలం వార్తాపత్రికల ఒత్తిడివల్లనే శ్రీ సింగ్ ఈ మాత్రం చర్యలు చేపడుతున్నారనీ ఫ్రంట్ ప్రభుత్వం కాంగ్రెస్‌కి "జిరాక్స్‌కాపీ" లాంటిదని ఆయన ఆరోపించారు. ఈ కేసు దర్యాప్తుకు మళ్ళీ ఒక జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటుచేయటం, ఎస్.ఎ.ఆర్.ఫైల్ చేయటం, స్విట్జర్లాండ్‌లోని ఖాతాలను పరిశీలించటం, అనుమానితుల ఆస్తులను వేంటనే జప్తు చేయటం ఒకేసారి జరగాల్సిన పనులనీ, అప్పుడే నేరస్థులకు తప్పించుకునే అవకాశం ఉండదని ఆయన అన్నారు. నేరస్థులు కాంగ్రెస్‌లో ఉన్నా, ఫ్రంట్ ప్రభుత్వంలో ఉన్నా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇంకా విషక్త అంతం కాలేదు

బోస్టన్, ఫిబ్రవరి 4:

నెల్సన్ మండేలా విడుదల అయినంతమాత్రాన జాతి విషక్తనిర్మూలనమైపోదనే వాస్తవాన్ని గుర్తించాలని డెస్మండ్ టుటు హెచ్చరించారు. నోబుల్ బహుమతిగ్రహీత టుటు బోస్టన్‌ను సందర్శించినపుడు తన ప్రసంగంలో దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై రాజకీయ, ఆర్థిక వత్తిడులను కొనసాగించాలని కోరారు. ఇంత వరకు జాతివిషక్త నిర్మూలన పూర్తిగా సాధించలేదని, ఈ నిర్మూలన పథకం అమలులో ఒక ముఖ్యమైనదని, ఈ జాతివిషక్తను సమూలంగా నిర్మూలించడమే తమ లక్ష్యమని శ్రీ టుటు తెలియచేశారు.

అత్యున్నతుడైన దక్షిణాఫ్రికా జాతివిషక్త వ్యతిరేక మండేలా జైలునుండి విడుదల కాగానే తన బాధ్యతలను ఆయనకు ఒప్పగిస్తానని టుటు అన్నారు.

శ్రీ మండేలా విడుదలయ్యే వరకు మాత్రమే నాయకుడిగా వ్యవహరిస్తానని విషయాన్ని తాను ముందుగానే తెలియజేశానని ఆయన గర్తుచేశారు.

వాంగ్‌ఛుక్‌కు వీడ్కోలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:

భారతదేశంలో అయిదురోజుల పర్యటన ముగించుకున్న భూటాన్ రాజు జిగ్మే సింగ్యే వాంగ్‌ఛుక్ నేడు థింపుకు తరలివెళ్ళారు. విదేశవ్యవహారాల మంత్రి శ్రీ గుజ్రాల్ ఆయనకు విమానాశ్రయంలో వీడ్కోలు పలికారు. భారతపర్యటనలో భాగంగా ఆయన ప్రధాన మంత్రి శ్రీ వి.పి.సింగ్, శ్రీ గుజ్రాల్ తదితర కేంద్ర నాయకులతో సంభాషణలు జరిపారు.

చెన్నా వచ్చాక పనులు స్తంభన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4:

ముఖ్యమంత్రి డా.చెన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం ఏర్పడ్డ ఈ రెండు నెలల్లో రాష్ట్రంలో సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిగా స్తంభించిపోయాయిని ఎం.సి.పి.ఐ. పార్టీ అభిప్రాయపడింది.

ఈ నెల 2, 3 తేదీల్లో నగరంలో జరిగిన తమ కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించినట్లు ఎం.సి.పి.ఐ. కార్యదర్శి, శాసనసభ్యుడు శ్రీ ఎం.ఓంకార్, రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు శ్రీ ఎం.వి.రెడ్డి ఆదివారం ఇక్కడ పత్రికాధిపుల సమావేశంలో తెలిపారు.

రాష్ట్ర శాసనసభ స్పీకర్‌ను అదుపులో పెట్టుకోవడానికి ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు ఏదో గోదవ సృష్టిస్తున్నారని, ఈ విధానాన్ని వ్యతిరేకించడానికి ప్రతిపక్షసభ్యులు శాసనసభలో హక్కుల తీర్మానాన్ని తీసుకురావాలని వారు పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రికి, నక్సలైట్లకు వున్న అవగాహన ఏమిటో తమకు అర్థం కావడం లేదని, నక్సలైట్లు రాష్ట్రంలో సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నదని వారు ఆరోపించారు.

పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సలైట్లు విచ్చలవిడిగా ప్రజల దగ్గర నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని లేకపోతే హత్య చేస్తున్నారని వారు ఆరోపించారు. నక్సలైట్లు, పోలీసులు, ప్రభుత్వం కలిసి పనిచేస్తున్నట్లుగా తమకు అనుమానం వుందని వారు ఆరోపించారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా క్షీణించిందని వారు పేర్కొన్నారు. నక్సలైట్ల కాల్పుల నుంచి తనను రక్షించి ప్రాణాలర్పించిన శ్రీ సాంబయ్య, శ్రీ లక్ష్మీనారాయణ కుటుంబాలకు ఇంతవరకు ఒక్కపైసా కూడా ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ఇవ్వలేదని వారు అన్నారు.అదే కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు మరణిస్తే వెంటనే ఆర్థిక సహాయం చేస్తున్నారని వారు అన్నారు. ఈ విధానం కేవలం రాజకీయ పక్షపాతంతోనే అవలంభిస్తున్నారని వారు తెలిపారు.

ఈ కొద్దికాలంలోనే కాంగ్రెస్ మీద ప్రజలకు అసంతృప్తి కలిగిందని, ఇదివరలో తెలుగుదేశం మీద అసంతృప్తి కలిగిందని, అయితే ఈ పరిస్థితిలో 'వామపక్ష ప్రజాతంత్ర సంఘటన' అవసరం అని వారు ఒక తీర్మానం ద్వారా సి.పి.ఐ., సి.పి.ఎం. తదితర వామపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

ఇటీవల యూరప్ దేశాల్లో వస్తున్న రాజకీయ మార్పులవల్ల కొన్ని సంఘ వ్యతిరేక శక్తులు కమ్యూనిజానికి కాలం చెల్లిందని ప్రచారం చేస్తున్నారని కాని నిజానికి ఆ మార్పులు తాత్కాలికమేనని తిరిగి సామ్యవాదమే విజయం సాధిస్తుందని అన్నారు.

కాశ్మీర్, పంజాబ్ రాష్ట్రాల్లో ఉగ్రవాదులు చేస్తున్న హింసను వారు ఖండించారు. పాకిస్తాన్ ప్రోద్బలాన్ని వారు వ్యతిరేకించారు.

శాస్త్రవేత్తలకు ప్రధాని వినతి

(1వ పేజీ తరువాయి)

ఫర్లు కూడా ముందుకు తోసుకుపోయారు. పలువురు ప్రముఖులు ప్రధానికి సమీపంలోకి వెళ్లడానికి ఒకరినొకరు తోసుకుంటూ ముందుకు పోయారు.

విమానాశ్రయం నుండి ప్రధాని కొచ్చిన్ విశ్వవిద్యాలయానికి టాపులేని జీపులో వెళుతుండగా దారి వెంబడి వేలాదిమంది ప్రజలు నిలబడి ఆయనను అభినందించారు. గతంలోవలె కాకుండా యీసారి పోలీసులు ప్రతికూడలిలోనూ ట్రాఫిక్‌ను ప్రధాని ఆ ప్రాంతానికి రావడానికి రెండు నిముషాలముందుగా నిలిపివేయడంవల్ల ట్రాఫిక్ యిబ్బందులు ఎదురుకాలేదు ప్రధాని ఆ కూడలినుండి దాటి వెళ్లగానే ట్రాఫిక్‌ను మామూలుగానే అనుమతించారు.

వివిధ దేశాల రాజకీయవ్యవస్థలు, ప్రపంచ సమాజాలపై సాంకేతిక పరిజ్ఞానం ప్రభావాన్ని పేర్కొంటూ ప్రధాని మందుగుండువల్ల దేశాలనరిపిద్దులే మారిపోయిన సంఘటనలు ఉన్నాయని అన్నారు.

భారత సైన్స్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు ప్రొ. యశ్‌పాల్ అధ్యక్ష ఉపన్యాసం ఇస్తూ "భూఖండాన్ని పరిరక్షించే పథకాన్ని ఏర్పాటుచేయాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో నూతన ఆలోచనా ధోరణులను ఏర్పరచాల్సిన అవసరముందని, ఇందుకు సామాజిక వేత్తలు, ఆర్థికవేత్తలు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, క్రీందిస్థాయి కార్మికులు కృషిచేయాలని అన్నారు.

పేదరిక, ఆర్థికాభివృద్ధి, యుద్ధం-శాంతి, సమాన, అసమానతలు, జీవన విధానాలు, అభివృద్ధి పథకాలు, పర్యావరణానికి, నైతిక విలువలకి సంబంధించిన విషయాలన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయని ప్రొ. యశ్‌పాల్ వ్యాఖ్యానించారు.

విజ్ఞాన, సాంకేతిక రంగాలలో నూతన పోకడలు లేకపోతే ప్రస్తుత సమాజంలో అభివృద్ధి విధానం, స్వయంసమృద్ధి అన్న విషయాలకి అర్థం ఉండదని ఆయన అన్నారు. కాబట్టి సమాజ స్వయంసమృద్ధికి మనదేశానికి అవసరమైన విజ్ఞాన, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన చెప్పారు. సంపూర్ణ మేధాశక్తితో సంస్కృతిపరమైన విషయాలను పరస్పర మార్పిడి చేసుకుంటేతప్ప సమాజానికి నిజమైన స్వేచ్ఛ లభించదని ప్రొ. యశ్‌పాల్ అన్నారు.

విజ్ఞానానికి సంబంధించిన అంశాలపై వర్తమానదేశాలు తమమక్కువను కాపాడుకోవాలని, పారిశ్రామికదేశాల వత్తిడికి లొంగిపోతే అభివృద్ధిక్రమం, స్వయంసమృద్ధి నశించిపోతాయని యశ్‌పాల్ అన్నారు.

సావనీర్ విడుదల

సైన్స్ కాంగ్రెస్ సందర్భంగా ఒకసావనీర్‌ను విడుదలచేస్తూ కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.కె. నయనార్ సామాజికసమస్యలను పరిష్కరించటానికి విజ్ఞాన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. తక్కువవ్యయంతో సౌరశక్తిని పొందే విషయంపై శాస్త్రజ్ఞులు పరిశోధన జరపాలని ఆయన సూచించారు.

అంతకుముందు ప్రధాని ప్రొ. రోహా తగీ ముఖర్జీకి, సి.వి. రామన్ గోల్డ్ మెడల్‌ను, ప్రొ. బి.వి. శ్రీకాంతన్‌కు శ్రీనివాస రామానుజమ్ గోల్డ్ మెడల్‌ను, డా. సుమితా జా, డా. ఎం.ఎం. ఆలం అను ప్రొ. హీరాలాల్ చక్రవర్తి అవార్డులను అందజేశారు.

వెంకయ్య ఆరోపణ

(1వ పేజీ తరువాయి)

నాలు చేసి, ఆందోళన చేసిన కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక పెంచిన పన్నును బకాయిలతోసహా పన్నాడగొట్టి వసూలు ప్రారంభించిందని శ్రీ నాయుడు అన్నారు.

రాయలసీమకు 300 టి.ఎం.సిల నీరు రావాలన్నా ఆ ప్రాంతపు కాంగ్రెస్‌వారు ఇప్పుడు ఏమీ మాట్లాడుటంలేదని ఆయన అన్నారు.

విద్యుత్‌కోత విధించబోమని, ఆ అవసరంవస్తే ఆ శాఖనే మార్చుకొంటామని శ్రీ రోశయ్య చెప్పారని, ఇప్పుడు కనీసం ప్రకటించిన మేరకు కూడా విద్యుత్ సరఫరా చేయటంలేదని ఆయన అన్నారు.

అంత చేయలేకపోతే బాగా ఉండే ఏ వాణిజ్య వసుల శాఖనో శ్రీ రోశయ్య తీసుకుంటే మంచిదని శ్రీ వెంకయ్య అన్నారు.

సహకార రుణాలపై ఇప్పటివరకు వున్న 5.5 శాతం రిబేటు కూడా కొనసాగుతుందో లేదో ఇంతవరకు స్పష్టం చేయలేదని ఆయన అన్నారు. రుణాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయలేదని, ఆరు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ పాటికే రుణాల మాఫీని ప్రకటించాయని శ్రీ నాయుడు అన్నారు.

టాంక్‌బండ్ అమ్మేబదులు ఏకంగా హైదరాబాద్ నగరాన్నే అమ్ముకొనిస్తామని ప్రకటిస్తే ఏ అరబ్‌దేశాలో ముందుకువస్తాయని శ్రీ నాయుడు సలహాయిచ్చారు.

శ్వేతపత్రంపై బహిరంగ చర్చకు మార్క్సిస్ట్‌పార్టీ సవాలు చేసిందని, ఆ సవాలుకు శ్రీ రోశయ్య సిద్ధం అయితే మంచిదని శ్రీ నాయుడు అన్నారు.

185 కోట్ల బడ్జెట్‌లోటు ఉన్నప్పటికి తక్కిన 3రేరీ కోట్లకు స్పష్టమైన లెక్కలు చెప్పలేదని సమావేశంలో పాల్గొన్న శ్రీ సి.హెచ్.విద్యాసాగరరావు పేర్కొన్నారు. అయితే ఉద్యోగుల సెలవు జీతం, విద్యా సంస్థలకు గ్రాంటు మున్నగు అంగీకృత అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చెయ్యాలని ఆయన అన్నారు.

ఎన్టీఆర్ స్టేజిమీదకొచ్చి క్షేమమని చెప్పారు పివిఆర్‌కె సాక్ష్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4:

మాజీముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామ

తీవ్రసవాల్‌గా తయారైన మతతత్వ తీవ్రవాదాలు

కలకత్తా, ఫిబ్రవరి 4: : దేశ సమైక్యత, సమగ్రతలకు మత తత్వము, తీవ్రవాదం తీవ్ర సవాల్‌గా పరిణమించాయని దేశీయాంగమంత్రి శ్రీ ముఫ్తీ మహమ్మద్ సయీద్ అన్నారు.

"ప్రస్తుతం భారత్‌లో మతతత్వం, తీవ్రవాదంల సవాళ్లు" అన్న అంశంపై బుధవారం యిక్కడ జరిగిన సదస్సులో మాట్లాడుతూ, మతతత్వ, తీవ్రవాద శక్తులకు విదేశీ సహాయం అందుతున్నదని, ఇది అసలు సవాల్‌కు తోడైందన శ్రీ సయీద్ అన్నారు.

మతపరంగా ఉద్రేకాలను ఒక పద్ధతి ప్రకారం రెచ్చకొడుతున్నారని, పతితంగా మతపరంగా విభజన ధోరణి పెరుగుతోందని, గనుక దేశంలో మతతత్వాన్ని రెచ్చగొట్టే సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కనుకొనడం అవసరమని శ్రీ సయీద్ అన్నారు. సామాజిక వ్యవస్థను పటిష్టం చేసేందుకు మైనారిటీల సాంఘిక, ఆర్థికాభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరమని ఆయన మెజారిటీ తరగతుల వారికి జ్ఞప్తి చేశారు.

మొదట పంజాబ్‌లో తరువాత జమ్మూ-కాశ్మీర్‌లో తీవ్రవాదం తలెత్తిందని, కొన్ని ఈశాన్య రాష్ట్రాలలో, బీహార్, ఆంధ్రప్రదేశ్‌లలో కూడా తీవ్రవాదం నానాటికి పెరుగుతోందని శ్రీ సయీద్ అన్నారు. కొందరు ప్రజల కష్టనిష్ఠురాలతో తీవ్రవాదం బ్రతుకుతోందని, వారు తమ పట్ల ప్రభుత్వం చూపుతున్న అన్యాయం పట్ల నిరసన తెలిపేందుకు బృందాలుగా తయారయ్యారని ఆయన అన్నారు.

పెద్దగా పెట్టుకున్న ఆశలను తీర్చలేకపోవటం, తగినన్ని అవకాశాలు లేకపోవడం, విద్యా వ్యవస్థ లోపభూయిష్టంగా వుండటం అసంతృప్తి పరిస్థితికి దారితీసిందని, అది సంకుచిత వర్గ తత్వ కార్యకలాపాలకు ఆస్కారమై ప్రజలను విభజించే పరిస్థితులను పటిష్టం చేసిందని, ఈ పరిణామాల పట్ల ప్రజలు అప్రమత్తులై వుండాలని శ్రీ సయీద్ అన్నారు.

దేశాన్ని ముక్కచెక్కలు చేయాలనే తమ ఉద్దేశం తెలియనివ్వకుండా తీవ్రవాదులు మత తత్వమనే ఖురుఖా వేసుకున్నారని ఆయన అన్నారు. తీవ్రవాద సవాల్‌ను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధపడిందని, ఈ విషయంలో ఈపరకే చాలా చర్యలు తీసుకుందని, అయితే ప్రజాస్వామ్య పద్ధతులలో ప్రజలకు విశ్వాసం కొనసాగడం అత్యంత ముఖ్యమని ఆయన అన్నారు.

తీవ్రవాద కార్యకలాపాలను ఎదుర్కొనడంలో ప్రజాభిప్రాయాన్ని సమీకరించడంలో వివిధ రాజకీయ పార్టీలు కీలక పాత్రను నిర్వహించాలని శ్రీ సయీద్ కోరారు.

అంబికా దర్బార్‌బత్తి అధినేతకు అవార్డ్

హైదరాబాద్, ఫిబ్రవరి 4: న్యూఢిల్లీకి చెందిన 'ఆల్ ఇండియా నేషనల్ యూనిట్ కాన్సర్వేస్' వారి ప్రతిష్ఠాకరమైన నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డును ఏలూరుకు చెందిన అంబికా దర్బార్‌బత్తి అధినేత శ్రీ అలపాటి రామచంద్రరావును ఎంపిక చేశారు.

ఫిబ్రవరి 17 న హైదరాబాద్‌లో జరిగే సభలో ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి ఈ అవార్డును శ్రీ అలపాటికి అందజేస్తారు.

అదేరోజున చిరంజీవికి, దాసరికి, విబిరంగాలలో విశిష్ట సేవలు అందించినందుకుగాను యీ అవార్డు అందజేస్తారు.

వెంకటేశం నియామకానికి ఆప్కో సిబ్బంది హర్షం

హైదరాబాద్, ఫిబ్రవరి 4: పి.సి.సి. కార్మిక విభాగం చైర్మన్‌గా శ్రీ డి. వెంకటేశంను నియమించినందుకు ఆప్కో సిబ్బంది యూనియన్ హర్షం వెల్లడిస్తూ ముఖ్య మంత్రి శ్రీ చెన్నారెడ్డికి పి.సి.సి. అధ్యక్షులు శ్రీ అనంతరాములుకు తమ కృతజ్ఞతలు తెలిపింది.

పౌరహక్కుల రక్షణకై 'పోరాటసమితి' ఉద్యమం

ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 4 పౌరహక్కుల పరిరక్షణకు ప్రభుత్వంపై పత్రిడి తీసుకురావడానికి వివిధ పౌరహక్కుల సంఘాలు, కార్మిక, దళిత, మహిళా, సాంస్కృతిక సంఘాలు, 'మేధావులు కలిసి 'పౌరహక్కుల పోరాటసమితి' ఏర్పాటైందని ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు శ్రీ ఎం కె సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు పోరాటసమితికి స్టీరింగ్ కమిటీ కన్వీనర్‌గా శ్రీ బొజ్జా తారకం, ఎ పి ఎల్ సి సభ్యుడు డా కె బాలగోపాల్, శ్రీ ఎం కోదండరామిరెడ్డి, ఎస్ డి ఆర్ సభ్యుడు శ్రీ కె అంజయ్య, శ్రీ రవికుమార్, ఓ ఎ డి ఆర్ సభ్యుడు శ్రీ సి భాస్కరరావు తదితరులు పాల్గొంటారని శ్రీ రెడ్డి తెలిపారు.

పోలీసు అత్యాచారాలను ఖండించడం, నల్ల చట్టాల రద్దు, ఖైదీల హక్కులకు గుర్తింపు, దళిత ప్రజల హక్కుల రక్షణ, స్త్రీల హక్కుల రక్షణ, ఇతర ప్రజాహక్కుల పరిరక్షణకై రెండునెలలపాటు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టడం జరుగుతుందని, వచ్చే మార్చి రెండోవారంలో హైదరాబాద్‌లో ఊరేగింపు బహిరంగసభ నిర్వహిస్తామని ఆయన తెలిపారు పౌరహక్కుల పోరాట సమితిలో చేరగోరు వారు శ్రీ బొజ్జాతారకం, 1 10.24, అశోక్‌నగర్, హైదరాబాద్ చిరునామాకు తమ సభ్యత్వాన్ని తెలుపవచ్చు శ్రీ రెడ్డి తెలిపారు.

'రోజ్‌గార్' నిధులతో పనులుచేపట్టండి!!

తుంగతుర్తి, ఫిబ్రవరి 4 గ్రామాభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జవహర్‌రోజ్‌గార్ నిధులు మండలంలోని అన్ని గ్రామాలకు అందిండ ఆరు నెలలయినా కొందరు సర్పంచులు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడం వల్ల నల్లగొండ జిల్లా తుంగతుర్తి డివిజన్ పంచాయతీవిస్తరణాధికారి శ్రీ ఐ కోనారెడ్డి ఇటీవల జరిగిన మాతనకల్ మండల సర్వసభ్యసమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మండలంలోని 20 గ్రామాలకు రోజ్‌గార్ నిధులు 15,57,650 రూపాయలు మంజూరైనాయని ఆయన అన్నారు.

కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకున్న చిన్నకారు రైతులకు మంజూరైన డగ్‌కం బోర్‌వెల్స్ తమ గ్రామానికి అందలేదని, శస్త్రచికిత్సలు చేయించుకున్న రైతులు తమ గ్రామంలో కూడా ఉన్నారని మద్దికాల గ్రామ సర్పంచ్ శ్రీ మిట్టకోల సత్యం అన్నారు. మండలంలోని రోడ్లు అధ్వాన్నంగా తయారైనాయని యూనటసమితికి ప్రాతినిధ్యం వహిస్తారని శ్రీ రెడ్డి తెలిపారు.

నల్లి- లింగంపల్లి రోడ్డు శిథిలమైనందున దాని మరమ్మత్తులను చేపట్టి వాహనాల రాకపోకలకు సౌకర్యం కల్పించాలని లింగంపల్లి గ్రామసర్పంచ్ శ్రీ వీరయ్య కోరారు. కర్షకపరిషత్ కార్యనిర్వాహక అధికారి శ్రీ ఎం. రాంరెడ్డి రైతులనుద్దేశించి మాట్లాడుతూ సబ్సిడీపై ఐ.సి.పి. పైపులు, రెండు పళ్ళ నాగళ్ళు, కలుపు మందు ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. అలాగే ప్రస్తుతం రైతులు వేసిన వేరుశెనగ పైరుకు ఆకుముడుతు పురుగు ఆశించినందున "ఎండోసల్ఫాన్", వరికి తగిలిన కాండం తొలిచే పురుగుకు "బరావాన్" మందును వాడాలని ఆయన అన్నారు.

ఎన్.ఆర్.ఇ.పి., ఆర్.ఎల్.ఇ.జి.పి. పథకాల కింద మంజూరైన పనులను పూర్తిచేయుటకు జిల్లా ప్రజాపరిషత్ నుండి నిధులు తెప్పించాలని పలువురు సర్పంచులు మండలాధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు. మాతనకల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం గ్రామానికి దూరంగా ఉన్నందున దాన్ని బస్టాండ్ దగ్గరకు మార్చాలని సర్వసభ్యసమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. 3,40,782 రూపాయల నిల్వలతో 1990-91 సంవత్సరపు అంచనా బడ్జెట్‌ను సమావేశం ఆమోదించింది. ఈ సమావేశానికి విద్యా విస్తరణాధికారి శ్రీ కె. మధుసూదన్, అసియత విద్యా విస్తరణాధికారి శ్రీ సంగని సత్యనారాయణ హాజరయ్యారు.



కడప సమీపంలోని ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ సభలో ప్రసంగిస్తున్న కడప జిల్లా కలెక్టర్ శ్రీ ఎ.కె.ఫరిదా

తం. 3న విజయవాడ నాస్తిక కేంద్రంలో జోగిని వివాహం జరిగింది. జోగిని సావిత్రి దంపతులను ఆశీర్వదిస్తున్న గవర్నరు శ్రీమతి జోషి.

సమభావం మానవతావాదం

విజయవాడ, ఫిబ్రవరి 4: (నవవార్త): "భూమిపైన జీవించే హక్కు ప్రతి మానవుడికీ వుంది. అందరం సమానమని గుర్తించడమే మానవతావాదం. ఘన వాగరిక సమాజంలో వున్నాము అనుకుంటే దోపిడీ, హింస, అణచివేత ఎందుకు జరుగుతున్నాయో తెలుసుకోవాలి" అని రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్‌జోషి అన్నారు.

శనివారంనాడు విజయవాడ నాస్తిక కేంద్రం స్వర్ణోత్సవాల ప్రారంభ సభలో ఆమె ప్రసంగించారు.

మతం వ్యక్తిగత విశ్వాసానికి సంబంధించినదని, నిజమైన మత విశ్వాసి ఇతర మతాలను ద్వేషించకూడదని అన్నారు.

చరిత్రను ఒక్కసారి తిరగతోడితే కనిపించే పోరాటాలు, హింసలు మతం 'మాల్లో పాలు పంచుకోలేకపోయాను అని శ్రీమతి జోషి చెప్పారు. 2 నర సంవత్సరాల క్రితం రాజ్‌భవన్‌లో తాను ఒక జోగినికి వివాహం చేయించి విమర్శలకు గురయ్యానని ఆమె చెప్పారు. 'మొదట తాను భారత పౌరురాలిని, తరువాతనే గవర్నర్‌ను' అని, అందువల్ల ఆ విమర్శను లెక్క చేయలేదని ఆమె అన్నారు. సమాజంలో క్రూరత్వం ఎలా వుందో రాష్ట్రంలో ఒక జోగిని కుమారుడు ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయడానికి సిద్ధమయితే సభ్య సమాజం అతని కాళ్లు, చేతులు నరికింది దుర్ఘటన విశదపరుస్తోందని మానవులకు ఉత్తమ జీవితాన్ని, స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించేది మానవతావాదం ఒక్కటేనని గవర్నర్ అన్నారు. కీ.శే. గోరా ఈ మానవతావాదాన్ని నమ్మి తన జీ. లవణం పరిచయ వాక్యాలు పలుకుతూ ప్రసంగంలోనే మొట్టమొదటి నాస్తిక కేంద్రం విజయవాడలో వుందని అన్నారు.

పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి చెన్నుపాటి విద్య స్వాగతం పలుకుతూ నాస్తికవాదం, మానవతావాదం మతానికి ప్రత్యామ్నాయం కాదని అన్నారు. సమాజం మానవుడికి ప్రేమ, అనురాగం పంచిపెట్టడమే మానవతావాదం ఆశయమని అన్నారు.

శాంతికోసం మొట్టమొదటిసారిగా ప్రపంచమంతా పాదయాత్ర సాగించిన శ్రీ ఇ.పి. మీనన్, కనడా పత్రిక సంపాదకులు శ్రీ డాన్‌సేజ్ ప్రసంగించారు. నాస్తిక కేంద్రం సహా వ్యవస్థాపకురాలు శ్రీమతి సరస్వతి గోరా నాస్తిక ఉద్యమ వ్యాప్తిలో శ్రీగోరాకు తాను సిద్ధం అని కీడ్నాపులు అందరూ చేయడంలేదని, ఏదో ఒక వర్గం చేస్తోందని, ఆయన అన్నారు.

30ఏళ్లుగా వాళ్లని సమాజ పరిస్థితులు అడవుల్లోకి తరిమివేసాయని వాళ్ల కోసం ఏం చేస్తే మంచిదో అదే చేస్తున్నాం అని ఆయన అన్నారు.

శ్వేతపత్రం నిజం కాదని రుజువు చేస్తే రాజీనామా చేస్తానని ఆర్థికమంత్రి శ్రీ రోశయ్య చేసిన ప్రకటనకు తనదే బాధ్యత అని తన అనుమతితో నే ఆ ప్రకటన చేసారని ఆయన అన్నారు. అంతే కాకుండా అందుకు కట్టుబడి ఉంటామని అన్నారు

ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నామని వివిధ ఆర్థిక సంస్థల ద్వారా 100 కోట్ల రూపాయలు లభించే అవకాశం ఉందని ముఖ్యమంత్రి అన్నారు

తెలుగుగంగ విషయంలో రాజారావు కమిటీ రిపోర్టు వాస్తవ విరుద్ధంగా ఉందని, కృష్ణ మిగులు జలాల విషయంలో పాత పరిస్థితి పునః పరిశీలనలో ఉందని ఆయన అన్నారు.

ప్రైవేటు టీచర్ ట్రైనింగ్ పరీక్షల విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై వివరణ అడగ్గా 'నో కామెంట్' అన్నారు.

విశ్వవిద్యాలయాలకుస్వయంప్రతిపత్తి

విశాఖపట్టణం, ఫిబ్రవరి 4: (నవవార్త): రాష్ట్ర విశ్వ విద్యాలయాల ప్రతిపత్తిని సంరక్షించే విధంగా 1978 విధానం పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి తెలిపారు.

విశాఖలో ముఖ్యమంత్రి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం మీగట్‌ది ప్రెస్ కార్యక్రమం స్థానిక హోటల్‌లో నిర్వహించింది.

ఆ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలలో ఇంటర్వ్యూలు పూర్తయినా పోస్టులకు నియామకాలు నిలుపు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో తీసుకున్న నిర్ణయం తప్పుగా నిర్ణయంగా ముఖ్యమంత్రి తెలిపారు

విశ్వవిద్యాలయాలు స్వయం ప్రతిపత్తి కలిగి ఉండాలంటే వాటి పాలకవర్గాలు నామినేటెడ్ బాడీలు కాకూడదని ఆయన అన్నారు.

నక్సలైట్లకు తాము తలొగ్గలేదని వాస్తవానికి ఆ పరిస్థితి కేంద్ర ప్రభుత్వానికే వర్తిస్తుందని ఆయన అన్నారు. ఆ విషయం కేంద్ర హోంమంత్రి కుమారి విషయంలో నిర్ధారణ అయిందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

నక్సలైట్ల విషయంలో కఠినంగా దుడుతూ వాళ్లను విచారణ పేరుతో జైళ్లలో బ్రగ్గపెట్టడం అన్యాయమని, మానవత్వం కాదని అయితే వాళ్లు పేదగిరిజన సమస్యలు పరిష్కారానికి పోరాడుతున్నారని అన్నారు.

మధుదండావతేకుబాంకుసిబ్బంది సమాఖ్య విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 4 బాంకు ఉద్యోగుల జాతీయసమాఖ్య ప్రతినిధివర్గం కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ దండావతేను కలుసుకుని బాంకు సిబ్బంది కోర్కెలపట్ల ఇండియన్ బాంక్స్ అసోసియేషన్ వారు ప్రదర్శిస్తున్న కఠిన మైన, అన్యాయమైన వైఖరి మూలంగా బాంకింగ్ పరిశ్రమలో త్వరితగతిన ఉత్పన్నమవుతున్న గడ్డు పరిస్థితిని గురించి వివరించారు.

మంత్రి వెంటనే కల్పించుకుని చర్చల ద్వారా పరిష్కారానికి దోహదం చేయాలని కోరారు. వినతిపత్రంలో ఇలా తెలిపారు.

"1989 ఏప్రిల్ 10న ఒక పరిష్కారంపై మా సమాఖ్య, ఎ.ఐ.బి.ఇ.ఎ. ఉభయులము సంతకాలు చేశాం. ఏ యితర ఋణసహాయసంస్థలు సిబ్బంది వేతనాలను 14.5 శాతం మించి పెంచరాదని అంగీకారం కుదిరింది.

కాని భీమా కంపెనీలు, రిజర్వ్‌బాంక్ ఆ పరిమితి మించి పెంచడానికే అనుమతినిచ్చారు. ఫలితంగా యితర బాంకుల సిబ్బందిలో అసంతృప్తి రేగింది. ఐ.బి.ఎ. యీ లోపాలను సరిదిద్దడానికి యత్నపడడంలేదు. అసలు చర్చలకే ముందుకు రావడంలేదు. ఖాతాదారులకు సేవలు ఏ విధంగాను దెబ్బతినరాదని మా భావం. ప్రభుత్వం మా కోర్కెలపట్ల అలక్ష్యం వహిస్తున్నది.

ఎన్.బి.ఎ. యాజమాన్యానికి, వారి సిబ్బందికి మధ్య కుదిరిన ఒప్పందం ఆధారంగా మిగిలినవారికి కూడా తగు సౌకర్యాలు కల్పించాలని ఐ.బి.ఎ.ను ఆదేశించాలని కోరుతున్నాము".

ప్రముఖ నిర్మాత బాబ్జి మృతి

హైదరాబాదు, ఫిబ్రవరి 4: త్రిమూర్తి ప్రొడక్షన్సు అధినేత ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ బాబ్జి నేటి తెల్లవారుజామున 3 గంటలకు అపోలో ఆసుపత్రిలో చనిపోయారు. ఆయన వయసు సుమారు 50 ఏండ్లు. కుమారుడు, కుమార్తె వున్నారు. శ్రీ రూండి ఆయన సోదరుడు. కృష్ణ హీరోగా గూడుపుఠాణీ, దొంగలకు దొంగ మొదలగు ఎన్నో చిత్రాలు తీశారు.

పద్మాలయా భాగస్వామిగా తీసే చిత్రాలకు ఆయనే క్లాప్ యిస్తూ వుండేవారు. నిన్నటివుదయం పద్మాలయా స్టూడియోస్‌లో తాజా చిత్రం నిర్మాణం సందర్భంగా కూడా ఆయనే క్లాప్ యిచ్చారు. గత అర్ధరాత్రి వరకు ఆయన బాగానే వున్నారు. హఠాత్తుగా గుండెపోటు రాగా ఆసుపత్రిలో చేర్చారు. తెల్లవారు ఝామున చనిపోయారు.

రాజకీయపోరుకు ఆఫ్రికాకాంగ్రెస్

జోహాన్స్‌బర్గ్, ఫిబ్రవరి 4: 30 ఏళ్ళు బహిష్కరణ, ఫలితంలేని గెరిల్లా పోరాటం అనంతరం ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెస్ ఆఫ్రికాలో రాజకీయ పోరాటాలకు తిరిగి వచ్చేందుకు సంసిద్ధమవుతోంది.

జాంబియాలోని లుసాకాలో ప్రధాన కార్యాలయం ఏర్పరచుకున్న ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెస్‌ను చట్టబద్ధం చేస్తున్నట్లు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు శుక్రవారం ప్రకటించారు.

శ్వేతజాతీయుల ప్రభుత్వానికి జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలుపుతున్న నల్లజాతీయుల అతిశక్తివంతమైన సంస్థ ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెస్.

ఈ సంస్థ 15000 మంది సభ్యులు బహిష్కరణకు గురై విదేశాలలో వున్నారు దక్షిణాఫ్రికాలో లక్షలాదిమంది దీనికి మద్దతుదారులున్నారు. 280 లక్షల నల్లజాతీయుల ఆధిపత్యంగల ఈ దేశంలో నల్లజాతీయులకు ఎన్నికలలో పాల్గొనే అవకాశం ఇస్తే అధికారం లభించడం ఖాయమని భావిస్తున్నారు.

సెలూన్‌లకురుణాలివ్వండి

తాడిపత్రిఫిబ్రవరి 4: తాడిపత్రి పట్టణంలోని నాయిబ్రాహ్మణులకు సహకారసంఘంద్వారా రుణాలను మంజూరు చెయ్యాలని, ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ సజ్జలదిన్నె వీరప్ప తెలియచేసారు.

నిరుపేదలైన దాదాపు 105 కుటుంబాలకు రుణాలు ఇవ్వాలని, వారు సెలూన్‌లు ప్రారంభించుకునేందుకుసహకరించాలని, విజ్ఞప్తిచేసారు. నాయిబ్రాహ్మణులను ఇళ్లస్థలాలు కేటాయించాలి. ప్రస్తుతం ఉన్న నాయి బ్రాహ్మణ పీఠిలో లైట్లు అమర్చడంలేదని, మంచినీటి కొళాయిలు మరోరెండు ఏర్పాటు చెయ్యాలని నాయిబ్రాహ్మణ సంఘంవారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

'ఓషో'గణంలో వందలాదిమంది

పూణె, ఫిబ్రవరి 4: ఇక్కడి "ఓషో" రజనీష్ శిష్యులు జరిపిన కార్యక్రమంలో వందల సంఖ్యలో భారతీయులు విదేశీయులు సన్యాసాన్ని స్వీకరించారు. వారు కన్నీళ్ళతో, ఆనందంతో సంగీతానికి అనుగుణంగా పాటలు పాడారు.

ఓషో మరణించిన తరువాత ప్రథమంగా జరిగిన ఈ సమావేశంలో వారి ప్రతినిధి మాట్లాడుతూ తమ ప్రేమాస్పద గురువు కార్యక్రమాలని తాము విస్తరిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న "ఓషో" ధ్యాన కేంద్రాలలో అనేకమంది సన్యాసాన్ని పుచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు వార్తలందాయని ఆయన వివరించారు.

13నుండి హాకీ, స్కేటింగ్ పోటీలు

చండీఘర్, ఫిబ్రవరి 4: భారత రోలర్ స్కేటింగ్ సమాఖ్య చండీఘర్ రోలర్ స్కేటింగ్ సంఘం సంయుక్తంగా ఈ నెల 13 నుండి 15వరకు 28వ జాతీయ హాకీ, ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నది.

జమ్ము, కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ, గుజరాత్, చండీఘర్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, బీహార్‌లనుండి 250 మంది స్కేటర్లు ఈ పోటీలో పాల్గొనవచ్చని భావిస్తున్నారు.

స్థాయినిలిపిన హాంగ్‌కాంగ్

సింగపూర్, ఫిబ్రవరి 4: అత్యంత ఎక్కువ వ్యాపారం చేసే ఓడరేవుగా హాంగ్‌కాంగ్ రేవు మూడు సంవత్సరాలనుండి తన స్థాయిని నిలబెట్టుకుంటున్నది. 4.46 మిలియన్ చదరపు అడుగులకు సమానమైన యూనిట్ల రవాణా వ్యాపారాన్ని ఈ ఓడరేవు నిర్వహించింది. గత సంవత్సరం సింగపూర్ ఓడరేవు 4.3 మిలియన్ల యూనిట్ల రవాణా చేసి రెండవస్థానాన్ని సంపాదించింది.

ముందు అనుకున్నదానికంటే భిన్నంగా చైనాలో వ్యాపారం దెబ్బతింటే సింగపూర్ ఓడరేవు హాంగ్‌కాంగ్‌ను మించే అవకాశం మొదటిసారిగా పొందవచ్చునని స్థానిక పత్రికలు తెలిపాయి.

ఉమ్మెడలో దోపిడీ

నిజామాబాద్, ఫిబ్రవరి 4 నిజామాబాద్ జిల్లా ఉమ్మెడ గ్రామంలో జరిగిన దోపిడీలో దుండగులు అయిదుతులాల బంగారం దోచుకుపోయారు జనవరి 25 న గ్రామస్తుడు బట్టు దర్శన్ ఇంట్లో దుండగులు చొరబడి, ఇంట్లోవారిని గాయపరచి, బంగారం దోచుకున్నారు జనవరి 26 వ తేదిన భువనేశ్‌పూర్ గ్రామంలో రేషన్‌షాపు నుండి దుండగులు అయిదు బస్తాల బియ్యం ఇతరసామాగ్రి దోచుకున్నట్లు భువనేశ్‌పూర్ ఎస్ ఐ శ్రీ వన్నెసాబ్ తెలియచేశారు

'పిచ్చి'చిత్రానికి ప్రశంసలు

రోమ్, ఫిబ్రవరి 4: ఇటలీలో తిరుగాడే ఇద్దరు పిచ్చివాళ్ళపై తీసిన సాహసోపేతమైన చిత్రం "ది వాయిస్ ఆఫ్ ది మూన్"పై విమర్శకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రఖ్యాత దర్శకుడు ఫెడెరికోఫెల్లిని 24వ చిత్రం ఇది. ఆయన తీసిన "లాడాల్సి విట", "8-1-2", "అమర్‌కార్డ్" చిత్రాలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి.

పాలస్తీనియన్లకు సహాయం

బ్రిస్సెల్స్, ఫిబ్రవరి 4: ఆక్రమిత ప్రాంతాలలో గల పాలస్తీనా ప్రజలకు అత్యవసర సహాయాన్ని అందిస్తామని యూరోపియన్ కమ్యూనిటీ కార్యవర్గ కమీషన్ తెలిపింది.

గాయపడ్డవారికి వైద్య సౌకర్యాల నిమిత్తం 447700 డాలర్లు సహాయం అందిస్తామని కమీషన్ ఒక ప్రకటనలో తెలిపింది.

గుజరాత్ కాంగ్రెస్‌లో 62మందికి టిక్కెట్లు 'నో'

అహ్మదాబాద్, ఫిబ్రవరి 4: రానున్న గుజరాత్ శాసనసభ ఎన్నికలలో ప్రస్తుత 142 మంది సభ్యులలో కనీసం 62 మందికి పార్టీ టిక్కెట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్(ఐ) అధిష్ఠానవర్గం నిరాకరించింది.

అమర్‌సింహ్‌చౌదరి మంత్రివర్గంలోని ముగ్గురు మాజీ మంత్రులు దౌలత్‌బాయి పార్మర్, అమల్‌సిన్హ్‌వఘేలా, సుశీలాబెన్ సేథ్‌కు టిక్కెట్లు లభించలేదు.

మాజీ ఆర్థిక మంత్రి సనత్ మెహతాకు కూడా పార్టీ టిక్కెట్ లభించలేదు. ఆయన అమర్‌సిన్హ్‌చౌదరి ముఖ్య అనుచరులలో ఒకడు. మాధవసిన్హ్ సోలంకి మంత్రివర్గంలోని మొత్తం 32 మంది మంత్రులను పార్టీ టిక్కెట్లు వరించి పరిశ్రమల మంత్రి హరిసిన్హ్ మహీదా, జలవనరుల మంత్రి మహంతి విజయదస్పీ, స్పీకర్ బార్లోట్టి పార్టీవాలా తిరిగి పోటీ చేయడానికి ఇష్టపడకపోయినా వారికి పార్టీ టిక్కెట్లు కేటాయించారు.

శుక్రవారం రాత్రి ప్రకటించిన 182 మంది అభ్యర్థులపేర్లలో అందరికీ ప్రాతినిధ్యం కల్పించినట్లు పి.సి.సి (ఐ) అధ్యక్షుడు నట్వర్‌లాల్‌షా చెప్పారు.

ఇజ్రాయిల్‌కు రష్యాయూదుల వలసనుఆపాలి

షార్జా, ఫిబ్రవరి 4: రష్యానుండి కొత్తగా ఇజ్రాయిల్‌కు వలసవెళ్తున్న యూదులను ఆపాలని సోవియట్ యూనియన్ అధ్యక్షుడు మైఖేల్ గోర్బచెవ్‌కు కొత్త తరహాలో నిరసన తెలియజేయాలని అరబ్ ఎడిటర్స్ దినపత్రిక 'అల్-పాలీక్' తన పాఠకులను కోరింది.

మొదటిపేజీలో అరబ్, ఇంగ్లీషు, రష్యన్ భాషలలో ముద్రితమైయున్న ఉత్తరాన్ని కత్తిరించి క్రింద సంతకం చేసి సోవియట్ రాయబార కార్యాలయానికిగాని, క్రెమ్లిన్‌నగరానికిగాని, గల్ఫ్ ప్రాంతంలోని పత్రికా కార్యాలయాలలో దేనికైనా పంపాలని పాఠకులను కోరింది.

ఉత్తరంలోని సారాంశం ఇలా వుంది-

"పాలస్తీనాను ఆక్రమించుకోవలానికి యూదు పౌరులను మీరు అనుమతించే నిర్ణయం అరబ్‌ల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగజేయగలదు. ఇది పాలస్తీనా ప్రజలకు అత్యంత బాధాకరమైన పరిస్థితుల సృష్టించగలదు. ఇది తీవ్ర ఉద్రిక్తతను సృష్టించి శాంతిని కాంక్షించనటువంటి ఇజ్రాయేల్ అధికారులకు చేయూతనిస్తుంది. మీ పాత యూదుల విస్తరణవాద కలలను, మీ నిర్ణయం తిరిగి గుర్తు చేస్తున్నది".

పెండ్లిముందు, పెండ్లితర్వాత

మీరు పత్రిగా కాలేజీయువతులు బలహీనంగా వున్నారులు బాధిస్తున్నారా? -అయితే నేరే సంప్రదించండి!

సెక్స్ సమస్యలకు జాతీయ మరియు అంతర్జాతీయ పురస్కారాలు పొందిన డా॥ రాయ్ (Govt. Regd.) మరియు డా॥ఎస్.పి. రాయ్ (Govt. Regd.). ఆస్త్రీల బిడ్డకాల వ్యాధులకు సంబంధించి రీతిలో శాస్త్రీయ చికిత్స. పరిపూర్ణ ఆరోగ్యానికి, మూత్రపు యవ్వనానికి అద్భుత చికిత్సా విధానం.

వేళలు: ఉదయ 8 గం॥నుండి మధ్యాహ్నం 1 గం॥వరకు, సాయంత్రం 4 గం॥నుండి రాత్రి 9 గం॥వరకు

రాయ్ మెడికల్ హాల్

స్థాపితం: 1950 ● సెయింట్ మేరీస్ రోడ్, పూనాహాల్ పక్కన, బ్రిడ్జ్ సికింద్రాబాద్ ● ఫోన్: 76795.

హెడ్‌క్వార్టర్స్, ఎస్.టి.సి.బి.ఎస్.ఎఫ్.

పి.వో.ఎల్ హాంక, బెంగుళూరు-63

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ నందు కానిస్టేబుల్ (జిడి) ఉద్యోగానికి రిక్రూట్‌మెంట్

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌నందు కానిస్టేబుల్ (జిడి)గా యీ క్రింద తెలిపిన స్థలాలలో వాటికి ఎదురుగా చూపిన తేదీలయందు పురుష అభ్యర్థులకు రిక్రూట్‌మెంటు నిర్వహించబడును. జీతం స్కేలు రూ.825-15-900-ఇది-20-1200/- + కేంద్రప్రభుత్వరేట్ల ప్రకారం వర్తించే డి.ఏ. మరియు యితర అలవెన్సులు వుంటాయి.

క్రమసంఖ్య	రిక్రూట్‌మెంట్ స్థలం	జిల్లా	రిక్రూట్‌మెంట్ తేదీ
1. ఆంధ్రప్రదేశ్	మహబూబ్‌నగర్	మహబూబ్‌నగర్	12-2-90
	కర్నూలు	కర్నూలు	14-2-90
	అనంతపూరు	అనంతపూరు	16-2-90
	చిత్తూరు	చిత్తూరు	18-2-90
	ఎస్.టి.సి.బి.ఎస్.ఎఫ్ బెంగుళూరు	బెంగుళూరు	1990 ఫిబ్రవరి 12 మరియు 20 తేదీలలో

2. రిక్రూట్‌మెంటుకు సంబంధించిన నియమనిబంధనలు యీ క్రింద యివ్వబడినవి:

(ఎ) ఎత్తు కనీసం 167.5 సెం మీ లు (ఎస్ టి అభ్యర్థులకు 162.5 సెం మీ)

(బి) ఛాతి పెంచక

అతడి వేళ్ళు సేఫ్టీక్యాచ్‌పై బిగుసుకుపోయాయి. విశ్వం అతడివైపే అశిక్షణాన్ని లెక్కిస్తు కుంటూ చూడసాగాడు.

మృత్యుదేవత తన బాహువులతో అందర్నీ కౌగిలించుకోడానికి తయారవుతున్న ఆ సమయంలో.....

రామ్‌గోపాల్ గురిచూసి రివాల్వర్‌ను కాల్చాడు.

'ఢాం' అన్నశబ్దం వెలువడ్డం రామ్‌గోపాల్‌కు బాధగా అరుస్తూ భుజం పట్టుకుని మెలికలు తిరుగుతూ వెనక్కు తిరిగాడు.

పరిత బెబ్బులిలా రామ్‌గోపాల్ మీదకు దూకింది. అతడి చేతులోని రివాల్వర్ నుంచి వెలువడ్డ బుల్లెట్ ఆమె పొత్తికడుపులో దూరింది.

వెనక్కు తిరిగిన రామ్‌గోపాల్ కళ్ళముందు ప్రత్యక్షమైన వ్యక్తిని చూస్తూనే చేతులెత్తేశాడు. "సార్ - మీరా" - అంటూ!

"అయామ్ విష్ణుమూర్తి - డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్! ఎవ్వరూ కదలకండి - మిస్టర్ వర్మా" - అంటూ పిలిచాడు డి.జి.పి.

ఇంటలిజెన్స్ చీఫ్ వర్మ ముందుకు కదిలాడు.

"డోన్ట్ మూవ్" - నూతనవ్యక్తి గట్టిగా అరిచాడు. అతడిచేతిలో అత్యంత ఆధునికమైన స్టెన్ గన్‌వుంది. - వసుంధరమ్మను లాగి పొదివిపట్టుకుని ఆమె కంఠానికి గురిపెట్టాడతడు.

"అంతా తప్పుకోండి - లేదా ఈమెను నిర్దాక్షిణ్యంగా కాల్చేస్తాను! క్లియర్‌మైవే" - హిస్టీరికల్‌గా అరిచాడు నూతనవ్యక్తి.

"మిస్టర్ రాబర్ట్! లొంగిపో! రక్తపాతం సృష్టించి ప్రయోజనంలేదు" - డీజీపీ విష్ణుమూర్తి శాంతంగా జవాబిచ్చాడు.

"న్నో న్నో న్నో - అయిదు సెకన్లు గడువిస్తున్నాను. దారి క్లియర్ చెయ్యకపోయారో ఈమెను కాల్చి నేను ఆత్మహత్య చేసుకుంటాను"

"అలాగే రాబర్ట్ - నువ్ వెళ్ళిపోవచ్చు! క్లియర్‌హిత్ వే" - ఆజ్ఞాపించాడు డిజిపి విష్ణుమూర్తి.

రాబర్ట్ వసుందరమ్మను పొదివిపట్టుకుని చేతిలోని స్టెన్‌గన్‌ను పొజిషన్‌లో పట్టుకుని బయటకు నడిచాడు.

* * * * *

కామ్రేడ్ స్వామి ఆ వీధిలోకి ప్రవేశించాడు. విశ్వం జాడలెదు. అతడు చెప్పిన సమయం దాటి అరగంటపైగా అయింది. కాలుగాలిన పిల్లిలా పచార్లుచేస్తున్న స్వామికి సిక్స్త్‌సెన్స్‌లో ప్రమాదమూహించిక అయింది. క్షణంగూడా వృధాచేయకుండా వసుంధరమ్మ ఇంటికి బయలుదేరాడు.

అక్కడి దృశ్యం అతడి గుండెల్ని బద్దలుచేసింది.

"ఆ గడవదాటి ఎవ్వరూ రావడానికి వీల్లేదు అందరూ లోపలే వుండండి" - అరిచాడు రాబర్ట్.

ఆ వీధిలో ఓ ప్రక్కగా డిజిపి కారు పార్క్ చేయబడివుంది. కారు డ్రయివర్ మరో యిద్దరు కానిస్టేబుల్స్ బయట గస్తీ తిరుగుతున్నారు.

"మీరుకూడా ఇంట్లోకి వెళ్ళండి" - ఆజ్ఞాపించాడు రాబర్ట్.

విష్ణుమూర్తిబాళ్ళనుకూడా లోపలకు రమ్మని ఆదేశించాడు.

డ్రయివర్, మిగిలిన పోలీసులుకూడా లోపలకు వెళ్ళినతరువాత తలుపుల్ని బందించాడు రాబర్ట్. బయట గడియవేసి -

"మిస్టర్! విష్ణుమూర్తి - నే వెళ్ళేదాకా ఎవరూ కదలొద్దు - నే కాల్లో కూర్చోనాసే ఈ ముసలాణ్ని వదిలేస్తాను. పిచ్చివేషాలేస్తే నిర్దాక్షిణ్యంగా కాల్చేస్తాను" - అంటూ అరిచాడు.

కామ్రేడ్ స్వామి వీధి మొత్తం కలియజూశాడు.

దాదాపు నిర్మానుష్యంగావుంది. పోలీసుల్ని చూసినవెనం భయంభ్రాంతులై ఎటువాళ్ళటు వెదిరిపోయారు.

"ఏయ్ ముసలీ - డోర్ తెరు" - స్టెన్‌గన్‌ను పొజిషన్‌లో వుంచి చుట్టూ పరికిస్తూ అన్నాడు రాబర్ట్.

ఆ వీధి నిర్మానుష్యంగా కన్పించడం అతడికి సంతోషాన్ని కలిగించింది.

కామ్రేడ్ స్వామికి తెరిచివుంచిన మెడికల్ షాప్ కనిపించింది. ఆలస్యంజేయకుండా అందులోకి దూరాడు స్వామి.

షాప్‌లో ఎవ్వరూలేరు.

రెండుసార్లు గొంతెత్తి పిలిచాడు స్వామి షాప్‌లో ఎవరైనావున్నారేమే నని - సమాధానంలేదు.

ఎదురుగా బ్యాండేజి క్లాత్‌రోల్ కనిపించింది. దాన్ని మోసుకుంటూ బయటపడ్డాడు స్వామి.

వసుంధరమ్మ భయపడుతూనే కారు డోర్ తెరిచింది. రాబర్ట్ డ్రయివింగ్‌సీట్లో కూర్చున్నాడు. వసుంధరమ్మ భయంతో వెనక్కు ఓ అడుగేసింది.

"జాగ్రత్త! కదిల్తే కాల్చేస్తాను. నే వెళ్ళిపోయ



దాకా నువ్విలానే నిలబడివుండాలి" - హెచ్చరించాడు రాబర్ట్. కామ్రేడ్ స్వామి రాబర్ట్ దృష్టిని ఆకర్షించకుండా కారువద్దకు వెళ్ళాడు.

కారు అప్పటికే స్టార్టయింది. పెట్రోల్‌ట్యాంక్ మూతను తనవద్దనున్న మాస్టర్‌కీని ఉపయోగించి తెరిచాడు స్వామి. బేండేజిక్లాత్ కొనకు బరువైన రాయిని కట్టి పెట్రోల్‌ట్యాంకులోకి జారవిడిచాడు స్వామి. కారు అప్పటికే కదిలి వేగంగా పరుగెట్టసాగింది.

స్వామి చేతులోని బేండేజిరోల్ చకచక తిరుగుతూ పరుగెడుతున్న కారుతోపాటే పొడుగ్గా సాగుతూ తరిగిపోసాగింది.

స్వామి తాపీగా సిగర్‌లైట్ వెలిగించి బేండేజి క్లాత్ రెండోకొనను వెలిగించాడు.

పలచగావుండే బేండేజిక్లాత్‌ను క్షణాల్లో చుట్టేశాయి మంటలు. దానిపైనుంచి మంట పాకుతూ..... ఎగబ్రాకుతూ మొదటి కొనను చేరుకుంది అగ్గిశిఖ.

'బంమ్' - మన్న శబ్దంతో వీధిచివర్లో రాబర్ట్ ప్రయాణిస్తున్న కారు పేలిపోయింది. ఎర్రటిమంట ఉవ్వెత్తున గోళాకారంలో పైకిలేచింది.

విష్ణుమూర్తి అటుకేసి పరుగెట్టాడు. అతడివెనకే విశ్వం, మిగిలినవాళ్ళు, వరిత ఆ ప్రదేశాన్ని చేరుకున్నారు.

అంబులెన్సు, ఫైరింజన్లకోసం ఫైర్‌లెస్‌లో అదే పనిగా మెసేజ్ ఇవ్వసాగాడు ఇంటిలిజెన్స్ చీఫ్ మిస్టర్ వర్మ.

* * *

డీజీపీ విష్ణుమూర్తి, జానకిరామయ్య హాస్పిటల్ వరండాలో బాతాఖానీ కొడుతున్నారు.

"విశ్వం ఎవరు?" - తెల్లటి డ్రెస్‌లోవున్న నర్స్ ప్రశ్నించింది.

బెంచీపై కూర్చున్న విశ్వం లేచాడు.

"మీరేనా?"

"అవును. మిమ్మల్ని, వరితనూ చూడాలంటోంది పేషెంట్! రండి" - అంటూ ముందుకు దారితీసింది నర్స్.

పరిత ముఖం పాలిపోయివుంది. విశ్వాన్ని, వరితను చూస్తూనే ఆమె కళ్ళు ఒక్కసారిగా వెలిగాయి.

"నే వెళ్ళిపోచున్నాను విశ్వం" - పరిత ఒక్కొక్క అక్షరాన్నే కూడబలుక్కుని మరీ చెప్పింది.

"నాకు తెలుసు - నువ్ క్షమించవని" - ముఖాన్ని పక్కకు తిప్పుకున్న విశ్వంవైపు చూస్తూ పలికింది.

సూపర్ ఉమన్

డైలీ సీరియల్ 64

అనంతవరం జనార్దన్



పరితకళ్ళు ఏదో చెప్పాలన్నట్లు ఆశగా చూశాయి. కానీ ఆమె శారీరకస్థితి అందుకు సహకరించలేదు.

కొద్దిసేపు అనిశ్చితంగా చూసిన ఆమె కళ్ళు వాలిపోయాయి.

విశ్వం శిలలా వుండిపోయాడు.

నర్స్ గాభరాగా చూసింది. నాడి పరీక్ష చేసింది.

"సారీ - పేషెంట్ చనిపోయింది."

అటెండెంట్ పరుగునవచ్చాడు "సార్ - డీజీపీ సాబ్ మిమ్మల్ని పిలుస్తున్నారంటూ"

విశ్వం యాంత్రికంగా నడిచాడు. వరిత అతణ్ణి అనుసరించింది. వాళ్ళు ఇంటెన్సివ్ కేర్‌యూనిట్‌లోకి ప్రవేశించారు.

శరీరం పూర్తిగా కాలిపోయిన రాబర్ట్ ఆయాసపడుతున్నాడు. నల్లకోటు ధరించిన మేజిస్ట్రేట్ రాబర్ట్ కెదురుగా కూర్చున్నాడు. డీజీపీ విష్ణుమూర్తి అతడి పక్కనే వున్నాడు.

రాబర్ట్ అతి కష్టంమీద మాట్లాడుతున్నాడు.

మేజిస్ట్రేట్ ప్రశ్నించాడు.

"నువ్ చెబుతున్న విషయాల్ని నీ మరణ వాగ్మూలంగా తీసుకుంటా."

"నేను మరణిస్తానా" - కనుబెప్పలు సైతం కాలిపోయిన అతడి ముఖం భయంకరంగావుంది.

"నా కారు ఎలావుంది?" ప్రశ్నించాడు రాబర్ట్.

"పూర్తిగా ధ్వంసమైంది. కారు డిక్కీలో నువ్ దాచిన కరెన్సీనోట్లన్నీ కాలి బూడిదయ్యాయి. దొరికిన బంగారాన్ని పోలీసులు స్వాధీనంచేసుకున్నారు.' - మేజిస్ట్రేటు సమాధానం చెప్పాడు.

రాబర్ట్ కొద్దిసేపు అచేతనంగా వుండిపోయాడు. ఆతరువాత హిస్టీరికల్‌గా నవ్వాడు.

"మీరేమైనా చెప్పదలుచుకున్నారా"-మేజిస్ట్రేట్ ప్రశ్నించాడు.

"చెబుతాను చెప్పేందుకు చాల వుంది"-కొద్దిగా ఆగాడు రాబర్ట్.

"నా పేరు రామారావు. రామాపురం విమలను మోసం చేసి కమలను పెళ్లి చేసుకున్నాను. కమల ఆశలకు, విలాసాలకు అంతులేకుండా పోయింది. మాయింటి పక్కనే వుండే ఇన్‌స్పెక్టర్ రామ్‌గోపాల్‌తో అక్రమ సంబంధం పెంచుకుంది. అయినా భరించాను. పరిత వరిత నాకు జన్మించిన పిల్లలే-కమల నన్ను విడిచి వెళ్లిన తరువాత నా పిల్లల్ని వదుల్చుకున్నాను. కానీ వాళ్ల ఉనికి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే వున్నాను.

కమలను చంపాలని విశ్వప్రయత్నం చేశాను. కానీ నాకా అవకాశం కలగలేదు. కొన్నేళ్లుగా నా మనసులో కరడుగట్టిన పగతీర్చుకోడానికి డబ్బు కావాలి. బ్యాంక్ దోపిడీకి పాల్పడ్డాను. నా రహస్యం తెలియకుండా ఎంతో జాగ్రత్త పడ్డాను. ముగ్గురు ఆఫీసర్లను అదే ప్రయత్నంలో చంపాల్సి వచ్చింది. నా భార్యతో అక్రమ సంబంధం ఏర్పరచుకున్న రామ్‌గోపాల్‌ను కలిసాను. వాడొట్టి ధనపిశాచి-కామపిశాచి. నా డబ్బుతో అతణ్ణి లొంగదీసుకున్నాను. కమల, విమల, వాళ్ల సోదరుడు రంజిత్‌సింగ్ నాదాకిక్కడొచ్చిన ఉత్తేజ్, కమల కూతుళ్లు పరిత, వరిత, రామ్‌గోపాల్, అంతా నా శత్రువులే-నా డబ్బుకోసం ఆశపడి నాకు తొత్తుల్లా ప్రవర్తించే జాసి, రాకా, నాగూ వీళ్లు కూడా నాకు అంతః శత్రువులే-పేరు సైతం మార్చుకున్న నేను ఈ డబ్బుతో విదేశాల కెడదామనుకున్నాను. వరితను చంపడానికెన్నో ప్రయత్నాలు చేశాను. నా మనుషుల్ని ఎన్నోసార్లు మోసగించింది వరిత. ఆమె ఉగ్రవాదుల చేతుల్లో పడ్డపుడు నా ఆశయం నెరవేరుతుందని సంతోషపడ్డాను. కానీ సాధించలేకపోయాను."

"ఆమె నీ కన్న కూతురని చెబుతున్నారు గదా!'

"అవును. కానీ ఆమె జన్మించి నా కళ్ళ మెదుటే జీవిస్తూ నా శత్రువు కమలను అనుక్షణం జ్ఞప్తికి తేవడాన్ని నేను సహించలేకపోయాను."

"మీ ఆఖరి కోరిక ఏంటో చెబుతారా?"

"ఇంకా బ్రతకాలనుంది. పగసాధించాలనుంది రామ్‌గోపాల్‌నూ, కమలనూ, వరితనూ ఇంకా వాళ్లను పెంచిన వాళ్లను చంపాలనుంది. సర్వ నాశనం చేయాలనుంది. కానీ నేను చనిపోక తప్పదు."

"ఎందువల్ల?"

"నా ఆశలు తీరే మార్గం లేదు గనుక-మరో బ్యాంక్ దోపిడీ చేసే స్థితిలో నేను లేను గనుక-" బాధగా కళ్లుమూసుకున్నాడు రాబర్ట్.

"ఆశిక్షణాల్లో సైతం నువ్వింత క్రూరంగా ఆలోచించడం మానవత్వం అనిపించుకోదు మిస్టర్ రాబర్ట్"

"మీ దృష్టిలో అది క్రూరంగా కనిపించవచ్చు నా భార్యను రామ్‌గోపాల్ వశపరచుకోవడం మీ దృష్టిలో న్యాయమా-నేనుకోటీశ్వరుణ్ణి కావాలని ప్రయత్నించడం నేరమా-ఐ డు నాట్ హేవ్ ఎనీ సెంటిమెంట్స్-ఐ టూ హేవ్ వో థింగ్స్ ఫర్ ఆల్ దీజ్ థింగ్స్! నాకు ముఖ్యమైన పని వుంది-మీరు వెళ్లండి"-రాబర్ట్ కసురుకున్నాడు.

విష్ణుమూర్తి మేజిస్ట్రేట్ వైపు చూశాడు. మేజిస్ట్రేట్ మరేం నోట్ చేసుకునేది లేదన్నట్లుగా తలాడించాడు.

అందరూ అక్కణ్ణుంచి కదిలారు.

"వరితా"-వంట్లోని శక్తిని కూడదీసుకుని పిలిచాడు రాబర్ట్. వరిత ఒక్కక్షణం ఆగి విశ్వం వైపు చూసింది. అతడు వెళ్లమన్నట్లుగా సైగ జేశాడు.

"ఇలా రామ్మా!"-ఆప్యాయంగా పిలిచాడు రాబర్ట్.

వరిత మనసు ద్రవించింది. రాబర్ట్‌ను సమీపించింది.

ప్రక్క బెడ్‌లో నున్న పేషెంట్ యూపీల్ వండును ముక్కలు చేస్తున్నాడు. రాబర్ట్ హఠాత్తుగా ఆ పేషెంట్ చేతిలోని కత్తిని లాక్కుని వరితను పొడవడం కోసం ముందుకు వంగాడు.

వరిత హఠాత్తుగా పక్కకు తప్పుకుంది. రాబర్ట్ కుప్పగూలిపోయాడు.

డాక్టర్ పరుగుపరుగున వచ్చాడు. రాబర్ట్‌ను పరిశీలించి "పూర్ సెలో-చనిపోయాడు" -అన్నాడు.

"విచిత్రమైన వ్యక్తి రాబర్ట్"-అదోలా భుజాన్ని ఎగరేశాడు విష్ణుమూర్తి.

"బైదిబై మిస్టర్ విశ్వం! నిన్ను అరెస్టు చేస్తున్నాను. అఫ్‌కోర్స్ కోర్టులో హాజరుపరిచి బెయిల్ మీద విడుదల చేస్తానను కో-వరిత నీకు మ్యారిటీగా వుంటుంది."

"అలానే"-అంటూ విష్ణుమూర్తి ముందుకెళ్లి చేతులు సాచాడు విశ్వం.

"కమాన్"-అంటూ విష్ణుమూర్తి విశ్వాన్ని, వరితను తన కారు వైపు నడిపించుకు వెళ్లాడు.

"బెయిల్ దొరగ్గానే నేవెళ్లొచ్చా సర్"

"వీళ్లేదు-"-కఠినంగా చెప్పాడు విష్ణుమూర్తి. ఆ తరువాత విచిత్రంగా నవ్వాడు. వీకో తమాషా వనిష్‌మెంటు ఇవ్వాలనుకున్నా-అఫ్‌కోర్స్-వీకిష్టమైతేనే అనుకో"-కొద్దిగా ఆగాడు.

"రామ్‌గోపాల్ పై నిఘా పెట్టిన తర్వాతే నాకన్ని విషయాలూ తెలిసాయి. వెంకట్రావ్ పాత్ర అమోఘం. బైదిబై-వరిత నీకు మ్యారిటీగా వుంది-అందుకు ప్రతిఫలంగానువ్ మా జానకిరాముడి కూతుర్ని పెళ్లిచేసుకోబోతున్నావ్"

సీరియస్‌గా చెబుతున్న విష్ణుమూర్తి మాటల్ని వింటున్న విశ్వం నవ్వు ఆపుకోలేకపోయాడు

"పో అంకుల్"-మొదటిసారిగా సిగ్గుపడింది సూపర్ వుమన్ వరిత

(సమాప్తం)

ఫిబ్రవరి 7, బుధవారం
ఆంధ్రపత్రిక దినపత్రికలో
కొత్త సీరియల్ నవల
మరో మన్వంతరం
బొల్లిముంత నాగేశ్వరరావు నవ్యసృష్టి
ప్రారంభం

హిరణ్యకశిపుడు

ఏడు రంగాల రూపకం

నార్ల వెంకటేశ్వరరావు

కీ.శే. నార్ల వెంకటేశ్వరరావుగారి రచనలలో అముద్రితంగా ఉండిపోయిన 'ద్రౌపది', 'హిరణ్యకశిపుడు' నాటకాలను డా. ఇన్నయ్యగారి సహకారంతో 'సాహితి' పాఠకులకు అందిస్తున్న విషయం తెలిసిందే. 'ద్రౌపది' ప్రచురణ గల వారంతో పూర్తయింది. అన్నివర్గాల పాఠకుల నుంచి ఈ నాటకాల ప్రచురణకు విశేషాదరణ లభించడంతో 'హిరణ్యకశిపుడు' ప్రచురణను కూడ వెంటనే ప్రారంభిస్తున్నాము.

- సం.

పాత్రలు

హిరణ్యకశిపుడు: అనార్యచక్రవర్తి
లీలావతి: హిరణ్యకశిపునిధర్మపత్ని
ప్రహ్లాదుడు:హిరణ్యకశిపునికుమారుడు
శుక్రాచార్యుడు:హిరణ్యకశిపునిగురువు
నముచి:హిరణ్యకశిపుని సేనాని
అంగిరసుడు:ఆర్యబుషి
బృహత్కీర్తి: అంగిరసుని కుమారుడు
వామదేవుడు:మరొక ఆర్యబుషి
దేవాతిథి:వేరొక ఆర్యబుషి
(వీరుగాక హిరణ్యకశిపుని రాణ్మందిరంలో ఒక భటుడు.)

రంగాలు

ప్రథమ, తృతీయ, పంచమ, సప్తమ రంగాలు : హిరణ్యకశిపుని రాచనగరులో ఆలోచనా మందిరం.
ద్వితీయ, చతుర్థ, షష్ఠ రంగాలు : అంగిరస బుష్యాశ్రమంలో అతిథి సత్కార పర్ణకుటీరం.

సమయాలు

ప్రథమరంగం:హిరణ్యకశిపుడు రాజ్యానికి వచ్చిన పిదప అయిదేళ్లకు
ద్వితీయరంగం:రెండేళ్ల తర్వాత
తృతీయరంగం:మూడేళ్లతర్వాత
చతుర్థరంగం:సంవత్సరం తర్వాత
పంచమరంగం:ఏడేళ్ల తర్వాత
షష్ఠరంగం:మూడునెలల తర్వాత
సప్తమరంగం: నెలతర్వాత
(వేషధారణ సందర్భంలో వివిధ రంగాల మధ్య దొర్లిన కాల చక్రగతిని దృష్టిలో పెట్టుకోవాలి.)

ప్రథమ రంగం

సువిశాలమైనది హిరణ్యకశిపుని ఆలోచనా మందిరం. ప్రేక్షకుల దిక్కు నుంచి కుడివైపున ఆలోచనా మందిరం నుంచి వెలుపలికి వెళ్లే ద్వారం; ఎడమవైపున అంతఃపురంలోకి వెళ్లే ద్వారం.

అది సుందరమైన మందిరం. దాని కుడ్యాలపై వివధ వర్ణాలతో సమాజ సుందరంగా చిత్రించబడిన లతలు, పుష్పాలు. అక్కడక్కడ కొన్ని చిత్రాలు కూడా.

ఆలోచనా మందిరం ముందు భాగంలో కొన్ని భద్రాసనాలు; వెనుక భాగంలో కొట్టవచ్చినట్టుగా ఒక పెద్ద స్తంభం. ఆ స్తంభానికి ఆవలగా ఇరువైపుల గదులలోనికి ద్వారాలు.

సిరిసంపత్తుల ప్రదర్శన, ఇతర విధాలైన ఆడంబరాలు లేకుండా, కళాభిమాని, సంస్కృతిపరుడు చక్కని అభిరుచులతో నిర్మించుకొన్నట్టిదిగా వుంటుంది, ఆ మందిరం.

రక్కసునిగా పురాణాలు చిత్రించినా, హిరణ్యకశిపునిది ధీరోదాత్తమైన గంభీరమూర్తి. చూడగానే అసాధారణ వ్యక్తిగా పోల్చుకొనదగువాడు. నాటకం ప్రారంభంలో ఆయన వయస్సు ఇంచుమించు ముప్పై మాత్రం. అంతకంటే కూడా చిన్నవాడుగా కనబడేతాడు. తక్కిన రంగాలలో కూడా అనలు వయస్సు కంటే చిన్నవాడుగానేకన్పిస్తాడు.

పెద్ద కళ్లతో,కోటేరువంటి ముక్కుతో, తీరైన పెదవులతో, నవ్వితే పొట్టలుపడే గుండ్రని బుగ్గలతో, కోరమీసంతో, నిగనిగలాడుతున్న నల్లని గరజాలతో హిరణ్యకశిపుని ముఖం ఎంతో ఆకర్షణీయంగా వుంటుంది.

తన వ్యక్తిత్వానికి తగినట్టు ఆడంబర రహితమైనదే హిరణ్యకశిపుని వేషభాషణలు. చీనాంబరం ధరిస్తాడు; వక్షస్థలాన్ని కప్పుతూ కుడిభుజంపైగా ఉత్తరీయం, చెవులకు రత్నకుండలాలు, మెడలో రత్నహారం, బాహువులకు సువర్ణకేయూరాలు, ఎడమచేతివేలికి ఒక వజ్రాంగుళీయం.

శుక్రాచార్యుని వయస్సు నాటక ప్రారంభానికి యాభైపైగా, అరవై లోపు. తక్కిన ఋషులకువలె గడ్డాలు, మీసాలు లేవు. చెవుల పక్క, ముచ్చలిగుంటమినహాయిస్తే మిగిలింది బట్టతల. శాంత గాంభీర్యాలు తొణికిసలాడే ముఖం. చూచినంతనే నమస్కారానికి చేతులెత్తించే వ్యక్తిత్వం.

తెల్లపంచె, తెల్లని ఉత్తరీయం. యజ్ఞోపవీతం లేదు. తక్కిన ఋషులకువలె చెవులకు కుండలాలు, మెడలో రుద్రాక్షమాలలు, మొదలైన వేటాటోపాలు లేవుగాని, కమండలాన్ని, పావుకోళ్లను వాడకం చేస్తాడు.

నముచి హిరణ్యాక్షునికంటె, కొన్ని నెలలు మాత్రమే చిన్న. అయినా, అనేక యుద్ధాలలో కాకలు తీరినవానివలె వుంటాడు. కార్యదక్షుడైనా, ఆవేశానికి సులభంగా లోనుకాగల ప్రవృత్తి. అతని వేషభాషలు దాదాపు హిరణ్యకశిపుని వాటివలెనే వుంటాయి.

తెర లేచినపుడు ఆలోచనామందిరంలో ఒక భద్రాసనంపై హిరణ్యకశిపుడు చింతాక్రాంతుడై కూర్చుని వుంటాడు. ఇంతలో విచారంతో కూడిన ఆతురతతో శుక్రాచార్యుడు ప్రవేశిస్తాడు.)

హిరణ్యకశిపుడు: (శుక్రాచార్యుని చూచినంతనేభక్తితో లేచి) ఆచార్య దేవులకు నమస్కారం!

శుక్రాచార్యుడు : ఆయురారోగ్యైశ్వర్య సిద్ధిరస్తు !

హిరణ్యకశిపుడు : ("ఆసనమలంకరించండి" అని హస్తద్వయంతో సగౌరవంగా సంజ్ఞ చేస్తూ, గద్గద స్వరంతో) ఆర్య ఋషి. లెంత ఘోరాన్ని చేయించారో విన్నారా?

శుక్రాచార్యుడు : (ఆసీనుడౌతూ) విన కేమి?- నాయనా ! విన్నాను. ఘోరాలాలతో నగరానికి నగరమే దద్దరిల్లిపోతున్నది. దుర్నిరీక్షుడైన హిరణ్యాక్షుని ఎవరు సమీపించగలరు? ఏ విధంగా హత్య చేయగలిగారు?

హిరణ్యకశిపుడు : ఆ వివరాలింకా పూర్తిగా తెలియరాలేదు. వేటకు వెళ్లిన అన్నయ్యపై చాటు మాటుగా పడి మొన్న సాయంత్రం చిత్రవధ చేశారట.

శుక్రాచార్యుడు : ఆర్య ఋషి లెంతటి అఘాయిత్యానికైనా వెనుదీయరని, ఒంటరిగా తిరగవద్దని ఎన్నిసార్లో హెచ్చరించాను. అయినా ఒంటరిగానే వేటకు వెళ్లాడా?

హిరణ్యకశిపుడు : లేదు, ఆచార్యదేవా ! లేదు ! కొద్దిపాటి పరివారం వెంట వున్నది.

శుక్రాచార్యుడు : అయితే వారేమైనారు?

హిరణ్యకశిపుడు : అన్నయ్య బాణానికి దెబ్బ దిన్న ఒక వరాహం పారిపోతుండగా దాన్ని వెంబడిస్తూ ఆయన క్షణంలో కనుమరుగైపోయాడట.

శుక్రాచార్యుడు : ఏ అప్పటికి చీకటి పడిందా?

హిరణ్యకశిపుడు: ఔను! చీకటి తెర చాటనే హత్య జరిగింది.

శుక్రాచార్యుడు: ఏక్కడ?

హిరణ్యకశిపుడు:మా తండ్రిగారి పేర మేము త్రివ్వించిన కశ్యపసాగరతీరంలో.

శుక్రాచార్యుడు:అక్కడ కీకారణ్యానికే వేటకు వెళ్లాడన్నమాట! దానిలో పట్టవగలే కన్ను పొడుచుకున్నా కనబడదు. ఇంకా మృతదేహమైనా దొరకలేదని చెప్పకొంటున్నారు-నిజమేనా?

హిరణ్యకశిపుడు:నిజమే గురుదేవా!

శుక్రాచార్యుడు:వెంటనున్నవారు వెదకితే లేదా?

హిరణ్యకశిపుడు:వెదకడానికి వారు తలా ఒక దిక్కుకు వెళ్లగా విడివిడిగా వారిని ఓంచకోత కోసివేశారుట. కొన ప్రాణాలతో ఒకే ఒక భటుడు తిరిగి రాగలిగాడు. తెలిసిన సమాచారమైనా పూర్తిగాచెప్పకముందే అతడు ప్రాణాలు విడిచాడు.

శుక్రాచార్యుడు:(తల వంకిస్తూ) అజేయుడైన హిరణ్యాక్షుని మరొక విధంగా జయించలేమని ఈ నీచకృత్యానికి పాల్పడ్డారు!

హిరణ్యకశిపుడు:(గట్టిగా నిట్టూర్చాడు) మా తల్లి శోకాన్ని చూడలేకుండా వున్నాను. చాపచుట్టినట్టు శాత్రవ ధరాతలాలను అవలీలగా జయించిన వీరవుత్రుని దుర్మరణ వార్తను వినవలసివచ్చిందని కంటికి, మంటికి ఏకధారగా ఆమె విలపిస్తున్నది. శోకాద్వేగంతో ఆమె తన ప్రాణానికేమి చేటు తెచ్చుకుంటుందో అని నాకు భయంగా వున్నది.

శుక్రాచార్యుడు:పుత్రశోకం దుర్భరమైందే! అయినా తాను కన్యప ప్రజాపతి సతి నన్నమాట దితి మరచిపోరాదు. హిరణ్యకశిప, హిరణ్యాక్షుల వీరమాత నన్న మాటనైనా మరచిపోరాదు.

హిరణ్యకశిపుడు:మేమెంత చెప్పినా ఆమె వినిపించుకోవడంలేదు. తాము చెప్పి చూస్తారా?

శుక్రాచార్యుడు:శోకం పొంగులెత్తుతున్నప్పుడు ఎవరేమి చెప్పినా లాభంలేదు. ఆ పొంగు కొంత తగ్గిన తర్వాత మాట్లాడి చూస్తాములే! మీ వదిన భాను పావం! మరెంతగా కుమిలిపోతున్నదో! ఇంత చిన్న వయసులో పసుపు కుంకుమలకు దూరమైపోయింది!

హిరణ్యకశిపుడు:మాతల్లి కంటే మా వదిన ఎంతో నయం! పుట్టెడు దుఃఖాన్ని దిగమ్రింగి, ఆమె తక్కినవారి సోదార్కుమన్నది.

శుక్రాచార్యుడు:భాను బిడ్డలందరూ వసికందులే! తొమ్మండుగురులో పెద్దవాడికైనా పట్టుమని పదిహేనేళ్లు రాలేదు. వారి ముఖమైనా చూచి, ఆ తల్లి గుండె దిటువు చేసుకోవాలి.

హిరణ్యకశిపుడు:ఆవిడ వచ్చినప్పుడే ఎవరి స్వభావమెట్టిదో తెలుస్తుంది. అన్నయ్య హత్య వార్త విన్నంతనే నా మట్టుకు నేను నిలువునా నీరైపోయాను. అప్పుడు నాకు ధైర్యం చెప్పింది కూడా మా వదినే!

శుక్రాచార్యుడు:ఋషులు దుస్తంత్రాల నుంచి రాజ్యాన్ని కాపాడవలసిన నీవే శోకంతో కృంగిపోతే, వారు మరింతగా వెలవేగరా, నాయనా?

(శుక్రాచార్యుని పలుకుల మధ్య ప్రవేశించి నముచి మౌనంగా ఒక ప్రక్క నిలబడి వుంటాడు..)

హిరణ్యకశిపుడు:(నముచితో) కొత్త సమాచారాలేమైనా తెలిసినవా?

నముచి:మరొక భటుడు తిరిగి వచ్చాడు, ప్రభూ! అయితే, అతని నాల్క కోసి వేశారు. మూగ సైగలతో తప్ప ఏమీ చెప్పలేక పోతున్నాడు.

హిరణ్యకశిపుడు:రాక్షసులని మమ్ము నిందించే ఆర్య ఋషులు ఎట్టి అమానుషకృత్యాలకు దిగుతారో చూచారా, ఆచార్యదేవా!

శుక్రాచార్యుడు:(నముచితో) భటుడేమి చెబుతున్నాడు?

నముచి:అతడి సైగలనుబట్టి మేము గ్రహించగలిగినంతవరకు చెబ్బుచాలునుంచి యువరాజ ప్రభువులపై పడి, ఆయన శిరస్సును గదలతో మోదివంపినట్టు చెబుతున్నారు. హత్యానంతరం ఆయన మృతదేహాన్ని వారెత్తుకుపోయినట్టు చెబుతున్నారు.

హిరణ్యకశిపుడు:అది వీరుని మృతదేహాన్ని అవమానించడానికి నియతం ఆర్య ఋషులు చెనుదీయరన్నమాట! మరెంతకాలంపాటు తమ దురంతాలను వారు కొనసాగించగలరో మేము చూస్తాము! (నముచితో) సరే! నీవు వెళ్లవచ్చు. (నముచి వెళ్లిపోతుండగా వెనుకనుంచి) ఇతర వివరాలేవైనా తెలిస్తే వెంటనే వచ్చి, మాకు చెప్పు!

నముచి:(ఆగి వెనుదిరిగి) చిత్తం.

హిరణ్యకశిపుడు:మంచిది.

(నముచి నిష్క్రమిస్తాడు.)

శుక్రాచార్యుడు:క్రోధావేశాలు నిన్ను కలివివేస్తున్నాయి, నాయనా! వాటికిది సమయం కాదు. నీ విప్పుడు శాంతంగా వుండి, దూరదృష్టితో వ్యవహరించాలి.

హిరణ్యకశిపుడు:క్రోధావేశాలతో ఏమీ చెయ్యను ఆచార్యదేవా! ఏమి చేసినా, ఆలోచించే చేస్తాను!

శుక్రాచార్యుడు:మీ అన్నదమ్ములిద్దరి స్వభావాలు నాకు తెలియవా, నాయనా! అన్నయ్యలోని ఆవేశోద్వేగాలు నీలో లేవు. అయినా, అన్నయ్యపట్ల నీకున్న ప్రేమ గౌరవాలు ప్రతీకార చర్యలకు నిన్ను పురికొల్పవచ్చునేమో అని నా భయం.

హిరణ్యకశిపుడు:ఇంతటి ఘోరకృత్యం తర్వాత కూడా ప్రతీకార చర్యలు తగవా, ఆచార్యదేవా!

శుక్రాచార్యుడు:అవి తగవని నేనంటానా? కాని, దేనికైనా సమయాలున్నాయి.

హిరణ్యకశిపుడు:కాస్త ఆలకించండి, ఆచార్యదేవా! అంతఃపురంలో నుంచి మా తల్లి ఆక్రందనం ప్రాకారాలన్నింటినీ దాటి ఇంతదాకా వినరావడంలేదా? అది గుండెలను తరగడంలేదా? దాన్ని వింటూ కూడా నేను మిన్నకుంటే అది మా తల్లి గర్భకోశాన్ని నిర్లక్ష్యం చేయడమేకాదా?

శుక్రాచార్యుడు:నీవుమిన్నకుండరాదు, నాయనా! అయితే ఋషుల దౌష్ట్యాలలో ఇది మొదటిదికాదు, చివరిది కాబోదు. ఇది కొన్ని తరాలుగా వస్తున్న సమస్య. మరి కొన్ని తరాలకు విస్తరించే సమస్య. అందువల్ల తాత్కాలిక ప్రతీకార చర్యలు నిష్ఫలమైపోతాయి. దీర్ఘకాలిక పరిష్కారాన్ని గ

సాహితి

కవితా మాలిక తరంగిణి

నగరకోణాలు

ప్రేమ, వరవశం, పులకింత వలుకని
ఏ దేహాల యాదృచ్ఛిక రాపిడిలోనో
పేవ్‌మెంట్లమీద ఉల్కాల్లా రాలిపడతారు
కాలం పొదుగునుంచి పాల చుక్కల్లా జారిపడే రోజులన్నీ
నల్లమంచు ముక్కల్లాంటి వాళ్ళమీద కర్కశంగా ఘనీభవిస్తుంటాయ్
రోడ్లమీద ఆరేసిన మురికిబట్టల్లాంటి వాళ్ళశరీరాలు
ఆకలి మంట వాసన కొడతుంటాయ్
సృష్టి స్రవంతికి మనుగడకి మధ్య అర్థంకాని సంఘర్షణ
ఇనుక తుఫానై బాల్యంమీద ముసురుతుంటుంది.
జీవితానికి, సమాజానికి బాధ్యతలేని జీవన సరళి
నేరాల నిప్పుల బురదలో గిలగిలాకొట్టుకుంటుంది
అయినా
ఏ వేటగాడో నేలకూల్చిన కోకిలల గుంపులాంటివాళ్ళు
భవిష్యత్తుని ప్రశ్నించరు
వర్తమానాన్ని యాచించరు
గతాన్ని సమీక్షించరు
దేనికోసమూ
నిరాశపడరు, బాధపడరు, స్పష్టించరు, ప్రార్థించరు
పడగాట్పులు కాల్చేసిన గులాబీరేకుల బుగ్గలతో
దోక్కుపోయిన మోకాళ్ళతో
అరచేతుల్లో ఈగలు ముసిరే పుళ్ళతో
ఈ జాతి భవిష్యత్ చిత్రం గాయపడినట్లుంటుంది
మట్టిలో, దుమ్ములోపడి కొట్టుకుపోతున్నట్లుంటుంది

★ ★ ★

ఎవరూ వినిపించుకోని
అసలెవ్వరికీ వినబడని
దీభత్సంగా శూన్యమైపోయే
ధ్వంస గీతాన్నొకదాన్ని ఆలపిస్తుంటాడు అతడు
వసిగట్టలేని మృత్యువు దాని వల్లవి
నల్లమందు మత్తులో మూసుకుపోయిన కళ్ళనుంచి
జ్ఞాపకాల చూపులు
మెలుకువ చీకటినుంచి సుషుప్తి వెలుగువైపు ప్రసరిస్తాయి
బహుశః
అనేక బాధల, ఆక్రోశాల, అవమానాల, ఆకలుల క్రితం
రోడ్డుమీద నెత్తురు కక్కుకు చచ్చిపోయిన అమ్మని
కుక్కలు వాసన చూస్తున్న దృశ్యాన్నో-
నల్లకారులో లాక్కుపోబడుతున్న
అక్క లిప్‌స్టిక్ పెదాలు చేసిన ఆర్తనాదాన్నో -
మరే సినికల్ అనుభవాల అంచులనో
ఆ చూపులు తడుముతుంటాయి
మత్తులో జీవించే అతడి హృదయం
స్పృహలో మరణిస్తుంది
జీవించేందుకు ప్రాణవాయువు దొరక్క
అతడూ చచ్చిపోతాడు
అప్పుడతడి శవం
సంపాదనకు ముడిసరుకవుతుంది
మరణించిన అతగాడు
వీధుల్లో నిన్నటి బాల్యం సుమా!

★ ★ ★

స్పందించని మాంసంముద్దల కౌగిలింతల చిటపటలలో
రాత్రి చీకటి పెదవుల మధ్య భవనాలు భగ్గుమంటాయి
కిటికీ రెక్కల సందునుంచి రాలిపడే కన్నీటి చుక్కలు
రోడ్లమీద సెంటుగా గుప్పుమంటాయి
మూలుగుతున్న శరీరాలమీద
మేకులు వేలాడే పాదాలు దిగబడతాయి
హృదయానికీ దేహానికీ మధ్య వైరుధ్యాన్ని
ఆకలి పరిష్కరిస్తుంది
లేదా కొరడా పరిష్కరిస్తుంది
మనసుని మృత పదార్థంలా మోస్తూ
శరీరాలు చేతులు మారతాయి
గొరిల్లా యినుప చేతుల్లో చితికిపోయే
వదహారేళ్ళ లేలేత నరాలుచేసే ఆర్తనాదాలకు భాషలేదు
నిన్నటిదాకా తొక్కుడు బిళ్ళ ఆడుకున్న వయసుమీద
భవిష్యత్ చీకటి బాణాలు పరుచుకుంటాయి.
రెడ్‌లైట్ ఏరియా మాత్రం
తెరుచుకున్న క్యాన్సర్ వ్యవస్థ నెత్తుటి నోరులా....
ఎర్రగా మండుతూంటుంది!!

('సలాం బాంబే' సెల్యులాయిడ్ కావ్యానికి స్పందించి)

- అరణ్యకృష్ణ



పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థపై

కా. రా. 'తీర్పు'

ప్రస్తుతం ప్రపంచంలోని దేశాలు పారిశ్రామిక రంగంలో రెండు రకాల విధానాలను అనుసరిస్తున్నాయి. ఒకటి పెట్టుబడిదారీ ఆర్థిక విధానం. రెండవది సామ్యవాద ఆర్థిక విధానం. అయితే కొన్ని దేశాలు పెట్టుబడిదారీ, సామ్యవాద ఆర్థిక విధానాల సమ్మిశ్రమ రూపాన్ని అనగా మిశ్రమార్థిక విధానాన్ని అనుసరిస్తున్నాయి. సిద్ధాంత రీత్యా ఇందుపై రెండు ఆర్థిక విధానాలు ఉన్నా, ఆచరణలో మాత్రం పెట్టుబడిదారీ విధానమే గోచరిస్తుంది. ఇలాంటి మిశ్రమార్థిక విధానాన్నే భారతదేశం ఆచరిస్తున్నది. భారతదేశం ఆచరించే మిశ్రమ ఆర్థిక విధానంలోని లోపాలను, దానిని అమలు జరిపే తీరును, దానివల్ల కలిగే ఫలితాలు సమాజంలోని ఏ వర్గానికి చెందుతున్నవీ, ఏ వర్గం నష్టపోతున్నదీ వివరించే మార్గదర్శనం కా. రా. వ్రాసిన 'కుట్ర' కథ. ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో ఆచరించబడే విధానాల వల్ల సమాజంలోని పెట్టుబడిదారులకే ఫలితాలు దక్కుతున్నాయి. కష్టించి పని చేసే సామాన్య ప్రజలకు వచ్చిన ఫలితాలు [లాభాలు] లభించడంలేదు. వచ్చిన లాభాల్ని ఏ నిష్పత్తిలో పంచితే అందరికీ న్యాయంగా లాభం చేకూరుతుందో వివరిస్తారు 'తీర్పు' కథలో కా. రా.

పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒకడు బుద్ధిని, డబ్బుని పెట్టుబడిగా పెడతాడు. అయితే మరొకడు నేర్పుని ముఖ్యంగా శ్రమశక్తిని పెట్టుబడిగా పెడతాడు. తత్ఫలితంగా కొన్ని రకాల వస్తువులు ఉత్పత్తి అవుతాయి. అయితే వాటిని విక్రయించగా వాటి మీద వచ్చే లాభాల్ని డబ్బుని పెట్టుబడిగా పెట్టినవాడికి రావాలి అంటారు పెట్టుబడుదారులు. ఆ లాభాల్ని శ్రమకు తగ్గ ఫలితాన్ని ఇచ్చే విధంగా శ్రమశక్తిని పెట్టుబడిగా పెట్టిన వాడికి పంచాలి అంటారు కార్మికులు. అయితే ఒక అయిడియా గాని, దానికి కావలసిన ఆర్థిక పరమైన మద్దుపులేనిదే నీవు ఏమీ చేయలేవు అంటాడు పెట్టుబడిదారి. కాని నీ డబ్బు, నీ యంత్రాలు, నీ బుద్ధి కూడా కార్మికుడు లేనిదే దేనిని తయారు చేయలేవు, లాభాలూ పొందలేవు అంటాడు కార్మికుడు. ఈ విషయాన్నే కా. రా. కథా వస్తువుగా గైకొని ప్రతీకాత్మకంగా చిత్రించారు 'తీర్పు' కథలో.

'తీర్పు' అనే కథలో నలుగురు అన్నదమ్ముల మధ్య బుద్ధి శక్తికి, శ్రమ శక్తికి మధ్య జరిగిన వివాదాన్ని చూపిస్తారు రచయిత. అయితే బుద్ధిశక్తిని, ఆర్థిక పెట్టుబడిని పెట్టుబడిగా పెట్టిన వానికి ప్రతీకగా సుందర రామయ్య గారి పెద్ద కొడుకు కనిపిస్తాడు. అయితే శ్రమశక్తికి ప్రతీకగా సుందర రామయ్యగారి రెండవ కొడుకు కనిపిస్తాడు. మూడవ వాడు రెండవ వాడికి సపోర్టుగా మాట్లాడతాడు. అయితే నాల్గవ వాడు మొదటివాడికి సపోర్టుగా మాట్లాడతాడు. ఇక్కడ సుందర రామయ్యగారి భార్య రెండవ వాడిని సపోర్టు చేస్తుంటే, ఆయన అక్క పెద్ద కొడుకుకి సపోర్టుగా మాట్లాడుతుంది.

ఈ నలుగురు అన్నదమ్ముల్లో పెద్దవాడు స్కూల్లో అట్టలు తయారు చేయడం నేర్పగా చూచి, ఇంటికొచ్చి అమ్మతో అతి తక్కువ ఖర్చుతో 5 అట్టలు తయారు చేయవచ్చని చెప్పి 50 పైసలు డబ్బులు ఇమ్మని, ఆ డబ్బు తీసుకొని మెటీరియల్ తెస్తాడు. వాటిని మూడవ వాని సాయంతో రెండో వాడు తయారు చేస్తాడు. నాలుగు ఒక రకంగా, అయిదోది కాలికో పాకెట్స్‌తో అందంగా తయారు చేస్తాడు చివరికి వాటిని పంచుకోవడం దగ్గర తగదావస్తుంది. తీర్పుకై తండ్రి దగ్గరకు వస్తారు. మాష్టారి (కా. రా.) ఉద్దేశం మధ్యవర్తుల చేత తీర్పు నిప్పించడం కాదు. అక్కడ సుందర రామయ్యగారు ప్రస్తుత వ్యవస్థలోని ప్రభుత్వ యంత్రాంగం, న్యాయ వ్యవస్థల వంటి వాడు. ఆ వ్యవస్థలే ఇచ్చలేని తీర్పుని సుందరరామయ్యగారు కూడా ఇచ్చలేకపోయారు. అయితే రచయిత కార్మిక వర్గానికి ప్రతీకగా చిత్రించిన సుందర రామయ్యగారి రెండో కొడుకుచే తీర్పుని చెప్పిస్తారు. దీనికి ముందు నలుగురన్నదమ్ముల మధ్య వారి వారి సపోర్టర్ల మధ్య లాభాన్ని పంచడంపై చర్చ (లేక) వాదం జరుగుతుంది. అదిలా ఉంది:

అమ్మ ఇచ్చిన యూబై (50) పైసలతో అట్టల తయారీకి కావలసిన మెటీరియల్ తెచ్చి 4 ఒక రకంగాను, అయిదోది అంత కంటే విభిన్నంగాను తయారు చేయుదాడ్డాయి. అయితే అట్టలో లాభం ఇమిడి ఉంది-అని చెప్పకుంటే ఆ అయిదో అట్టని అమ్మనడిగి డబ్బిప్పించినందుకు, ఐడియా ఫామ్ చేసినందుకు గాను పెద్దన్నయ్యకే ఇవ్వాలి అంటాడు నాల్గోవాడు. అయితే "అమ్మ ఎవరడిగినా డబ్బిస్తుంది. బజారు కెళ్ళి అవన్నీ తెచ్చినవాడు చిన్నన్నయ్య. అవన్నీ తయారు చేసినవాడూ వాడే. అందుచేత వాడికే వెళ్తుంది అయిదవ అట్ట", అంతే కాదు "ఒత్తి ఐడియాలకి అట్టలు ఎప్పటికీ పుట్టవ్" అన్నాడు మూడోవాడు. ఈ సంభాషణ చైతన్యవంతుడైన కార్మికుడు తమ వాటా అనగా లాభంలో సగం తమకు రావాలని వాదించినట్లుగా ఉంటుంది.

నేటి వ్యవస్థలో నేటికీ వచ్చిన పూర్తి లాభం పెట్టుబడిదారికే చెందుతుంది అనే వాళ్ళు చాలా మంది కనబడతారు. అలాంటి వాళ్ళకి ప్రతీకగా సుందర రామయ్యగారి అక్క కనబడుతుంది. ఆమెను తీర్పు చెప్పమని ఎవరూ అడగకుండానే "ఒరే నే చెవుతా వినూ.. అది.....న్యాయంగా పెద్దమేనల్లుడి కిచ్చేయడం ధర్మం" [కా. రా. 'తీర్పు'] అని సుందర రామయ్య గారి మాటకి ముందే తీర్పు చెప్పింది. అయితే ఆమె మాట పూర్తి కాకుండానే శ్రమశక్తిని పణంగా పెట్టిన కార్మికుడిలా వచ్చిన లాభం తమకే చెందుతున్న విషయం ధ్వనించే విధంగా రెండోవాడు "పెద్ద మేనల్లుడి కిచ్చేయడం ధర్మం" అని మేనత్త అన్న మాటల్ని పూర్తి చేశాడు.

అయితే అత్త, అల్లుళ్ల మాటలు విన్న సుందరరామయ్యగారు రెండో వాడి కళ్ళలోకి తీక్షణంగా చూస్తూ అడిగేడు-"ఎందుచేతవు?" సుందరరామయ్యగారి ప్రశ్నకి సమాధానంగా "ఇంటికి పెద్దవాడు కదా-ఎప్పటికైనా-మీ తరువాత....." అన్నాడురెండోవాడు. ఇంతలో "అవునురా! పెద్దవాడున్నాకె పెద్దవాడే. వాడి తరువాతే మీరంతా ముందు పెద్ద వాడు ఎంచుకోవడమే నబువు"-అంది మేనత్త. ఆమె ఘాటల్ని బట్టి చూస్తే పెట్టుబడి పెట్టే యంత్రాల్ని కొని పరిశ్రమల్ని నెలకొల్పిన వాడికే చెందాలి ఆ లాభం అని వాదించే వ్యవస్థకు ప్రతీకగా కనిపిస్తుంది. అయితే సుందరరామయ్యగారి భార్య, ఆడబడుచు దబాయింపుని విని ఊరుకో లేకపోయింది. "మీరు నబువులూ, లోకాచారాలూ, మాటాడితే పెద్దవాడి వంతు వాటా వేయడం-చిన్న వాళ్ళు ఎత్తుకోవడం రివాజు" అంది [కా. రా. "తీర్పు"]. ఈ విధమైన మాటల్ని బట్టి చూస్తే పెట్టుబడిదారీ వ్యవస్థలో పెట్టుబడిదారునితో బాటు కార్మికునికే వచ్చిన లాభంలో వాటా వస్తుంది అని మాట్లాడే సామ్యవాద భావాలు కల్గిన దానిలా కనబడటమే కాక, చైతన్యవంతుడైన కార్మిక సపోర్టురు భావాలుగా ఉంటాయి ఆవిడ మాటలు.

ఇక్కడ రచయిత అప్పుడప్పుడే కార్మికునిలో కలుగుతున్న చైతన్యానికి ప్రతీకగా చూపిస్తాడు సుందర రామయ్యగారి రెండో వాడి మనస్తత్వాన్ని. అందుకే అంటారు రచయిత ఒక చోట "చిన్న వాడిలోని మనిషిలో మనిషి-తమాషా అయిన వాడు. వాడు మేనత్త ముఖంలోకి చూస్తూ వుంటే, గొలుసున కట్టిన జాగిలం ముందరి కురకుతూ మొరగడం కనిపించింది" అని

పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి అనేది ప్రారంభమయ్యే దాక పెట్టుబడిదారుగాని, కార్మికుడుగాని మిన్నకుంటాడు. ఎప్పుడైతే పెట్టుబడిదారుకి లాభం కనబడుతుందో అంతవరకూ కార్మికులకు ప్రయోజనం చేకూర్చే వాడుగా [ఇంక్రిమెంట్స్, బట్టలు వగైరా ఇస్తూ] కనబడినా చివరకు లాభం తనొక్కడికి మాత్రమే చెందాలని పట్టుబడతాడు. అదే మాదిరిగా సుందర రామయ్యగారి పెద్ద కొడుగు 4 అట్టలను ఒక రకంగాను, చివరికి అయిదో అట్టని కాలికో పాకెట్స్‌తో అందంగా తయారు చెయ్యమని చెప్పి, అవి చేసే వరకూ దానిని ఎవరో ఒకరు తిమ్మకోవచ్చని చివరకది తయారైన తర్వాత అది తనకే రావాలంటాడు. ఈ విధమైన మొదటి వాడి మనస్తత్వాన్ని గూర్చి మూడోవాడు ఈ క్రింది విధంగా అంటాడు:

"చిన్నన్నయ్య అన్నీ ఒక్కలాంటివే చేసుకుందామన్నాడు. అప్పుడల్లా ఎవరమో ఒకరం తీసుకుందామన్నాడు" [కా. రా. తీర్పు] దీనిని బట్టి పెద్దవాడి పెట్టుబడిదారీ బూర్జువా మనస్తత్వం స్పష్టంగా అవగతమౌతుంది.

పెట్టుబడిదారీ వ్యవస్థలో పెట్టుబడిదారులు, కార్మికులు లాభాల్ని పంచుకోవటానికి కుమ్ములాడుకొనగా, అది ఎటూతేలక పెట్టుబడిదారుల సపోర్టుదైన సుందరరామయ్య గారి అక్క చివరికి పాప పుణ్యాల సంక్రమణాన్ని గూర్చి, పెట్టేపుట్టబాల్ని గూర్చి వివరిస్తూ ఈ క్రింది విధంగా చెబుతుంది:

"ఒకరికిచ్చేటప్పుడు మంచిదిచ్చి, తానుంచుకునేది పుచ్చుదుంచుకోవడం పుణ్యం చేసుకొనే వారి బుద్ధంది పాపం చేస్తే పాపం, పుణ్యం చేస్తే పుణ్యం తప్ప యింకేదీ తమ చెంట రాదంది" [కా. రా. తీర్పు].

ఈ విధంగా మేనత్త మాటలు విన్న సుందరరామయ్యగారి రెండో కుమారుడు సామ్యవాద వ్యవస్థాలక్షణాలతో ప్రేరితుడై చైతన్యవంతుడైన కార్మికుడి మాదిరిగా మేనత్త మాటకి తిరుగు జాబుగా "ఒక్క అట్టలు తప్ప" అని [సామ్యవాద వ్యవస్థలో] వచ్చిన లాభాలు యజమాని, కార్మికుల మధ్య ఏ విధంగా పంచబడతాయో అదే మాదిరిగా తాను తయారు చేసిన అట్టల్ని తానే పంచుతాడు సుందర రామయ్య గారి రెండో కొడుకు. "వాడు నేరుగా తండ్రి దగ్గరకు వెళ్ళి అతని ఒడిలోని అట్టలన్నీ తీసుకొన్నాడు" [కా. రా. "తీర్పు"] "అత్తా నేనీ అట్టలు పంచుతాను చూడు. అన్నయ్య ఆరేసి అణాలన్నాడు. కాని బజారులో ఇవి ఒక్కొక్కటి పావలాయే! అమ్మ ఇచ్చిన అర్థరూపాయికి ఇదిగో రెండు అట్టలు. అన్నయ్య ఐడియాకి ఈ పావలా అట్ట ఎక్కువ. తమ్ముడు చేసిన సాయం చాలా తక్కువే! అయినా నాకు రెండున్నాయి. అంచేత తమ్ముడికొకటిచ్చేస్తున్నాను. ఈ అట్టంటే నాకు యిష్టంగా ఉంది కాబట్టి, ఈ కేలికో అట్టనాది" అని సామ్యవాద పద్ధతిలో పెట్టుబడికి సరిపడ రెండు తీసేసి, ఐడియాకి అంటే పరిశ్రమ నెలకొల్పినందుకు వచ్చిన లాభంలో 1/4 వంతు అనగా ఒక అట్టని, మరో 1/4 అనగా మరొక అట్టని తన తమ్ముడికి అట్టల తయారీలో సహాయపడినందుకు ఇచ్చి, 1/2 వంతు లెదుల కలిగిన కాలికో అట్టను తనకు అంటే బజారుకు పోయి మెటీరియల్ తెచ్చి, వాటిని తయారు చేసినందుకు గాను శ్రమశక్తికి తగిన ప్రతిఫలంగా విలువ కట్టి పంచాడు సుందరరామయ్యగారి రెండో కొడుకు.

ఈనాటి సమాజంలో పాప పుణ్యాల వడ్డుపెట్టుకొని ఏ విధంగా మోసం జరుగుతున్నదీ వివరిస్తూ పాప పుణ్యాలు అనే విషయం ఇక్కడ ప్రధానం కాదనీ ఒక వేళ దానికే ప్రాధాన్యమిచ్చినా దానినేవిధంగా ఎదుర్కోవచ్చో ఈ క్రింది సుందర రామయ్యగారి రెండోవాడి మాటలు ద్వారా చెప్పించారు అతడు పంచిన అనంతరం మేనత్తతో ఇలా అంటాడు "పంచిన వాళ్ళ పాపాన పోతారని సామెత నువ్వే మొన్న చెప్పేవు కదా? నువ్వు పెద్దదానివి నిన్ను నరకానికి పంపడం నా కిష్టం లేదు అందుచేత ఆ పాపమేదో నేనే మూట కట్టుకుంటున్నాను" అంటాడు [కా. రా. తీర్పు]

దీనిని బట్టి ఏ విధంగానుశ్రమ శక్తికి తగ్గ ఫలితం, కార్మికుడు చైతన్యవంతుడు కానంత వరకు అతనికి లభించదన్న మూల సూత్రాన్ని రచయిత ఎంతో నేర్పుతో ప్రతీకాత్మకంగా ఈ కథలోవివరించారు. అంతేకాదు మధ్యతరగతి కుటుంబంలోని అతిసాధారణమైన-సంఘటన ద్వారా ఐడియా-పెట్టుబడి-శ్రమశక్తుల సంబంధాల్ని పరిశీలించి యెవరికెంత దక్కాలో నిర్ణయించే అధికారం శ్రమచేసే వాడికుందని కా. రా. నిరూపిస్తారు ఆ మధ్యతరగతి జీవిత విశ్లేషణ ద్వారానే "ఏ తరగతిలో విప్లవం సిద్ధిస్తమై వున్నదో"ఆ తరగతిమీద అభిమానమూ, ఆసక్తి చూపిన కథతీర్పు. తీర్పుయొక్క అసలు కథాసారమే 'శాంతి'అనే కథలో కనబడుతుంది (కథాయణం-పేజీ-31)

-యం. శ్రీనివాస్

సాహితీ స్రవంతి

మాండలిక కవితా ప్రస్తుతి

జనవరి 29వ తేదీ సోమవారం ఆంధ్రపత్రిక "సాహితి" లో శ్రీ పాపినేని శివశంకర్, శ్రీ టి. కృష్ణమూర్తి యాదవ్ "తొక్కుడుబండ" ని మెచ్చుకుంటూ కవిత్వాన్ని గూర్చి, కవిత్వ విశ్లేషణ గూర్చి, తమ భావాలు ప్రకటించారు.

భావస్వేచ్ఛ అడ్డు లేనిదే అంతమాత్రంచేత నిదానంగా ఆలోచించక కామెంట్ చేయడం తగునా?-

శ్రీ పాపినేని శివశంకర్ కవీ, విమర్శకుడూనూ-కవిత్వంలో అస్పష్టతని గూర్చి ఆంధ్రజ్యోతి, సాహిత్యవేదికలో వ్యాసం ప్రకటింపజేసినట్లు గుర్తు-

ఒక కవిత్వాన్ని విశ్లేషించినప్పుడుగాని, ఎన్నో కవిత్వాల్ని విశ్లేషించవలసినప్పుడుగాని, భావధారలోని అంతరువులు ఆ యా కవుల వ్యక్తిత్వ వికాసాన్ని బట్టి ఏర్పడుతుంటాయి- పాఠకుల అభిరుచినిబట్టి, జిజ్ఞాసనుబట్టి, సముపార్జిత విజ్ఞాన పరిధుల్ని బట్టి ఆయా కవితల విశేషాన్ని అంచనా వేయడం జరుగుతుంది.

ఒక కవితని బాగా మెచ్చుకోవడం అంటే ఇతర కవితల్ని తూర్పారబట్టడమో కవితల్ని విశ్లేషించినవారిని దుమ్మెత్తిపోయడమో చేయనక్కరలేదు.

ఎవరి భావాలు వారివి. ఎవరి విజ్ఞానపరిధి వారిది- అంతమాత్రం చేత ఎత్తిపెట్టవలసిన పని లేదు. విజ్ఞానాన్ని సముపార్జించుకున్న వ్యక్తి తన చుట్టూ అల్లుకున్న వాతావరణాన్ని తృణీకరించనక్కరలేదు-

ఇంక ప్రపంచాన్ని అవగతం చేసుకోవలసిన ప్రస్తావనలో, రోజురోజుకీ, నిమిష, నిమిషానికీ వేగాతివేగంగా సంకీర్ణము సంక్లిష్టమూ అవుతున్న ప్రపంచాన్ని విడమరచి తెలియజేయవలసినప్పుడు కొన్ని సందర్భాలలో అస్పష్టంగా మారడం కవిత్వాల్లో చూస్తూనే వున్నాం- శివశంకర్‌గారి వ్యాసంలో గూడా ఆ విషయం ప్రస్తావితమైందనుకుంటాను-

భాషా పరంగా "మోటుదనం" "స్వచ్ఛంద లక్షణం" అనాగరిక భాషలో ఉండటం సహజాతి సహజమే కావచ్చు. అది నాగరిక భాషలో రాకపోవచ్చు. ఆ లక్షణం దీనికి రాలేదని ఈసడించనక్కరలేదు.

సంస్కార ప్రవృత్తికీ, సహృదయ ధర్మానికీ,నిదర్శనం, తిట్టిపోయడమే అంటే పేరే చెప్పనక్కరలేదు. "అరుదుగా తారసపడే ఆత్మాతిశయంలేని నెమ్మదస్తులు మన కరంటికానరు" అన్న మాట శివశంకర్‌గారికీ వర్తిస్తుంది- మనలో వారు కూడా కలిసి వున్నారు కదా!-

ఎస్.టి.పి.వి.రామానుజాచార్యులు
(నూజివీడు)

కొత్త పుస్తకాలు

అహింసా క్రాంతికి మార్గాన్వేషణలు- ఉమ్మెత్తల కేశవరావు

అహింసా ప్రచారసమితి, హైదరాబాదు ప్రచురణ, 26 పేజీలు, 1/8 క్రౌన్. 5 రూపాయలు. ప్రతులకు ఉమ్మెత్తల కేశవరావు, 3-4-380, బర్కత్‌పురా, హైదరాబాదు- 27.

భారతదేశంలో బి.సి.,యస్.సి., యస్.టి., మైనారిటీల సమిష్టిపోరాటం. ఆంగ్లమూలం: శ్రీమతి దోబీ చటర్జీ అను, దేవరపల్లి మస్తాన్‌రావు.

30 పేజీలు, 1/8 క్రౌన్, రెండు రూపాయలు

రిజర్వేషన్లు, - దేవరపల్లి మస్తాన్‌రావు.

128+8 పేజీలు, 1/8 క్రౌన్, ఎనిమిది రూపాయలు పై రెండు పుస్తకాలు ప్రతులకు: శ్రీమతి దేవరపల్లి వేంకట సుబ్బమ్మ, ఇంటినెం. 4-18-3, ఐతానగరం, తెనాలి-522201.

పరశురాము బుర్రకథ- రచన: దేవాదుల బ్రహ్మానందం

40 పేజీలు, 1/8 క్రౌన్- వెల అమూల్యం. ప్రతులకు: దేవాదుల బ్రహ్మానందం, పెద్దాపురం-533437. తూ.గో.జిల్లా.

జాతీయ కుల పిచ్చి- కవితా, గేయ రూపాల్లో ప్రజాభిప్రాయాలు- వి. రామ నరసింహం.

రమణశ్రీ ఆర్ట్స్ ప్రచురణ, 46+xvi పేజీలు 1/8 క్రౌన్, రు.10-00. ప్రతులకు: రమణశ్రీ నిలయం, 7-67, చైతన్యపురి, హైదరాబాదు-500660

గో మాహాత్మ్యము- పూజా విధానము- ప్రకాశకులు: బ్రహ్మశ్రీ అవ్వారి గోపాలకృష్ణమూర్తిశాస్త్రి.

80+xiv పేజీలు, 1/8 క్రౌన్, రు. 5-00. ప్రతులకు: అవ్వారి గోపాలకృష్ణమూర్తిశాస్త్రి, వరగాని, గుంటూరు-522235.

ఆదిత్య హృదయం- ఆదికవి వాల్మీకి ప్రణీతమైన స్తోత్రరాజం- పాశస్త్యం వ్యాఖ్యా- డా. ఇలపావులూరిపాండురంగరావు.

32 పేజీలు, 1/8 క్రౌన్, రు. 1-25.

భజ గోవిందము (శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచితము). వ్యాఖ్యాత: శ్రీ చెరకుపల్లి జమదగ్నిశర్మ.

40 పేజీలు, 1/8 డెమి, రు. 1-50.

పై రెండు పుస్తకాలు ప్రతులకు: ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

అనువాదమా? వ్యాఖ్యానమా?

పోతన భాగవతముమీద శ్రీ ఆశావాది ప్రకాశరావు గారి అర్థ తాత్పర్య సహిత వివరణతోడి పుస్తకాన్ని శ్రీ నాగుళ్ల గురుప్రసాద్‌రావుగారు ఆంధ్రపత్రిక (జనవరి 29)లో సమీక్షించినారు. సమీక్ష ఆద్యంతమూ శ్రీ ఆశావాదిని "అనువాదకుడు" అని పలుసారులు పిలిచినారు. శ్రీ ఆశావాది వ్రాసింది మూల సంస్కృత భాగవతం గురించి కాదు కదా! పోతన తెనుగు భాగవత పద్యాలకే వివరణ ఇస్తున్నాడు. అటువంటప్పుడు అది "అనువాద" మెట్లవుతుంది? ఇదంతా ఎందుకు వ్రాస్తున్నావంటే "అనువాదం" అనే మాటను నేడు మనం ఒక భాషలో ఉండే విషయాన్ని ఇంకొక భాషలోకి వ్రాసేదానికి వాడుతున్నాము ఈ ప్రక్రియకు "తర్జుమా", భాషాంతరీకరణం, "ట్రాన్స్‌లేషన్" అని కూడా అంటాము అందుకే వ్యాఖ్యాత, వివరణకర్త అని వుండివుంటే బాగని నా అభిప్రాయము సాంకేతిక (టెక్నికల్) మైపోయిన పదానికి మళ్లీ అభిధార్థం చెప్పకోవడం అయోమయానికి దారి తీస్తుంది.

- సర్దేశాయి తిరుమలరావు
అనంతపురం.

దేశదేశాల కవితారహస్యం — మలయాళీకవిత

నది

నదికి ఏమీ తెలియదు
కాలుగాలిన పిల్లిలా
వ్యథలను వేగంగా మలచుకొని
ప్రవహించే సమయాన
తీరాన్ని కూడ గుర్తించకుండా
పట్టించుకోకుండా వెళ్ళిపోతోంది నది.
శిరీష వృక్షాల కొమ్మల్లోంచి
వో పూరెమ్మరాలి
నదీగర్భంలో పడిపోయింది.
ప్రస్తుతం -
నది వొక వీణగా మారింది
తుఫానుల్లోంచి, కొండల మీంచి
స్నేహమయ హరిత రూపాలవైపు
సాగిపోయే తనలోని వొకపాయను కూడ
గుర్తించకుండానే, పట్టించుకోకుండానే
నది ప్రవహిస్తూపోతోంది.
సూర్యుడివైపు కళ్ళు తెరిచి
నిస్సంగతా భావంతో
ఇసుకరేణు పులపై నడుస్తోపోతున్న
వొక వీతరాగిలాగా!
చిరు కెరటాలు చేసే సవ్వడిలో
గట్లను తుంచే ఆగ్రహావేశంలో
నది మౌనం ధ్వంసమవుతోంది.
చీడపట్టిన చెట్లమీంచి
నేలపై దుమికిన దెయ్యంలాగా తెరచాపనాధారంగా చేసుకున్న నావలాగా
నది వంతెనను దాటింది.
నది ఇప్పుడు -
పాలపిట్టల పాటలు వింటోంది.
నది ఇప్పుడు-
శిరీష పుష్పాల వాసనతో గుబాళిస్తోంది.
నది ఇప్పుడు-
కాలమానంగా రూపాంతరించింది.
నది ఇప్పుడు-
తెగిన చేతివ్రేళ్ళ సంగీతంలా వినిపిస్తోంది.

మూలం: పి. ఉదయభాను అను: విద్యారణ్యకామ్లేకర్

మిలిటరీఇంజనీర్‌సర్వీసెస్

హైదరాబాదు వద్ద జె.సి.డి.ఏ. (ఆర్‌డి)నకు ఆఫీస్ వసతి ఏర్పాటుకై తగిన తరగతికి చెందిన ఆమోదిత కాంట్రాక్టర్లనుండి దరఖాస్తులు 27-2-90 నాటికి చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్టు)ఆర్‌ఐడి, పిక్కెట్, సికింద్రాబాదు-500003 చే కోరబడుతున్నవి. అంచనాఖరీదు రూ.24.70 లక్షలు దరావత్తు సొమ్ము రూ.30,600 /- ఇతర వివరాలకై 31-1-90 నాటి ఇండియన్ స్ట్రేట్‌జర్నల్ చూడండి.
DAVP 683(2037)89

మిలిటరీఇంజనీర్‌సర్వీసెస్

విశాఖపట్నంలోని మెటీరియల్ ఆర్గనైజేషన్ వద్ద అదనపు ఆఫీసువసతి ఏర్పాటు చేయుటకై టెండర్లు జారీ చేయుటకై తగిన తరగతిలోని ఆమోదిత కాంట్రాక్టర్లనుండి దరఖాస్తులు 13-2-90 నాటికి కమాండర్ వర్క్స్ ఇంజనీర్స్, రైల్వేస్టేషన్‌రోడ్, విశాఖపట్నం-530004 చే కోరబడుతున్నవి. అంచనాఖరీదు రూ. 26.00 లక్షలు (ఇరువది ఆరు లక్షల రూపాయలు మాత్రం) ఇతరవివరాలకై 7-2-90 నాటి ఇండియన్ స్ట్రేట్ జర్నల్ చూడండి. DAVP 683(2030)89.

ఆప్రకటనవల్ల ఫలితంలేదు

లండన్, ఫిబ్రవరి 4:

దక్షిణాఫ్రికా అధ్యక్షుడు జాత్యహంకార విధానంలో ప్రకటించిన మార్పులు దక్షిణాఫ్రికా క్రీడాకారులు ఒలంపిక్స్ అంతర్జాతీయ ఆటలలో పాల్గొనే అవకాశాలకు వర్తించవని జాతి వివక్ష వ్యతిరేక నాయకుడు శామ్ రామస్వామి స్పష్టం చేశారు.

"మాకు సంబంధించినంతవరకు విధానాలలో ఎలాంటి మార్పులేద"ని జాత్యహంకార వ్యతిరేక ఒలంపిక్ కమిటీ ప్రధానాధికారి అయిన శ్రీ ఎం. శామ్ రామస్వామి నిన్న తెలిపారు. కాని యీ ప్రకటనలు ఎలా అమలులోకి వస్తాయో చూస్తున్నామని జాతివివక్ష నిర్మూలన మా లక్ష్యమని ఆయన అన్నారు. నుండేలా విడుదల ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌ను గుర్తిస్తూ అధ్యక్షుడు క్లార్క్ చేసిన ప్రకటనపై అప్పుడే వ్యాఖ్యానించజాలమని ఆయన అన్నారు. అయితే వర్ణవివక్షత నిర్మూలనకు ఏ చర్య తీసుకున్నా అది మంచిదేనని ఆయన అన్నారు.

దక్షిణ ఆఫ్రికా క్రీడాకారులను 1964లో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఆటలనుండి తొలగించగా 1970లో దక్షిణ ఆఫ్రికా ఒలింపిక్ కమిటీ నిషేధించింది.

మహిళలకు మొండిచెయ్యి

పాండిచ్చేరి, ఫిబ్రవరి 4.

పెద్ద రాజకీయ పార్టీలేవీ కూడ ఫిబ్రవరి 27 న జరగబోయే పాండిచ్చేరి అసెంబ్లీ ఎన్నికలలో మహిళలకు ఒక్కసీటును కూడ కేటాయించలేదు. ఎన్నో రాజకీయ పార్టీలు యువతీ యువకులకు ప్రాధాన్యమిస్తామని వాగ్దానాలు చేసినప్పటికీ వన్నియార్ సంఘంలో ఒక భాగమైన "పట్టాలి మక్కల్ కాచి" మాత్రమే మహిళలకు ఒక సీటును కేటాయించింది.

ఆరోగ్య మంత్రి పి, కన్నన్ (కాంగ్రెస్ (ఐ)), డా. ఆనందవేలు (డి.ఎమ్.కె.) కు పోటీగా శ్రీమతి అలమేలమ్మను యీ పార్టీ నిలబెట్టింది.

ముగ్గురు మహిళలు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో యానాం నుండి పోటీ చేసిన స్వర్గీయ స్పీకర్ శ్రీ కాపు చెట్టి కోడలైన శ్రీమతి సూర్యలక్ష్మి ముఖ్యులు.

కాంగ్రెస్ (ఐ) లో 10 మంది, డి.ఎమ్.కె. లో 8 మంది మహిళలు దరఖాస్తులు దాఖలు చేశారు. ఎ.ఐ.డి.ఎమ్.కె. లో కూడా మహిళలు టికెట్‌కోసం దరఖాస్తు చేసినా వాటిని పార్టీ పరిశీలించలేదు.

మన్యంకొండలో బ్రహ్మోత్సవాలు

మహబూబునగర్, ఫిబ్రవరి 4:

మహబూబునగర్ జిల్లా మన్యంకొండలోని శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో ఫిబ్రవరి 4నుండి 11వ తేది వరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుపుతున్నట్లు ఫిబ్రవరి 9న రథోత్సవం జరుగుతుందని, ఈ బ్రహ్మోత్సవాలకు అనేక ప్రాంతాలనుండి ప్రత్యేకబస్‌లు నడుపుతున్నట్లు లక్షలాది మంది భక్తులు పాల్గొనే బ్రహ్మోత్సవాలలో భక్తులకు అన్నిరకాల ఏర్పాట్లు చేసినట్లు కార్యనిర్వహణాధికారి శ్రీ మాచర్లనర్సింహులు ఒక ప్రకటనలో తెలియచేసారు.

కాకోర్కర్ మృతి

పనాజి, ఫిబ్రవరి 4:

గోవాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ దినకర్ కృష్ణారావు కాకోర్కర్ కథోరాలోని ఆయన స్వగృహంలో గురువారం నాడు మరణించారు. ఆయనకు 68 సంవత్సరాలు.

గోవా విమోచనోద్యమంలో పాల్గొన్నందుకు గాను పోర్చుగీస్ ప్రభుత్వకాలంలో 5 సంవత్సరాల పాటు జైలు జీవితాన్ని అనుభవించారు.

1961 లో గోవా విముక్తి అనంతరం భారత ప్రభుత్వం ఆయనను సత్కరించింది.

సంబంధంలేనివారిని నియమించవద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 4:

ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌ల సంఘం, ఆంధ్రప్రదేశ్ కళాశాల టీచర్ల సమాఖ్య, ప్రభుత్వ కళాశాల టీచర్ల సంఘం, ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ టీచర్ల సంఘాలు ఈనెల 1న సమావేశమై ఉన్నత విద్యాశాఖలోని పరిస్థితిని చర్చించి ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించాయి. తీర్మానం ప్రతిని ముఖ్యమంత్రికి, విద్యామంత్రికి పంపాయి. ఉన్నత విద్యా డైరెక్టర్ పదవికి నియమింపబడేవ్యక్తి ఉన్నతవిద్యాశాఖకు సంబంధించినవాడై, సీనియరై ఉండాలని కోరారు. అలాటివ్యక్తి అయితేనే కళాశాల నిర్వహణ సమర్థవంతంగా ఉంటుందని, అధ్యా, కామర్స్, సైన్స్ విద్యార్థులకు సంబంధించిన సమస్యలను తేలికగా పరిష్కరించగలుగుతారని వారు భావించారు. అలాంటి అనుభవజ్ఞులైన వారు విద్యారంగంలో అధికారస్థానంలో ఉన్నట్లయితే ఎన్నో సమస్యలను తేలికగా పరిష్కరించవచ్చని భావించారు.

సెక్యూరిటీప్రింటింగ్ ప్రెస్
హైదరాబాదు.
నం.SPP/AII/347/89-90/
Profile cutters
తేది. 3-1-1990

100 నం.లు రోటరీ ప్రోఫైల్ కట్టర్స్(Rotary Profile Cuters)ను తయారు చేసి సరఫరా చేయుటకై సీలు వేసిన కొటేషన్లు కోరబడుతున్నవి.

పూర్తి వివరములు స్పెసిఫికేషన్లు, షరతులు మరియు నిబంధనలు కలిగిన టెండరు ఫారమును ఈ కార్యాలయం నుండి రు. 100/(తిరిగి యివ్వబడదు) లను నగదు లేదా అక్కౌంట్సు ఆఫీసర్, సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాదు వారి పేర్ల తీసిన డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించి ఇది పొందవచ్చును.

టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది మరియు టెండర్లు తెరుచుటకు తేది 23-2-1990.
DAVP 531(338)89.

నోటీసు

ఎం.ఏ.సి.టి.కం.అడిషనల్ చీఫ్ జడ్జి వారి కోర్టునందు; సిటీ సివిల్‌కోర్టు, సికింద్రాబాద్

I.A.No. 2007 of 1988
in
O.P.S.R.No.2770 of 1987

Between షేక్‌వహీద్ - క్లెయిమ్‌దారు, మరియు సయ్యద్ సమీయుద్దీన్ మరియు 2 ఇతరులు ప్రతివాదులు

To (1) మహ్మద్ అహ్మద్‌పాషా s/o అంకాష్; నివాసం: ఖార్కానా స్ట్రీట్, కరీంనగర్, (2) సయ్యద్ సమీయుద్దీన్ s/o సయ్యద్ సర్మూద్దీన్, వయస్సు 32 ఏండ్లు, వృత్తి: వ్యాపారం, పైయిరువురు 6-1-27, ఖార్కానాస్ట్రీట్, కరీంనగర్ నివాసులు.

మీ పోజరు నిమిత్తం పై I.A. 21-2-90 నాటికి వాయిదా వేయబడిందని తెలుసుకోవలెను. పైన చెప్పిన తేదీన రకు ఉ.10.30 గంటలకు పై కోర్టు నందు హాజరుకావలసిందిగా దీనిద్వారా కోరడమైనది. హాజరుకాని పక్షంలో మీ పక్షంలో విషయం విచారించి, ఆ ప్రకారం నిర్ణయం గైకొనబడును.

(కోర్టువారి ఉత్తర్వుతో)
ఎం.సుధాకరరెడ్డి,
క్లెయిమ్‌దారు తరపున న్యాయవాది
హౌస్.నం.3-4-376 /15, లింగంపల్లి, హైదరాబాద్.

సమగ్రతా మండలికి కొత్తరూపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: : ప్రధాని శ్రీ వి.పి. సింగ్ అధ్యక్షతన గల జాతీయ సమగ్రతా మండలిని శనివారం పునర్ వ్యవస్థీకరించారు. ఈ మండలిలో ఆరుగురు కేంద్రమంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన వివిధ జాతీయ, ప్రాంతీయ నాయకులకు కూడా సభ్యత్వం కల్పించారు.

వివిధ రంగాల్లో ప్రముఖ వ్యక్తులకు, వర్తక, కార్మిక, పత్రికా రంగాలకు సంబంధించిన వారికి, మహిళలకు ఈ మండలిలో ప్రాతినిధ్యం కల్పించినట్లు ఇక్కడ విడుదలైన అధికార ప్రకటన తెలియజేసింది.

జాతీయ సమస్యల పరిష్కారానికి అవసరమైన పొరవ తీసుకునేందుకు, కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు జాతీయ సమగ్రతకు సంబంధించి వివిధ అంశాలను సమీక్షించేందుకు ఈ మండలికి ఒక వేదికగా పనిచేస్తుంది.

ప్రధాన మంత్రి అధ్యక్షతన గల ఈ మండలిలో ఉప ప్రధాని, దేశ వ్యవహారాల శాఖామంత్రి, ఆర్థిక మంత్రి, మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి, సమాచార, ప్రసారాల శాఖా మంత్రి కేంద్ర మంత్రి మండలి తరపున ప్రాతినిధ్యం వహిస్తారు.

కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ, బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వానీ, సి.పి.ఎం. నాయకుడు శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్, సి.పి.ఐ. నాయకుడు శ్రీ పి.పి.వి. రాజేశ్వరరావు, ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. ప్రధాన కార్యదర్శి కుమారి జయలలిత, అస్సాం గణపరిషత్ పార్టీ తరపున శ్రీ ప్రఫుల్లకుమార్ మహంతా, డి.ఎం.కె. పార్టీ తరపున శ్రీ ఎం. కరుణానిధి, నేషనల్ కాన్ఫరెన్స్ తరపున శ్రీ ఫరూఖ్ అబ్దుల్లా, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు, అకాలీదళ్ మాన్ వర్గం అధ్యక్షుడు శ్రీ సిమరాంజిత్ సింగ్ మాన్, శివసేన నాయకుడు శ్రీ బాల్‌ఠాకరేలకు కూడా ఈ మండలిలో సభ్యత్వం ఉంటుంది.

కాగా కాంగ్రెస్ వృద్ధ నాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠి, జనతాదళ్ సీనియర్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్, విదేశాంగ శాఖ మాజీ మంత్రి శ్రీ వి.పి. సింగ్, శ్రీ సి.పి. నరసింహారావు, శ్రీ ఎన్.డి. తివారి, సయ్యద్ మీర్ కాసిం, శ్రీ పి. ఎస్. పాక్టర్, శ్రీ

(మిగతా 2వ పేజీలో)

గిరిజనుల అభివృద్ధికి బృహత్తర పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: గిరిజనులను అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం త్వరలో ఒక బృహత్తర ప్రణాళికను రూపొందించే ప్రయత్నంలో ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి స్పష్టం చేశారు.

రాష్ట్ర బంజారా సమ్మేళన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శనివారం రాత్రి ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటూ గిరిజనులు అభివృద్ధి చెందినప్పుడే దేశం, రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రముఖ నక్సలైట్ నాయకులు శ్రీ కొండపల్లి సీతారామయ్య అనుమతిస్తే తమ ప్రభుత్వం అతనికి పూర్తి వైద్య సహాయం కల్పించి ఆయన కోరిన చోటికి పంపిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. నక్సలైట్లలో మార్పు రావడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, గ్రామీణ ప్రాంతాలలో అమాయక గిరిజన ప్రజలను, ప్రభుత్వ అధికారులను కిడ్నాప్ చేయడం హేయనీయమని ముఖ్యమంత్రి అన్నారు. గిరిజనులు నక్సలైట్లను సక్రమైన మార్గంన నడిపించడానికి కృషి చేయాలని, వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయసహకారాలు అందించగలదని ఆయన చెప్పారు.

ప్రముఖ విప్లవ నాయకుడు శ్రీ గద్దర్ ఈ నెల 20న బైటకు వస్తున్నట్లు ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాలలో పాఠశాలలు నామమాత్రంగా ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు.

ఇటీవల రాష్ట్రంలో జరిగిన బడాయిగడ్డ వంటి సంఘటనలు ఏర్పి అబద్ధమని ఆయన అన్నారు.

ప్రతిపక్ష నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం ఈ సంఘటనపై శేవిపోని విమర్శలు చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు.

తమ పాలనలో ఏవైనా లోపాలుంటే ప్రజలుగానీ, నాయకులుగానీ చూపిస్తే ఆ లోపాలను సక్కదిద్దుకునే ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు. గత మూడు రోజుల విశాఖపట్నం పర్యటనలో అక్కడి ప్రజలు తమకు ఘనంగా స్వాగతం చెప్పారని ప్రతిపక్షాలు రాజకీయ విబేధాలు విడచి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలే కాని ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు అడ్డు తగిలితే రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చేర్పుతారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

నక్సలైట్లు త్వరలో తమ హింసా వాదాన్ని విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపోతారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం గాంధీ మహాత్ముని మార్గంలో పయనిస్తుందే తప్ప అమాయక గిరిజనులపై తెలుగుదేశం ప్రభుత్వం జరిపిన పోలీసు జులుంను తాము ఉపయోగించమని ఆయన అన్నారు. గవర్నర్ పి పార్టీ వారైనా తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం కాశ్మీర్‌లో యుద్ధం తప్ప వేరే మార్గం లేదని, ఈ విషయాన్ని విశాఖపట్నంలో ఉప ప్రధాని శ్రీ దేవీలాల్ కూడా వివరించారని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ నెల 8వ 8వ పంచవర్ష ప్రణాళిక గురించి ప్రణాళికా సంఘంతో చర్చలు జరుపుతున్నట్లు ఆయన చెప్పారు. ఆ సమావేశంలో పి.సి.సి. అధ్యక్షులు శ్రీ మల్లు అనంతరాములు, పార్లమెంటు సభ్యులు శ్రీ స్వామినాయక్, మాజీ మంత్రులు శ్రీ రవీంద్రనాయక్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సంయుక్త కార్యదర్శి శ్రీ శశిధర్‌రెడ్డి, రాష్ట్ర యువజన సేవల క్రీడల శాఖ మంత్రి శ్రీ వి. హనుమంతరావు, ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ సుధాకర రెడ్డి తదితరులు ఈ సమావేశంలో ప్రసంగించారు.

చివరిభూములకునీరుఅందించండి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4:

నాగార్జునసాగర్ ఎడమకాలువ చివరి భూములకు చాలినంతగా నీరు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా, రైతులు, రైతుసంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో పర్యాయాలు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా ఫలితంలేదని కాలువ చివరి భూములకు చాలినంతగా నీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులు విమర్శించారు.

1982 సంవత్సరంలో అప్పట్లో ప్రభుత్వం రైతుల ఇబ్బందులకు పరిష్కారమార్గం సూచించేందుకుగాను ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ జరిపిన పర్యటనలో కాలువ చివరి భూములకు నీరు అందడంలేదని వెల్లడించారు. ఈ సమస్య పరిష్కారానికి ఎత్తిపోతల పథకాలు చేపట్టి వివిధ చోట్ల వృధా అవుతున్న నీటిని అనుబంధ పథకాల ద్వారా మళ్ళించడంవల్ల వినియోగించుకోవాలని ఇందుకు అయ్యేఖర్చులను సాగర్ ప్రాజెక్టు నిధులనుంచే భరించాలని కమిటీ తమ నివేదికలో సూచించడం జరిగింది. 1984 సంవత్సరంలో ఈ కమిటీ నివేదికకు ప్రభుత్వ ఆమోదం లభించింది.

290 కి.మీ. పొడవున్న సాగర్ ఎడమ కాలువను 21 బ్లాకులుగా విభజించారు. 21 బ్లాకుల క్రింద వున్న భూమిలో 65 వేల ఎకరాల భూమిని ఓలాండ్‌గా అప్పట్లో ప్రభుత్వం గుర్తించింది. ప్రస్తుతం ఈ ఓలాండ్ భూమి లక్షల ఎకరాలకు పెరిగి వుండవచ్చని భావిస్తున్నారు.

1986 సంవత్సరంలో ఎత్తిపోతల పథకాల ద్వారా నీరు అందించేందుకు ఎకరానికి 2500 రూపాయలు, వృధాగా పోతున్న నీటిని మళ్ళించేందుకు ఎకరానికి 1500 రూపాయలు ఖర్చు చేయాలని గతంలో ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. నీరు అందని భూములకు స్థానికంగా వనరులను బట్టి 223 పథకాలను, ప్రభుత్వ అధికారులను కాలువల వెంట తిరగడం అవసరమని అధికారులు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా సహకార కేంద్రబాంకు చైర్మన్ శ్రీ జి.రామన్నచౌదరి ప్రసంగిస్తూ రుణవసూళ్లలో అనంతపురం జిల్లా దేశంలో నాలుగవ స్థానంలో వున్నదని చెప్పారు. ఇంతవరకు జిల్లాలో 82.5 శాతం రుణాలు వసూలు చేసినట్లు శ్రీ చౌదరి తెలిపారు. జిల్లా కేంద్రబాంకుల సిబ్బంది దిన చర్యలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సహకార సంఘ కమిటీ కార్యదర్శి కొండారెడ్డి మంత్రికి విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రసహకారబాంకు సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మీనారాయణ అతిథులకు స్వాగతం పలికారు.

మత్స్యకారుల'మంచి'కి కోటిరూకలు

చీరాల, ఫిబ్రవరి 4:

బెస్తవారిని దళారులబారి నుంచి రక్షించేందుకు బెస్తవారి కుటుంబాల అభివృద్ధికి ఒక కోటిరూపాయల బహుళార్థసాధక ప్రాజెక్టును ప్రారంభిస్తున్నారు.

రాష్ట్రంలో మొదటిసారిగా ప్రకాశం జిల్లా, తీరగ్రామమైన వ్రాడేవులో అమలు జరగబోతున్న ఈ పథకానికి నెదర్లాండ్స్ సమాజికాభివృద్ధి సంస్థ "వురోడ్ ఎన్ డాడ్" ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది.

భారత స్వచ్ఛంద సంస్థ "ఎ. ఎమ్.జి. ఇంటర్‌నేషనల్" ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు.

ఈ పథకంలో భాగంగా బెస్తవారికి హౌసింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ శ్రీ పి. అబ్బన్న శుక్రవారం నాడు ప్రారంభించారు. ఇందులో ఉన్నత పాఠశాల, వరద షెల్టర్ కూడా ఉన్నాయి. ఈ పథకం రెండవదశలో వైద్య కేంద్రాన్ని మార్కెట్‌యార్డును, చేపల ఎగుమతి సదుపాయాలను వలలు, పడకల తయారీ, బాగుచేయటంలో సహకారాన్ని సహకార బాంకుల ద్వారా వడ్డీలేని రుణాలను బెస్తవారికి అందజేస్తారు.

ఎ. ఎమ్. జి. డైరెక్టర్ డేవిడ్ ఈ విషయాన్ని తెలియజేస్తూ చాలామంది వృద్ధ స్త్రీలకు నెలకు ముప్పై రుపాయల పింఛను ఇవ్వబోతున్నట్టు చెప్పారు.

సహకారమంత్రికి సహకార కేంద్రబాంక్ సిబ్బంది సన్మానం

అనంతపురం, ఫిబ్రవరి 4:

ఒకేశాఖలో పనిచేయు ఉద్యోగులను విభజించి జీతభత్యాలలోను, సర్వీసు నిబంధనలలోను తేడాలు సృష్టించడం అన్యాయమని, అటువంటి విధానం సరైనదికాదని ఆ పరిస్థితుల్లో ఉద్యోగులు సంతృప్తికరంగా పనిచేయరని విశదమగుచున్నదని సహకార, సమాచారశాఖ మంత్రి శ్రీ జె.సి.దివాకరరెడ్డి అన్నారు. జిల్లా సహకార కేంద్ర బాంకు సిబ్బంది ఇటీవల స్థానిక సంజీవరెడ్డి స్టేడియంలో పట్టుశాలువతో మంత్రిని సన్మానించారు. ఉద్యోగస్థులు కోరిన విధంగా సుందరేశన్ కమీషన్ విధానాన్ని అమలు చేసేందుకు కృషిచేస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సహకారశాఖ ఉద్యోగుల కోర్కెలను ఈనెల 10వ తేదీ విజయవాడలో జరుగనున్న సభలో చర్చించి పరిష్కరిస్తామని మంత్రి శ్రీ దివాకరరెడ్డి తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా సహకార కేంద్రబాంకు చైర్మన్ శ్రీ జి.రామన్నచౌదరి ప్రసంగిస్తూ రుణవసూళ్లలో అనంతపురం జిల్లా దేశంలో నాలుగవ స్థానంలో వున్నదని చెప్పారు. ఇంతవరకు జిల్లాలో 82.5 శాతం రుణాలు వసూలు చేసినట్లు శ్రీ చౌదరి తెలిపారు. జిల్లా కేంద్రబాంకుల సిబ్బంది దిన చర్యలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సహకార సంఘ కమిటీ కార్యదర్శి కొండారెడ్డి మంత్రికి విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రసహకారబాంకు సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మీనారాయణ అతిథులకు స్వాగతం పలికారు.

శివరాత్రికి శ్రీశైలంలో భారీఏర్పాట్లు

కర్నూలు, ఫిబ్రవరి 4:

కర్నూలు జిల్లా శ్రీశైలం పుణ్యక్షేత్రంలో జరిగే శివరాత్రి మహోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేయవలసిన భారీ బందోబస్తు తదితర విషయాలపై జిల్లా కలెక్టర్ ఒక సలహా సంఘ దింపుల సంఘం సమావేశాన్ని ఏర్పాటుచేసి విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు.

శ్రీశైలంలో కన్నుల పండువుగా జరిగే శివరాత్రి ఉత్సవాలకు ప్రయాణికుల సౌకర్యార్థం కోసం పాతాళగంగ నుండి 30 ప్రత్యేక బస్సులతోపాటు, కర్నూలు, మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాలనుండి 300 బస్సులను నడుపుతున్నారు. గట్టి పోలీసు బందోబస్తు, పాలసరఫరా కేంద్రాలు, రోగ నివారణ టీకాల క్యాంపులు, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేస్తారు. శివరాత్రి సందర్భంగా శ్రీశైలంలో జరిగే కార్యక్రమాలను ప్రత్యక్షప్రసారం చేసేందుకు ఆకాశవాణి, దూరదర్శన్ ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.

గిరిజనవిభాగానికి గౌతమ్‌జైన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ గిరిజన విభాగం అధ్యక్షునిగా సికింద్రాబాద్ చెందిన శ్రీ గౌతమ్‌జైన్‌ను నియమించారు. ఎ.ఐ.సి.సి. గిరిజన విభాగ



ఎ.ఐ.సి.సి.(ఐ) గిరిజన విభాగం అధ్యక్షుడుగా నియమింపబడిన శ్రీ గౌతమ్‌జైన్.

అధ్యక్షుడు శ్రీ బికిరాంజైన్ విడుదలచేసిన ఒక ప్రకటనలో శ్రీ గౌతమ్‌జైన్ నియామకంను పేర్కొన్నారు. శ్రీ జైన్ గతంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీలో పబ్లిసిటీ కార్యదర్శి, కార్యవర్గసభ్యునిగా కూడా పనిచేశారు.

4బాంబులు స్వాధీనం

ఆళ్లగడ్డ, ఫిబ్రవరి.

ఆళ్లగడ్డ పట్టణంలో బాంబులు పట్టుకుని తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులనుండి నాలుగు నాటుబాంబులను పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకొన్నట్లు ఆళ్లగడ్డ ఎ.ఎస్.పి. శ్రీ సురేంద్రబాబు తెలిపారు. ఓబులేశు, ఎస్.ఆర్.రెడ్డి అనే వ్యక్తుల దగ్గరనుంచి చెరి రెండు బాంబులు స్వాధీనంచేసుకుని వారిని అరెస్ట్‌చేసి ఆళ్లగడ్డ కోర్టులో హాజరుపరిచినట్లు శ్రీ బాబు తెలిపారు.

వనపర్తిలో గీతపారిశ్రామికుల ప్రదర్శన

దక్షిణ మధ్య రైల్వే
ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్:గుంతకల్ డివిజన్

టెండరు నోటీసు నం:839

తేది 23-1-90

ఈ దిగువ తెలిపిన పనులకుగాను లంప్‌సంరేటు పద్ధతిపైన సీలు వేసిన టెండర్లు క్రింది సంతకందారునిచే 8-3-90 నాడు మ.3-00 గం.లకు కోరబడుచున్నవి.

Sl No	Description of work	Approximate Value Rs.	Earnest Money Deposit. Rs.	Completion period.
1)	Gudur-Renigunta/ BG Section Collection and stacking of 50 mm gauge hard broken stone ballast from KM.28/4-34/16 between Nidigallu and Venkatagiri Stations and also dumping of ballast mto the track (6328 cum.)	9,48,000/-	19,000/-	6(Six) month
2)	Nandalur-Gooty Section /BG Strengthening [illegible] formation between KM. 254/9-257/2 between Kanamolo palle and cuddapah stations involving (i) Deep screening and dumping of ballast (ii) Sand blanketting 150 mm. thick and (iii) Providing NETLON matting CE 131.	13,02 000/-	20,000/-	2(Two) n onths
3)	Guntakal Division - Cuddapah sub Division 'C' clall level crossings - Improvements to Road surface.	1,87,000/-	4,700/-	4(Four) months
4)	Gooty-NandalurSec/ BG - Collection and Stacking of 50 mm. gauge HBS ballast from 254/9 to 257/2 (Up line) bet. Kano molopalle and Cuddapah Stations. (items Four only)	2,73,000/-	5,900/-	2(Two) months excluding monsoon period.

టెండరుపారములు క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీత పారములందే ఉండవలెను. వాటి ఖరీదు పారం ఒక్కింటికి రూ. 31-85 (రూపాయలు ముప్పయిఒకటి మరియు ఎనభై పైసలు మాత్రమే) డివిజనల్ క్యాషియర్(పే) దక్షిణ మధ్య రైల్వేకి చెందిన ఏ స్టేషన్ మాస్టర్‌కైనా చెల్లించి ఆ మీదట పొందిన రసీదును టెండరు పారం సరఫరాకై పంపు అధ్యక్షునను జతచేయవలెను. ఒక వేళ ప్రతి టెండరు పారం రిజిస్టరు పోస్టు ద్వారా రిజిస్ట్రేషన్ చార్జీల క్రింద అదనంగా రు. 10/- (రూపాయలు పది మాత్రమే) చెల్లించవలసియుండును. ఏ పరిస్థితులలోను టెండరు పారం ఖరీదు తిరిగి యివ్వబడదు. టెండరు పారములు 7-3-90 నాడు 12-00 గం.ల తర్వాత జారీచేయబడవు. ధరావత్తు సొమ్ము జమచేయుటకు 7-3-90 మ. 3-00 గం.లకు ఆఖరుతేది ధరావత్తు సొమ్ము జతచేయని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును. టెండర్లు క్రింది సంతకందారుని కార్యాలయంనందు 8-3-90నాడు మ. 3-30 గం.లకు తెరవబడును. టెండర్లు తెరుచు సమయంలో ఎవరైనా, టెండరుదార్లు హాజరుకాగోరిన పక్షంలో హాజరుకావచ్చును.

గమనిక: 1) (4) మరియు 1.9 స్పెసిఫికేషన్ల నిబంధనలకు లోబడి రాతికంకర నమూనాలు జతచేయని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.

2)టెండర్లు తెరుచు తేది మరియు సమయం నిర్ధారించబడిన తరువాత ఏ రాతికంకర నమూనాలు కూడా అంగీకరించబడవని టెండరుదార్లు గమనించవలెను.

3) గమనిక (1) క్రింద నమూనాను విడివిడిగా దాఖలుచేయవలెనని టెండరుదార్లు గమనించవలెను. ఇంతకు మునుపటి సందర్భాలు/టెండర్లు అగ్రిమెంట్ల నమూనాల వివరాలు అంగీకరించబడవు.

4)నమూనాలు రాతికంకర శ్రేణిని నిర్ణయించుటకే గాని స్పెసిఫికేషన్లలో నివ్వబడిన సైజుల కొరకు కాదని టెండరుదార్లు గమనించవలెను.

5) సాధారణంగా నమూనా సంబంధిత క్వారీ యొక్క రాతిని కలిగియుండవలెను. ఒక వేళ ఒకే ఒక శ్రేణిరాతి కంటే ఎక్కువ ఉన్నచో అయా రాతి కంకరల వివిధ సైజుల నమూనాలను ఒకే సీసాలకాకుండా విడివిడిగా

పరిష్కరణ పరిష్కారం కాదు

ఆక్లాండ్, ఫిబ్రవరి 4: సియోల్ ఒలింపిక్స్ బెన్‌జాన్సన్ ఉదంతం తరువాత అటలపై అంతటి ప్రభావాన్ని కలిగించింది ఇటీవల కామన్‌వెల్త్ క్రీడల్లో ముగ్గురు వెయిట్ లిఫ్టర్లు మాదకద్రవ్యాలు వాడినట్లు దుర్జయిన సంఘటన. అయితే వెయిట్ లిఫ్టర్లే ఎక్కువ సంఖ్యలో మాదకద్రవ్యాలు వాడటానికి కారణం, వెయిట్ లిఫ్టర్లు తమ సామర్థ్యాన్ని నిలబెట్టుకునే కాలపరిమితి తక్కువ వుండటమేనని డాక్టర్ థామస్ అజాన్ అన్నారు. అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా వున్న అజాన్ మాట్లాడుతూ, కేవలం నాలుగైదేళ్ల మూత్రాలు బాగా అడగలిగే వెయిట్ లిఫ్టర్లపై తమ దేశానికి ఖ్యాతి సంపాదించి పెట్టాలనే వత్తిడి ఎక్కువగా ఉంటుందని, ఇది చెడుపనులకు పాల్పడేందుకు దోహదం చేస్తుందని అన్నారు.

క్రీడాసమాఖ్యలు సమిష్టికృషిచెయ్యాలి

అయితే రానురాను ఎక్కువవుతున్న ఈ మాదకద్రవ్యాల వీడపురుగును వదిలించుకోవటానికి ప్రపంచ క్రీడాసమాఖ్యలు కలిసి కృషి చెయ్యాలని అన్నారు. అంతేగాని వెయిట్ లిఫ్టర్లను అంతర్జాతీయ పోటీలనుంచి బహిష్కరించటం పరిష్కారంకాదని అజాన్ అన్నారు.

డ్రగ్ పరీక్షలను జరపటానికి అడుగుకు పరిశోధనాశాలలను ఏర్పాటు చేసి క్రీడాకారులకు ఈ విషయంపై సమగ్ర సమాచారాన్ని అందజేయాలని అజాన్ చెప్పారు.

మత్తు పదార్థాలవాడకం ద్వారా వెయిట్ లిఫ్టింగ్ క్రీడ సంక్షోభంలో పడినా, ఆ క్రీడను అంతర్జాతీయ పోటీ రంగాన్నుంచి నిషేధించడం సరియైనదికాదని భావిస్తున్నారు.

పవర్స్ వెయిట్ లిఫ్టర్లు గారెత్ హైన్స్, రికీ వాట్లిన్, భారతదేశానికి చెందిన సుప్రతీకుమార్ పాల్‌లు మాదకద్రవ్యాలను వాటినందుకు వారి పతకాలను రద్దుచేసిన సంగతి తెలిసిందే.

వెయిట్ లిఫ్టింగ్ క్రీడలో ఈ మత్తు పదార్థాల వాడకం తగ్గకపోతే దానిని ఒలింపిక్స్ నుంచి బహిష్కరించాలని కెనాడాకు చెందిన అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ రిచర్డ్ పౌండ్ పిలుపునిచ్చారు.

మెట్టపంటసాగుకు వర్షపునీటి నిలువ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: పెరుగుతున్న జనాభాకు సరిపడేందుకు 237 మిలియన్ల ఆహారం ఉత్పత్తి చేయవలసి ఉండగా, సాగుకు అనువైన భూములు లేకపోవడంతో ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోయిందని ఇటీవల మొలు నాబాద్‌లో జరిగిన రైతుసదస్సు అందోళన వ్యక్తం చేసింది. రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి ఆధ్వర్యంలో "మెట్ట సేద్యం: భూసారపరిక్షణ, తేమ సద్వినియోగం"పై జరిగిన ఈ సదస్సులో 250 మంది రైతులు, 25మంది వివిధ సంస్థలకు చెందిన శాస్త్రజ్ఞులు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

మెట్టసాగులో ఆధునికపద్ధతులను అవలంభించవలసిన అవసరం ఎంతైనా ఉందని, సాగుభూములో 70 నుండి 75 శాతం వర్షాధారంపై నుండే పంటలు ఉండడంవల్ల తేమను సద్వినియోగం చేసుకోవాలని సాంకేతిక మండలి కార్యదర్శి డాక్టర్ చౌదరి అన్నారు. ఆయన సదస్సులో ప్రసంగిస్తూ ప్రతియేటా అరు వందల కోట్ల టన్నుల సారవంతమైన మట్టి సముద్రంలోకి, జలాశయాల్లోకి, నదుల్లోకి చేరుకుంటుందని వివరించారు. వర్షపునీటిని ఎక్కడికక్కడ సాధ్యమైనంత ఇంకిపోయే విధంగా చూడడం ద్వారా తేమను కాపాడుకోవచ్చని డాక్టర్ చౌదరి తెలిపారు.

మెట్టసంబలనుండి అధిక దిగుబడి సాధించేందుకు అవలంభించవలసిన శాస్త్రీయపద్ధతులను ఆయన రైతులకు వివరించారు. మెట్టసేద్యంలో భూసార పరిక్షణ, తేమ సద్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంకు చెందిన డాక్టర్ పద్మరాజు, ఇక్రిశాట్‌కు చెందిన డాక్టర్ రామకృష్ణ, మహేశ్వరం ప్రాజెక్ట్ అధికారి శ్రీ లక్ష్మీనారాయణలు ప్రసంగించారు. ఇంకా ఈ సదస్సులో కొన్న పరిశోధనాసంస్థకు చెందిన డాక్టర్ విల్సన్, వ్యవసాయవిశ్వవిద్యాలయంకు చెందిన డాక్టర్ మహబూబ్ అలి, డాక్టర్ బాలకృష్ణారెడ్డి తదితరులు ప్రసంగించారు.

"నిషేధించిన మందులను అమ్మకండి"

బెంగుళూరు, ఫిబ్రవరి 4: ఇటీవల జరిగిన మూడవ అఖిల భారత కెమిస్టు, డ్రగ్గిస్టు సమావేశాన్ని కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ ఎస్.ఎస్.సుబ్రహ్మణ్యం ప్రారంభిస్తూ గత ప్రభుత్వం తయారుచేసిన 1986 డ్రగ్ పాలసీని పునరవలోకించగలమని తెలిపారు. పోతికమిషన్ ప్రతిపాదనలను మందుల పరిశ్రమతో సంబంధం వున్న ప్రతివారితోను సంప్రదించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. లైసెన్సులేని వారి వద్దనుండి మందులు కొనవద్దని, మందుల నాణ్యత విషయంతో ఉత్పత్తిదారులతో రాజీపడవద్దని సలహా ఇచ్చారు. మందులు అమ్మటం వ్యాపార దృష్టితో కాకుండా మానవతాదృష్టితో చేయాలని కోరారు.

కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ శీలమణి రౌతమ్ పరిక్షించిన మందులను అమ్మవద్దని వ్యాపారస్థులను హెచ్చరించారు.

కర్ణాటక రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ శాఖ మంత్రి శ్రీ మతిమనోరమ మాధ్యరాత్ మాట్లాడుతూ ప్రభుత్వ పరిధిలో వున్న మందుల అమ్మకందారుల సమస్యలను పరిశీలిస్తామని తెలిపారు.

ఇంకా ఈ సమావేశంలో సంస్థ అధ్యక్షులు శ్రీ పి.ఎస్.కుణి, ప్రధాన కార్యదర్శి శ్రీ కిషోర్‌షా, రాష్ట్ర డ్రగ్స్ కంట్రోలర్ శ్రీ యు.డి.దేశాయ్ మాట్లాడారు.

డి.ఏ.బకాయిలమంజూరుకు ఆప్కోసిబ్బంది హర్షం

హైదరాబాద్, ఫిబ్రవరి 4: ఆప్కో సిబ్బందికి గత ఏడాది ఆగస్టు నుంచి డిసెంబరు 1 వరకు రావలసిన డి.ఏ. బకాయిల మొత్తం రు. 15 లక్షల 47 వేల మంజూరు చేసినందుకు ఆప్కో పాలకవర్గానికి ఎం.డి. శ్రీమతి లక్ష్మీపార్థసారథి భాస్కర్‌కు సిబ్బంది యూనియన్ తమ కృతజ్ఞత తెలిపింది. సిబ్బంది సమస్యలు సానుభూతితో పరిశీలించాలని కార్యదర్శి శ్రీ రాజ్‌కుమార్ కోరారు.

నరేష్, విజయరేఖ, డి.వి.ఎస్.రాజు

"నా పెళ్ళాం నాయిష్టం" షూటింగ్ ప్రారంభం

నరేష్ నటి నాయిక విజయరేఖ హీరో హీరోయిన్‌లుగా అశ్వనీ ఆర్ట్ క్రియేషన్స్ అందిస్తున్న చిత్రం "నా పెళ్ళాం నాయిష్టం" షూటింగ్ జనవరి 31వ తేదీ ఉదయం 9గం.45 ని.లకు ఏ.వి.ఎం. స్టూడియో 9వ ఫ్లోర్ నగర ప్రారంభమయింది.

"మిస్టర్ సుబ్బారావ్ ఐ లవ్ యూ" అంటూ నూతన నాయిక విజయరేఖ నరేష్‌తో అనడాన్ని ముహూర్తం షాట్‌గా చిత్రీకరించారు. ఈ ముహూర్తం షాట్‌కి ఎన్.ఎఫ్. డి.సి. వైర్మన్ శ్రీ డి. వి. ఎస్. రాజు తొలి క్లాప్ యివ్వగా, పారిశ్రామికవేత్త శ్రీ వెంకటేశ్వర యాదవ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

మూడు షెడ్యూల్స్‌లో షూటింగ్ జరుపుకునే ఈ చిత్రం షూటింగ్ తొలి షెడ్యూల్ ఫిబ్రవరి 7 వరకు జరుగుతుంది.

గిరిబాబు, ప్రసాద్‌బాబు, నాళ్ళపల్లి, కె.కె. శర్మ, దమ్, బ్రహ్మానందం, గొకిన రామారావు, విజయలలిత, శ్రీలక్ష్మి, రత్న, అమృత, శైలజ, కె. లలిత, రామలక్ష్మి ఈ చిత్రంలో మెరిసిన తారాగణం.

రాజ్-కోటి, వేటూరి, మిక్కిలినేని జగదీష్‌బాబు, సౌజన్య, కె. రామలింగేశ్వరరావు, అనిల్ మల్నాడ్, శవశంకర్, ప్రమీల, విజయ్, కిషోర్, రవిబాబు, ఎన్. స్వామి, రామమూరి, బాబు, రాజాకొండిన్య ఈ చిత్ర సాంకేతికవర్గం.

ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఇ. ఎన్. రామచంద్రరావు, సమర్పణ: జి. రామబ్రహ్మం, రనన - నిర్మాత - దర్శకత్వం: గెద్దాడ ఆనందబాబు.

- కె. ఉమామహేశ్వరరావు

సినిమా

'చెవిలో పువ్వు' లో ఓ దృశ్యం

ఫిబ్రవరి 23న

"చెవిలో పువ్వు"

రాజేంద్రప్రసాద్ హీరోగా నవ దర్శకుడు ఇ.వి.వి. సత్యనారాయణ దర్శకత్వంలో యువనిర్మాత కె. అశోక్‌కుమార్ శ్రీ ఉషా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మిస్తున్న "చెవిలో పువ్వు" టాకీ పార్ట్ పూర్తి అయ్యింది. ఫిబ్రవరి 15 వరకు జరిగే పాటల చిత్రీకరణతో షూటింగ్ పూర్తవుతుంది. పూర్తిగా గుంటూరు పరిసర ప్రాంతాలలో షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 10 నుండి రీ రికార్డింగ్ జరిపి ఫిబ్రవరి 23నే విడుదల చెయ్యడానికి ప్లాన్ చేసినట్లు నిర్మాత కె. అశోక్‌కుమార్ చెప్పారు.

రాజేంద్రప్రసాద్, సీత, కోట శ్రీనివాస్, సుధ, శ్రీలక్ష్మి, రాజ్యలక్ష్మి, శుభలేఖ సుధాకర్, మల్లికార్జునరావు, చక్రవర్తి (సంగీత దర్శకుడు), డి.వి. నరసరాజు (రచయిత), తనికెళ్ల భరణి, సాక్షి రంగారావు, తాతాజీ, థమ్, చిట్టిబాబు, సత్తిబాబు, చిదంబరం, చిడతల అప్పారావు, ఆలీ, పొట్టిప్రసాద్, కల్పనారాయ్, కోకిల, హేమ, డబ్బింగ్ జానకి నటించిన ఈ చిత్రానికి తనికెళ్ల భరణి, చక్రవర్తి, ప్రతాప్, రంగి, కృష్ణారెడ్డి, తార, గిరి, పి. నాగేశ్వరరావు, ఎం. పార్థసారథి, రామారావు, గట్రెడ్డి ప్రసాద్ సాంకేతిక వర్గం.

నిర్మాత : కె. అశోక్‌కుమార్
కథ, స్క్రీన్‌ప్లే-దర్శకత్వం : ఇ.వి.వి. సత్యనారాయణ.

-బి.ఎ. రాజు



అద్దంకిలో నకిలీనోట్ల బెడద

అద్దంకి, ఫిబ్రవరి 4: : అద్దంకి పరిసర ప్రాంతాలలో నకిలి 10 రూపాయల నోట్లు భారీగా చెలామణి అవుతున్నట్లు తెలుస్తుంది. ఇటీవల టంగుటూరు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నకిలీ పదిరూపాయల నోట్లను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వ్రస్తుతం అద్దంకి చుట్టు ప్రక్కల గ్రామాలలో వున్న నకిలీ పదిరూపాయల నోట్లు మామూలు కరెన్సీ నోటు సైజులో వుండటమే కాకుండా కరెన్సీ నోటుకు వున్నట్టుగా మధ్య భాగంలో సెక్యురిటీ త్రెడ్ కళ్లకుండి నోటు తెలుపు భాగంలో మూడు తలకాయల సింహం బొమ్మ కూడా కళ్లవున్నది నోటు కాగితం మాత్రం పలుచగా వుంటుంది ఇటీవల అద్దంకి గ్రామానికి చెందిన కొండయ్య అనే వ్యక్తి యిచ్చిన సమాచారం ప్రకారం చెరువు కొమ్ము పాలెం గ్రామానికి చెందిన ఎం. నాగేశ్వరరావును వెంకటనారాయణను అద్దంకి పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. వెంకటనారాయణ ఇంటిలో నకిలీరూపాయలు నోటు సైజులో వుండే తెల్ల కాగితాలు కట్టలను అద్దంకి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే యీ దొంగనోట్ల మూలా ఎన్నుంచి పాలకేంద్రాలు మరియు బారీలు వుండే ప్రాంతాలలో మార్చుతున్నట్లు తెలుస్తుంది. వీరు జాతీయ బ్యాంకులలో మార్చకుండా అంగడివీధి స్త్రీలు, పల్లె ప్రాంతాలలో చలామణి చేస్తున్నారు.

ఎ.బి.వి.పి. దాడులను ఖండించండి

విజయవాడ, ఫిబ్రవరి 4: అమాయక ముస్లింలపై ఎ.బి.వి.పి, బి.జె.పి. గూండాల దాడులు రోజురోజుకు పెరిగి పోతున్నాయని సి.పి.ఐ. (ఎం.ఎల్.) పీపుల్స్‌వార్ గ్రూప్ నాయకులు శ్రీ ప్రభాకరన్ ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఒక హిందువుల అమ్మాయి ఒక ముస్లింల అబ్బాయిని ఒకరినొకరు ప్రేమించుకుంటే ఎ.బి.వి.పి. గుండాలు వారిపై దాడులు నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. తమ సమస్యల సాధనకోసం పోరాటం చేస్తున్న కార్మికులపై స్థానిక సి.ఐ. అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఆరోపిస్తూ, తమ చర్యలను మార్చుకోని పక్షంలో ప్రజాకోర్టులో శిక్షించాల్సి వస్తుందని శ్రీ ప్రభాకర్ హెచ్చరించారు.

జాతీయస్థాయిలో విజయం సాధించిన అథ్లెటిక్ క్రీడాపిజేతలకు బహుమతులు అందచేసిన సభలో కర్నూలు స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు శ్రీ టి.జి.వెంకటేశ్.

స్థానిక సంస్థలకు అధికారాలు, ఆదాయం: చెన్నా యోచన

విశాఖపట్నం, ఫిబ్రవరి 4: (నవవార్త): స్థానిక సంస్థలకు 35 శాతం ఆదాయాన్ని కేటాయించి, వాటికి అధికారాలను తిరిగి కల్పించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రకటించారు.

విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ ఈనెల 1వ రాత్రి ఏర్పాటుచేసిన సన్మాన సభలో ముఖ్యమంత్రి పైవిధంగా ప్రకటించారు.

తొలుత సన్మానపత్రం సమర్పించిన మేయర్ శ్రీ సుబ్బారావు ప్రభుత్వానికి కార్పోరేషన్‌కు ఎలాంటి వివాదం, లేక ప్రభుత్వం వద్ద బాకీ విషయం ప్రస్తావించనందుకు మేయర్ వివాదానికి తలవడ లేదని, వారి మర్యాదను పెల్లడిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నిజానికి ప్రభుత్వం, మున్సిపాలిటీల మధ్య వివాదాలు వుంటూనే వుంటాయని, ఈ కార్పోరేషన్‌కు ప్రభుత్వం 18 కోట్లు బాకీ వుందని తనకు తెలుసునని శ్రీ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల అధికారాలను గత ప్రభుత్వం పాక్షగతం చేసుకుందని, తామైతే స్థానిక సంస్థల అధికారాలను వాటికి తిరిగి కల్పించాలని చూస్తున్నామని అన్నారు. విశాఖ మున్సిపాలిటీని కార్పోరేషన్‌గా గతంలో తాను ముఖ్యమంత్రిగా వుండగా ప్రకటించానని డా. చెన్నారెడ్డి అన్నారు. గత ప్రభుత్వానికి మున్సిపాలిటీపై విశ్వాసం లేనట్లుందని, వాటి అధికారాలన్ని ఆ ప్రభుత్వం హరించి వేసిందన్నారు. మున్సిపాలిటీ అధికారాలు మున్సిపాలిటీలకు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రం చిక్కుల్లో వుందని అయితే ఆ చిక్కులు గూర్చి మాట్లాడుతూపోతే ప్రయోజనం వుండదన్నారు. పార్టీలకు, రాగద్వేషాలకు అతీతంగా పనిచేస్తానని ముఖ్యమంత్రి అన్నారు.

విశాఖనగర మున్సిపల్ కార్పోరేషన్‌ను ఉద్దేశిస్తూ మీకున్న అధికారాలను మీకు ఇస్తానన్నారు. తెలుగు దేశం ప్రభుత్వ బాకీలను గూర్చి మాట్లాడుతూ, గత ప్రభుత్వం అనేక సంస్థలకు, శాఖలకు బాకీలు పెట్టింది. ఆ ప్రభుత్వం బాకీలు పెట్టిందని, ఖజానా ఖాళీగా వుందని ఎగవేయడం క్రొత్త ప్రభుత్వానికి బాధ్యతకాదు. బాకీలు తీరుస్తామని శ్రీ రెడ్డి హామీ ఇచ్చారు. అవి ఒకేసారి కాకపోతే వాయిదాలపై నైనా తీరుస్తామన్నారు. ఎవరెవరికి ఎంతెంత ఇవ్వాలో తేల్చమని వివిధ ప్రభుత్వ శాఖలకు ఆదేశించానని ముఖ్యమంత్రి తెలిపారు.

విశాఖ సెంట్రల్ జైలు గూర్చి మాట్లాడుతూ జైలును వూరికి దూరంగా ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖ నడిబొడ్డున 20 యికరాల భూమిలో ఏర్పాటు చేయబడిన జైలును ఇక్కడ నుండి తరలించి, ఈ స్థలంలో మంచి మార్కెట్టు సముదాయం నిర్మించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు.

కార్పోరేషన్‌కు నీటి సమస్య వుందని, ఆ విషయంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తప్పులు చెప్పితే సరిదిద్దుకుంటానని ఆయన అన్నారు. ఆంధ్రుల ఆత్మవిశ్వాసం, త్యాగాలను ఉపప్రధాని శ్రీ దేవీలాల్‌కు వివరించావని, భారతదేశం కోసం ఆంధ్రులు ఏ త్యాగానికైనా సిద్ధంగా వున్నారని మీ తరపున శ్రీ దేవీలాల్‌కు హామీ ఇచ్చానని అన్నారు.

నక్సల్స్ సమస్య

నక్సలైట్ల సమస్యను గూర్చి మాట్లాడుతూ అందరితో సంప్రదించి నక్సలైట్ల సమస్యను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి అన్నారు. పరిష్కరించకుండా అణచివేతకు పూనుకోవడం సరికాదన్నారు. జైలులు పెట్టబడువారిని విడుదల చేస్తామని చెప్పామని, అందుకు అనుగుణంగా 145 మంది తీవ్రవాదుల్లో 85 మందిని ఇప్పటికే విడిచిపెట్టామని అన్నారు.

పీపుల్స్‌వార్ గ్రూపు నాయకుడు కొండపల్లి సీతారామయ్య పట్ల గౌరవభావం చూపడానికి సిద్ధంగా వున్నాం. ఆయనకు ఆరోగ్యం సరిలేదంటే వైద్య బృందాన్ని పంపుతామన్నారు. లేకుంటే ఎలాంటి అదుపులేకుండా ఆయనే స్వేచ్ఛగా వచ్చి చేసుకోవడానికి అవకాశం ఇస్తామని అన్నారు.

బాహాటంగా ప్రజావాహినిలోకి వచ్చి ఒక రాడికల్ పార్టీ పెట్టి ప్రజాభిమానాన్ని గెలిచి పరిపాలన చేయవలసిందిగా ఆయన నక్సల్స్‌ను కోరారు. ప్రజలకు దూరంగా వుండి పిచ్చి పనులు చేయవద్దని ముఖ్యమంత్రి తీవ్రవాదులకు విజ్ఞప్తి చేశారు.

ఈ పౌర సన్మానం సందర్భంగా మేయర్ శ్రీ డి.వి. సుబ్బారావు ముఖ్యమంత్రి చెన్నారెడ్డికి జ్ఞాపికలను అందజేశారు. తొలుత కమీషనర్ శ్రీ ఎన్.పి. సింగ్ స్వాగతం పలికారు.

రుణమేళా

జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన హరిజన, గిరిజన వెనుకబడిన తరగతులవారికి ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి రుణాలు పంపిణీ చేశారు. సుమారు 3 వేల మందికి పైగా రుణాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం విశాఖ జిల్లా కలెక్టరు శ్రీ పి. దయాచారి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యమంత్రి టాప్ లేని జీప్‌లో అన్ని ప్రదర్శన స్థాళ్ళను సందర్శించారు. గాజువాక, పెదగంట్యాడ మండలాలను మున్సిపాలిటీలుగా చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

పోలిట్ బ్యూరో సభ్యునిపై - మాస్కో న్యూస్ ధ్వజం

మాస్కో, ఫిబ్రవరి 4: సోవియట్ పోలిట్ బ్యూరో సభ్యుడు యెగార్ లిగాచెవ్ ప్రజాస్వామ్య విధానాలను వ్యతిరేకిస్తున్నాడని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని మాస్కో న్యూస్ విమర్శించింది.

లిగాచెవ్ నాజీతరహా సాల్యూట్ చేస్తున్న చిత్రాన్ని కూడా యీ పత్రిక ప్రచురించింది.

ప్రజాభిప్రాయాలను అగౌరవ పరిచే వ్యక్తిగాను, నియంత స్టాలిన్ విధానాలను సమర్థించే వ్యక్తిగాను లిగాచెవ్‌ను మాస్కోన్యూస్ విమర్శించింది.

సోవియట్ ప్రెసిడెంట్ మైఖేల్ గోర్బచేవ్ గ్లాస్‌నాస్ట్ విధానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ ప్రస్తుతం సోవియట్ నాయకుడిని విమర్శించడం అసాధారణం.

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశానికి అయిదురోజులు ముందుగానే ఈ విషయం ప్రచురితమైంది. సెంట్రల్ కమిటీలో లిగాచెవ్ కూడా సభ్యుడు.

సహకారగృహనిర్మాణ సంఘాలసమాఖ్య సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 4: ఆంధ్రప్రదేశ్ సహకార గృహనిర్మాణ సంఘ సమాఖ్య సర్వసభ్యసమావేశం గత నెల 28 ఉదయం ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియంలో శ్రీ ఎస్.వి.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. శ్రీ ఎ.ప్రతాపరెడ్డి స్వాగతం చెప్పి వార్షికనివేదిక సమర్పించారు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పద్ధతి ప్రకారం అప్పులు యివ్వాలని సమావేశం కోరగా వైర్మన్ అంగీకరించారు. సమాఖ్యకు త్వరలో ఎన్నికలు జరిపించాలని, ప్రొదయికసంఘాలను పర్యవేక్షించడానికి గ్రూప్ సెక్రటరీ లేదా గుమాస్తాను నియమించాలని సూచించారు. వార్షిక నివేదికను ఆమోదించారు.

శ్రీ మూరప్ప ధన్యవాదాలు చెప్పారు.

స్పీకర్ ఎన్నిక జిల్లాకేగర్వకారణం

జోగిపేట, ఫిబ్రవరి 4: (నవవార్త) ఆంధ్రప్రదేశ్ శాసనసభకు స్పీకర్‌గా శ్రీ పి. రామచంద్రారెడ్డి ఎన్నికకావడం మెదక్ జిల్లాకే గర్వకారణమని, ఇటు అధికారపక్షంతోనూ, అటు ప్రతిపక్షాలతోను నిష్పక్షపాతంగా వ్యవహరించి చరిత్ర సృష్టిస్తారని ఇటీవల జోగిపేటలో జరిగిన జాయింట్ యాక్షన్ కమిటీ టి.ఎన్.జి.ఒల సమావేశంలో పలువురు ఎన్.జి.ఒల అభిప్రాయం తెలిపారు. స్పీకర్‌ను జోగిపేటకు ఆహ్వానించి సన్మానించడానికి ఒక తీర్మానం అమోదించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంనుండి ఎన్.జి.ఒల సమస్యలు అపరిష్కృతంగా పడి వున్నాయని, వాటిని ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పరిష్కరించాలని కోరుతూ తీర్మానించారు. ఈ సమావేశానికి టి.ఎన్.జి.ఒల అధ్యక్షుడు శ్రీ పి. కిష్టయ్య అధ్యక్షత వహించగా వైస్ ప్రెసిడెంట్ శ్రీ డి. రామచంద్రం, సెక్రటరీ శ్రీ అప్పల్‌తోపాటు తదితర ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

మూత్రపిండాలకోసం ప్రాణాలుతీస్తున్న ముఠా

త్రివేండం, ఫిబ్రవరి 4: ఉద్యోగాలు ఇప్పిస్తామని నుమ్మపెట్టి జనాలను దొంగాయి తీసుకువెళ్లి అర్మీడ వారు మూత్రపిండాలకోసం వారిని హత్య చేసే ముఠానను పట్టుకోడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సి.పి.ఐ.(ఎమ్.) సభ్యుడు కేరళ అసెంబ్లీలో కోరారు.

మదిలిక్కరకు చెందిన పోస్ట్ మాన్ సామ్ కుట్టికి మరింత మెరుగైన ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఈ ముఠా ఆయనను బొంబాయి తీసుకువెళ్లిందని , అయితే సామ్ కుట్టి బొంబాయిలో మరణించాడని, ఆయన మృతదేహాన్ని రాష్ట్రానికి తీసుకువచ్చాడని శ్రీ ఎన్. గోవిందకురూప్ (సి.పి.ఎం.) సభకు తెలియజేశారు.

ఇందులో మోసం వుందని భావించి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ చేయగా ఆయన రెండు మూత్రపిండాలను తీసివేశారనే సంగతి బైటపడింది. ఒక మూడేళ్ల శిశువు మూత్రపిండాన్ని ఒకవైపు అమర్చారు. ఈ కేసును సి.బి.ఐ.కి గానీ రాష్ట్ర విమా విభాగానికిగాని అప్పగించాలని ఆయన కోరారు.

సామ్‌కుట్టి గత నిడాది జూలై 23న అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించాడని ముఖ్యమంత్రి శ్రీ ఇ.కె. నయనార్ తెలిపారు. ఏర్పాదులు రావడంతో కాయంకులం పోలీసులు కేసు నమోదు చేసుకుని శవపరీక్ష చేయించారు. మృతదేహాన్ని అంతక్రు క్రితమే శవపరీక్ష చేశారని, అతని రెండు మూత్రపిండాలను తొలగించాలని శవపరీక్షలో పెల్లడైంది. మరణానికి దారి తీసిన కారణాలు తెలిసిన తర్వాత ఈ విషయంలో చర్య తీసుకుంటామని ఆయన తెలిపారు.

దొంగసొత్తు స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: నగరంలో వివిధ ప్రాంతాల్లో అనేక దొంగతనాలతో సంబంధంవున్న ఇరువురి ఘరానాదొంగలను నగర నేర పరిశోధక విభాగం పోలీసులు అరెస్ట్ చేసి దొంగసొత్తును స్వాధీనపర్చుకున్నారు.

మహ్మద్ యూతీవ్ అనే దొంగనుంచి ఒక స్కూటర్, 4 లూనాలు, రెండు ఇళ్ళలో దొంగలించిన వస్తువులు స్వాధీనపర్చుకున్నారు దొంగలించిన వస్తువులను బాబూరావు అనే వ్యక్తి ద్వారా అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు

ఇన్‌స్పెక్టర్లు శ్రీ గౌతమ్, శ్రీ శివరామరాజులు ఈ కేసును దర్యాప్తు చేశారు

దొంగలించిన వస్తువులను సికింద్రాబాద్ పాట్‌మార్కెట్‌లో అమ్ముతున్న అన్వర్‌అలి, ఖలీర్‌అలీ అనే ఇద్దరు ఘరానా దొంగలను అరెస్ట్‌చేసి వారి వద్ద నుంచి లక్ష రూపాయల విలువచేసే దొంగ సొత్తును స్వాధీనపర్చుకున్నట్టు నగర నేర పరిశోధక విభాగం డి.సి.పి. శ్రీ బల్బిందర్‌సింగ్ తెలిపారు. నిందితులు సంతోష్‌నగర్, రైన్‌బజార్ భవానినగర్, బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిల్లో దొంగతనాలు చేసినట్టు తెలిపారు

ఇన్‌స్పెక్టర్ శ్రీ ఐ సుబ్బారావు కేసు నేమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

దినఫలం

5-2-1990 సోమవారం

గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. మాఘ మాసం, శు. దశమి, సోమవారం.

1990వ సం. ఫిబ్రవరి 5, సోమవారం, సోమ. శు. దశమి: ఉ. 6-54, ఏకాదశి: తె. 5-5. రోహిణి: ప:8-44, వర్జ్యం: ప. 2-4 మొదలు 3-36 వరకు.

1990వ సం. ఫిబ్రవరి 6, మంగళవారం, మంగ. శు. ద్వాదశి: ఉ. 3-29, మృగశిర: ఉ. 7-37. వర్జ్యం: ప. 3-43 మొదలు 5-15 వరకు.

మేషం: వత్తిరంగాన శ్రమించువారికి, పాత్రికేయులకు, 'సినీ' పరిశ్రమయందు నిమగ్నులగు వారికి, వస్తు విక్రేతలకు అనుకూలం. రాజకీయంగా కూడా విజయాలున్నవి.

వృషభం: అభిమానించేవారున్నారు. ఆదాయమున్నది, అపూర్వ వస్తుసేకరణలకు అస్కారం, రాజకీయ రంగాన ప్రగతి, ఆరోగ్యవృద్ధి.

మిథునం: బంధుమిత్ర సమాగమం, మర్యాద, వృత్తియందు ప్రగతి, సర్వత్రా అనుకూలత, స్వల్పాదాయాలకు అస్కారమైన దినంగా భావించి, నుంచుండుకు సాగండి.

కర్కాటకం: రాజకీయవాదులకు అభివృద్ధికరమైన దినం, వ్యాపారం సాధారణంగా కొనసాగుటకు అస్కారం, ధన విషయంలో మాత్రంలోటు లేకపోవుట గమనింపతగిన దినం. ముఖ్యాంశం.

సింహం: వ్యవహారానుకూలత, విద్యావేత్తల సహాయం, నూతనవ్యక్తులతో పరిచయం, మీ ఆదాయమందు అభివృద్ధి, సుఖశాంతులు.

కన్య: ఇతరుల వ్యవహారాలందు జోక్యంచేసికొనుటగాని, అడిగినదే పైకం యివ్వటంగాని ఏమాత్రం ముఖ్యంగా ఈ దినం తగదు. బంధువుల రాక చెప్పవచ్చు.

తుల: 'శని' భగవానుని దయావిశేషాన రచయితలకు, గాయకులకు, నల్లని వస్తు విక్రేతలకు అనుకూలదాయకం, సభాగౌరవమున్నది.

వృశ్చికం: ఆదాయమున్నది. నూతన మిత్ర సమాగమం, రాజకీయాలందు మేలున్నది. ఇరుగుపొరుగు సహాయమున్నది. ధనలోపం లేదుగా, వ్యాపారాన ముందుకు సాగండి.

ధనుస్సు: సభలో పెద

రైళ్ళ రాకపోకలు

జంటనగరాలలో రైళ్ళరాకపోకల వివరాలు

హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

నెం.	రైలు వివరం	పోక	రాక
7054/7053	హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ. 3.15	ఉ. 7.30
325/326	హైదరాబాద్-వరంగల్ ఫాస్ట్ పాసెంజర్	సా. 5.30	ఉ. 9.50
7429/7430	హైదరాబాద్-తిరుపతి రాయలసీమఎక్స్‌ప్రెస్	సా. 5.00	ఉ. 8.00
6060/6059	హైదరాబాద్-మద్రాస్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్	సా. 6.30	ఉ. 8.30
7008/7007	హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరి ఎక్స్‌ప్రెస్	సా. 5.15	ఉ. 6.45
5089/5090	హైదరాబాద్-గోరఖ్‌పూర్ లైవీక్లీ ఎక్స్‌ప్రెస్	ఉ. 7.40 (బుధ, ఆదివారాలు)	సా. 4.10 (మంగళ, శుక్రవారాలు)
7056/7055	హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9.20	ఉ. 6.15
7021/7022	హైదరాబాద్-హజరత్ నిజాముద్దిన్ ఎక్స్‌ప్రెస్	రా. 8.00	ఉ. 7.15
7032/7031	హైదరాబాద్-బొంబాయి ఎక్స్‌ప్రెస్	రా. 7.35	ఉ. 6.30
349/350	హైదరాబాద్-పర్లి వైద్యనాథ్ పాసెంజర్	రా. 9.30	ఉ. 9.00
330/329	హైదరాబాద్-పూనే పాసెంజర్	మ. 2.30	మ. 12.00
7085/7086	హైదరాబాద్-బెంగుళూరు సిటీ ఎక్స్‌ప్రెస్	సా. 5.50	ఉ. 9.15
8046/8045	హైదరాబాద్-హౌరా ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ. 7.00	సా. 6.55
7030/7029	హైదరాబాద్-కొచ్చిన్ వైవీక్లీఎక్స్‌ప్రెస్	ఉ. 10.15 (సోమ, శుక్రవారాలు)	మ. 2.25 (బుధ, ఆదివారాలు)

సికిందరాబాద్ (బ్రాడ్‌గేజ్)

నెం.	రైలు వివరం	పోక	రాక
2723/2724	సికిందరాబాద్-న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ. 6.45	సా. 4.50
7406/7405	సికిందరాబాద్-తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ. 5.45	రా. 9.05
2120/2119	సికిందరాబాద్-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్	మ. 12.40	మ. 3.10
7202/7201	సికిందరాబాద్-గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ. 2.15	మ. 1.35
7054/7053	హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ. 3.45	ఉ. 6.40
2102/2101	సికిందరాబాద్-బొంబాయి మీనార్ ఎక్స్‌ప్రెస్	మ. 3.35	మ. 12.15
325/326	హైదరాబాద్-వరంగల్ ఫాస్ట్ పాసెంజర్	సా. 6.00	ఉ. 9.05
6060/6059	హైదరాబాద్-మద్రాస్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్	రా. 7.00	ఉ. 7.55
7008/7007	హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరి ఎక్స్‌ప్రెస్	సా. 5.45	ఉ. 6.00
7048/7047	సికిందరాబాద్-కాకినాడ గౌతమి ఎక్స్‌ప్రెస్	రా. 8.40	ఉ. 7.00
[illegible]	హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9.50	ఉ. 5.25
7021/7022	హైదరాబాద్-హజరత్ నిజాముద్దిన్ ఎక్స్‌ప్రెస్	రా. 8.30	ఉ. 6.15
347/348	సికిందరాబాద్-పర్లి వైద్యనాథ్ పాసెంజర్	ఉ. 8.50	రా. 9.15
351/352	సికిందరాబాద్-నడికూడి మిక్స్‌డ్ పాసెంజర్	ఉ. 8.30	సా. 5.25
7033/7034	సికిందరాబాద్-సిర్‌పూర్‌కాగజ్-నగర్ ఎక్స్‌ప్రెస్	సా. 4.30	ఉ. 11.05
5089/5090	హైదరాబాద్-గోరఖ్‌పూర్ వైవీక్లీ ఎక్స్‌ప్రెస్	ఉ. 8.20 (బుధ, ఆదివారాలు)	మ. 3.30 (మంగళ, శుక్రవారాలు)
8046/8045	హైదరాబాద్-హౌరా ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ. 7.30	సా. 6.10
2732/2731	సికిందరాబాద్-రాడ్‌కోట వీక్లీ ఎక్స్‌ప్రెస్	మ. 2.10 (మంగళవారం)	ఉ. 11.10 (శుక్రవారం)
7030/7029	హైదరాబాద్-కొచ్చిన్ వైవీక్లీ ఎక్స్‌ప్రెస్	ఉ. 10.45 (సోమ, శుక్రవారాలు)	మ. 1.50 (బుధ, ఆదివారాలు)

సికిందరాబాద్ (మీటర్‌గేజ్)

నెం.	రైలు వివరం	పోక	రాక
7597/7598	సికిందరాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ. 3.30	ఉ. 9.20
7551/7552	కాచిగూడ-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 6.25	ఉ. 10.15
7570/7569	కాచిగూడ-అజ్మీర్ ఎక్స్‌ప్రెస్	రా. 7.40	ఉ. 8.10
7507/7508	సికిందరాబాద్-కర్నూల్‌టౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ. 7.35	రా. 8.20
561/562	సికిందరాబాద్-మన్మాడ్ పాసెంజర్	ఉ. 5.50	రా. 10.15
7505/7506	సికిందరాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 8.00	ఉ. 6.05
573/574	సికిందరాబాద్-నిజామాబాద్ పాసెంజర్	మ. 12.20	ఉ. 9.40
582/581	కాచిగూడ-అజ్మీర్ ఫాస్ట్ పాసెంజర్	సా. 4.35	మ. 1.15
563/564	కాచిగూడ-మన్మాడ్ ఫాస్ట్‌పాసెంజర్	రా. 10.45	ఉ. 4.00
7591/7592	సికిందరాబాద్-పూర్ణా ఎక్స్‌ప్రెస్	ఉ. 8.00	మ. 3.00

కాచిగూడ (మీటర్‌గేజ్)

నెం.	రైలు వివరం	పోక	రాక
7597/7598	సికిందరాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ. 3.55	ఉ. 8.55
7551/7552	కాచిగూడ-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 5.45	ఉ. 10.55
7570/7569	కాచిగూడ-అజ్మీర్ ఎక్స్‌ప్రెస్	రా. 7.00	ఉ. 8.50
7507/7508	సికిందరాబాద్-కర్నూలుటౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ. 7.50	రా. 7.55
7505/7506	సికిందరాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 8.25	ఉ. 5.30
553/554	కాచిగూడ-భద్రాచలం పాసెంజర్	ఉ. 6.10	రా. 9.40
571/572	కాచిగూడ-షోలాపూర్ నగర్ పాసెంజర్	ఉ. 9.15	సా. 5.40
555/556	కాచిగూడ-కర్నూలుటౌన్ పాసెంజర్	సా. 6.00	మ. 12.40
582/581	కాచిగూడ-అజ్మీర్ ఫాస్ట్ పాసెంజర్	మ. 3.50	మ. 1.55
563/564	కాచిగూడ-మన్మాడ్ ఫాస్ట్ పాసెంజర్	రా. 10.05	ఉ. 4.40

బ్రిటన్‌లో స్త్రీల ప్రతిపత్తి: బార్బారాస్మోకర్ వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 4:

బ్రిటన్‌లోని నేషనల్ సెక్యులర్ సొసైటీ అధ్యక్షురాలు బార్బారా స్మోకర్ మహిళాధ్యక్షురాలయిన సంస్థ, స్త్రీ విమోచన సంఘాల ఆధ్వర్యాన వెస్ట్‌క్లిఫ్‌లో జరిగిన సభలో ఉపన్యసిస్తూ బ్రిటన్‌లోని స్త్రీల స్థితిగతులను వివరించారు. ఆ సమాజంలో మతం స్త్రీలకు అసమానత్వాన్ని ఎలా ప్రతిపాదిస్తున్నదో తెలియజెప్పారు. బ్రిటన్‌లోని క్రైస్తవ, ముస్లిం మత వాదాలన్ని విశదీకరించారు.

సభకు అధ్యక్షత వహించిన మహిళాధ్యక్షురాలయిన సంస్థ డైరెక్టర్ శ్రీమతి నుల్లాది సుబ్బమ్మ ప్రపంచం మొత్తం మీద స్త్రీలు వివక్షకు గురవుతున్నారని విమర్శించారు.

అంతర్జాతీయ హ్యూమనిస్టు సైతికి సంఘ కార్యదర్శి నెల్లీ క్రైస్ ప్రసంగిస్తూ పశ్చిమ ఐరోపాలోని స్త్రీల కోర్కెలను గురించి ముచ్చటించారు. వారు ఉద్యోగం చేసే నిమిత్తం క్రెషీలు ఇతోధికంగా కావాలని కోరుతున్నారని చెప్పారు. ఇంతేకాక పురుషులతో సమానంగా వారు పనిచేస్తున్నా వారికి తక్కువ జీతాలు వస్తున్నాయని అన్నారు.

శ్రీ విమోచన అధ్యక్షులు శ్రీమతి ఎం.ఉష అతిథులను వేదికమీదికి ఆహ్వానించగా, కుటుంబ కేంద్ర సలహాదారు శ్రీమతి రాధారమణయ్య వందన సమర్పణ చేశారు. శ్రీ ఎం.వి.రామమూర్తి అతిథులను పరిచయం చేశారు.

డ్రాఫ్ట్స్‌మెన్ ట్రేసర్లకోర్కెలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4:

ఆంధ్రప్రదేశ్ డ్రాఫ్ట్స్‌మెన్ మరియు ట్రేసర్ల సంఘ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు శ్రీ కె.సుభాష్‌చంద్రబోసు, ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ కె.ఆర్. పరమహంస వారి చాంబర్‌లో కలిసి డిప్లొమా డ్రాఫ్ట్స్‌మెన్ ట్రేసర్లకు తక్షణమే అసిస్టెంటు ఇంజనీర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని, ఇప్పటికే చాలా జాప్యం జరిగిందని ఎ.పి అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఆదేశానుసారం అసిస్టెంట్ ఇంజనీర్లను అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను ఒకే యూనిట్‌గా పరిగణించి 3:1 నిష్పత్తిలో ప్రమోషన్‌లు ఇవ్వాలని కోరగా దీనిపై తగు చర్య తీసుకుంటామని కార్యదర్శి చెప్పారు. రమారావులు, పవనములు శాఖలో కూడా డిప్లొమా డ్రాఫ్ట్స్‌మెన్, ట్రేసర్లకు కూడా పై విధంగా ప్రమోషన్ ఇవ్వాలని నాయకులు కోరారు.

యూనికారన్ ఆర్గానిక్స్

తొలిసారిగా 'సోర్బిటాల్'ను యూనికారన్ ఆర్గానిక్స్ లిమిటెడ్: సంస్థ విదేశాలకు ఎగుమతి చేసింది. చిరకాలంగా భారత్ యీ 'సోర్బిటాల్'ను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటూ వచ్చింది.

వరుడు మే నెలలో సోర్బిటాల్ ఉత్పత్తి ప్రారంభమైంది. మందులు, కాస్మెటిక్స్, ఆహారం, పొగాకు పరిశ్రమలలో యిది చాలా అవసరం.

ట్రేసర్లు,బి.పి.ఓ.ల సంఘవార్షికసదస్సు

ఆంధ్రప్రదేశ్ డ్రాఫ్ట్స్‌మెన్, ట్రేసర్ల సంఘ వర్కింగ్ అధ్యక్షులు శ్రీ కె. సుభాష్‌చంద్రబోసు ఒక ప్రకటనలో డ్రాఫ్ట్స్‌మెన్, ట్రేసర్లు, బి.పి.ఓలు, ఉద్యోగులు, కార్మికుల సమన్వయ సంఘపు వార్షిక సదస్సు ఈ నెల 5 ఉదయం జరుగుతుందని సాయంత్రం ముఖ్యమంత్రికి సన్మానం జరుగగలదని తెలిపారు. సదస్సు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలో జరుగుతుంది.

దక్షిణాఫ్రికా నిర్ణయాలపై హర్షం

లండన్, ఫిబ్రవరి 4:

ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్(ఎ.ఎన్.సి), ఇతర ప్రతిపక్ష నల్లజాతి సంఘాలపై రద్దును తీసివేస్తూ దక్షిణాఫ్రికా అధ్యక్షుడు ఎఫ్.డి.క్లార్క్ నిర్ణయాన్ని బ్రిటీష్ ప్రధాని మార్గరెట్ థాచర్ అభ్యర్థించారు.

దక్షిణాఫ్రికా పర్యటించటానికి బ్రిటీష్ కళాకారులు, విద్యావేత్తలపై బ్రిటీష్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను తొలగిస్తున్నట్టు ప్రకటిస్తూ థాచర్, క్లార్క్‌ను లండన్ పర్యటించవలసిందిగా ఆహ్వానించారు.

నెల్సన్ మండేలా విడుదలైన వెంటనే లండన్‌కు అహ్వానిస్తామని థాచర్ ప్రకటించారు.

బ్రిటన్‌లోని జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమనాయకులు క్లార్క్ నిర్ణయాలకు హర్షం ప్రకటించినా మండేలాను వెంటనే విడుదల చేయనందుకు అసంతృప్తి వ్యక్తం చేశారు. జాతి వివక్ష సర్వనాశనం అయ్యేంతవరకు తమ ఉద్యమానికి నిజమైన ఆనందం కలగదని ఒక ప్రతినిధి తెలిపారు.

జర్మనీ హర్షం

బాన్‌లోని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు క్లార్క్ ప్రకటనకు హర్షం వ్యక్తంచేశారు.

ప్రభుత్వ ప్రతినిధి డైటర్ బోగిల్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇతర రాజకీయ ఖైదీలను కూడా విడిపించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. నల్లజాతి, తెల్లజాతి ప్రజల మధ్య భేదాలు తొలగించటానికి ఇది శుభారంభమని ఆయన వ్యాఖ్యానించారు.

రాష్ట్రప్రజలలో ఒకరిగానే జీవిస్తాను: కుముద్‌బెన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: "ఆంధ్రప్రదేశ్ ప్రజల నుండి నన్ను ఎవరూ వేరు చేయలేరు. నేను నా జీవితాంతం ఆంధ్రప్రదేశ్ ప్రజలలో ఒక్కరిగా జీవిస్తాను" అని రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి అన్నారు. ఆమె శనివారం రాత్రి హైదరాబాద్ నగర పౌరుల సంస్మేళన సంఘం ఏర్పాటు చేసిన సన్మానసభలో ప్రసంగించారు. గవర్నర్ పదవి శేషంతమాత్రాన తాను ప్రజలకు దూరం కానని ప్రజల మధ్య జీవించడం తనకు బాగా అలవాటైపోయిందని ఆమె అన్నారు.

రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలు గడిపినా కేవలం నాలుగు రోజులు గడిపినట్లు అనిపిస్తోందని రాష్ట్ర ప్రజలు తనను ఎంతో గౌరవాభిమానాలతో చూసారని, వారికి ఎలా కృతజ్ఞతలు చెప్పాలో అర్థం కావడం లేదని ఆమె అన్నారు. గవర్నర్ పదవిలో ఉన్న వారి వద్ద ఏమీ ఉండదని తెలిసి కూడా రాష్ట్ర ప్రజలు తమ పట్ల గౌరవాభిమానాలు చూపారని ఆమె వివరించారు.

గవర్నర్ పదవిని తాను కించపరచినట్లు పలుసార్లు పత్రికలు వ్రాసాయని, గవర్నర్‌గా ఉండే వ్యక్తి పేద, బడుగు వర్గాల వారు సమాజంలో కించపరచబడుతున్నా వారి సమస్యలను పట్టించుకోవడం నేరం అయితే తాను గవర్నర్ హోదాను కించపరచినట్లేనని ఆమె అన్నారు. శ్రీమతి జోషి ఆవేశంగా ప్రసంగిస్తూ తనను పూర్తిగా అర్థం చేసుకోకుండానే తాను గవర్నర్ హోదాను కించపరచినట్లు పత్రికలు వ్రాసాయని అంటూ తాము ఈ పత్రికల వారిని ఈ విషయంలో నిలదీస్తున్నానని అన్నారు. ఆమె సమావేశంలో పాల్గొన్న విలేకరులవైపు చూస్తూ ఆవేశంతో ఊగిపోతూ ప్రసంగించారు. గవర్నర్ పదవి అంటే ఏ.సి. గదుల్లో కూర్చొని డబ్బు ఉన్న వారితో స్నేహం చేయడం కాదని చేతనైనంత వరకు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి సేవ చేయడం మాత్రమేనని అభివర్ణించారు.

పేద ప్రజలకు సేవ చేయడం తనకు మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధి నేర్పించారని, ఆమె ఆశయ సిద్ధికోసం తాను కృషి చేస్తానని శ్రీమతి జోషి తెలిపారు.

ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులు ప్రజల సేవకుల మన్న విషయం గుర్తుంచుకోవాలని, కాని దురదృష్ట వశాత్తు చాలా మంది ప్రజా ప్రతినిధులు తాము ప్రజలకు నియంతలమని అనుకొంటున్నారని, అలాంటివారు గత చరిత్రలో మిగలకుండా పోయారని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఎవరికి ఎలా బుద్ధి చెప్పాలో బాగా తెలుసునని సమయస్ఫూర్తితో రాష్ట్ర ప్రజలు తీర్పు ఇస్తున్నారని ఆమె పొగిడారు.

"నన్ను పొగిడారు, గౌరవించారు. మీ కోసం ఎప్పుడు ఏమి చేయడానికైనా నేను సిద్ధంగా ఉన్నాను" అని గవర్నర్ అన్నప్పుడు సభలో పెద్ద ఎత్తున కరతాళధ్వనులు చేసారు. మారుమూల గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు ఎంతో చేయవలసి ఉందని ఇని చేయడానికి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నో మార్గాలను కనుగొన్నారని, వాటిని అమలు చేస్తున్న సమయంలోనే ఆమెను హత్య చేసారని అనంతరం ఆమె కుమారుడు శ్రీ రాజీవ్‌గాంధి శక్తివంచన లేకుండా ఆమె ఆశయసిద్ధికి కృషిచేసారని శ్రీమతి జోషి కాంగ్రెస్ పార్టీని అభినందించారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి మల్లెమ్మ అంజయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర గవర్నర్‌గా ఉన్న శ్రీమతి జోషి ఏ సమస్యనైనా బాగా అర్థం చేసుకొని పరిష్కారానికి ప్రయత్నించేవారని, అలాంటి గవర్నర్‌ను వదులుకోవడం రాష్ట్రప్రజల దురదృష్టమని అన్నారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి, కార్మిక నాయకుడు శ్రీ పి. జనార్దనరెడ్డి ప్రసంగిస్తూ గవర్నర్ పదవి బాధ్యతలు స్వీకరించినప్పుడు కొంత మంది పెద్దలు శ్రీమతి జోషిని దూషించారని, చివరకు వారే తామే తప్పుగా అర్థం చేసుకుని గవర్నర్‌ను దూషించామని ఒప్పుకున్నారని అన్నారు. ఆయన తన ప్రసంగంలో శ్రీమతి కుముద్‌బెన్ జోషిని భూదేవిగా సంబోధిస్తూ ఆమె కోసం ప్రాణాలైనా త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

ఈ సభలో ఇంకా పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కేశవరావు, సంయుక్త కార్యదర్శి శ్రీ పురుషోత్తమ రెడ్డి తదితరులు ప్రసంగించారు.

పోలియోనిర్మూలనకు రోటరీవిరాళం

రాయ్‌పూర్, ఫిబ్రవరి 4:

అంతర్జాతీయ రోటరీసంస్థ భారతప్రభుత్వానికి పోలియో నిర్మూలనకుగాను 37కోట్ల రూపాయలను విరాళంగా యిచ్చింది.

ఈ సంస్థకు 167 దేశాలలో శాఖలు వున్నాయి. వీటిలో 11 లక్షల మంది సభ్యులున్నారు. 2000వ సంవత్సరం నాటికి పోలియోను ప్రపంచవ్యాప్తంగా పూర్తిగా నిర్మూలించాలని యీ సంస్థ కంకణం కట్టుకుంది. ఇందుకుగాను పోలియో నిర్మూలనా పథకం క్రింద ప్రతి సంవత్సరం 240 మిలియన్ డాలర్లను ఖర్చు చేస్తోంది.

ఈ సంస్థ ప్రపంచంలోతెల్లా ఒక పెద్ద ధార్మికసంస్థ అని రోటరీ చైర్మన్ శ్రీ మహావీర్ అగర్వాల్ అన్నారు. ప్రతి సంవత్సరం 10వేల మంది యువకులను వివిధ దేశాలలో ప్రవర్తింపచేయడం ద్వారా ప్రపంచ ఐకమత్యాన్ని ఈ సంస్థ పెంపొందిస్తుందని కూడా ఆయన అన్నారు.

రెండురోజులపాటు జరిగే అంతర్జాతీయ రోటరీ సమావేశం శనివారంనాడు ప్రారంభమైంది. ఒరిస్సా, మధ్యప్రదేశ్‌ల నుండి వెయ్యిమందికి పైగా ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొంటారు.

కానిస్టేబుల్ అరెస్టుకు మహిళాసమాఖ్యవినతి

హైదరాబాద్, ఫిబ్రవరి 4:

అంబర్‌పేటలో గత నెల 24 ప్రాతఃకాలం 'లక్ష్మి' అనే పేద యువతిపై అత్యాచారం జరిపిన కానిస్టేబుల్‌ను వెంటనే అరెస్టు చేయాలని మహిళా సమాఖ్య నగరశాఖ కార్యదర్శి శ్రీమతి రాజేశ్వరి, శ్రీమతి యామినిదేవి ఒక ప్రకటనలో కోరారు.

లక్ష్మితో తాము స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నామని తెలిపారు. ఈ సంఘటనను నిరసించదగినదిగా పేర్కొన్నారు.

బర్మా తిరుగుబాటుస్థావరాలస్వాధీనం

రంగూన్, ఫిబ్రవరి 4:

బర్మా సైనిక దళాలు కరెన్ తిరుగుబాటుదారుల స్థావరాన్ని, కరెన్ తిరుగుబాటు బృందం ఆధీనంలో వున్న ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వ పలికారులు తెలిపారు.

సోమవారం రోజులక్రితం జరిగిన దాడిలో సైనిక దళాలు ఆరువందల మంది గెరిల్లాల ఆధీనంలో ఉన్న కరాన్ దాడిని కూడా స్వాధీనం చేసుకున్నాయి.

రంగూన్‌కు 280 కిలోమీటర్లదూరంలో దాయ్ నదిపొడ్డు వద్ద కరెన్‌ల ఆధీనంలో వున్న స్థావరాన్ని బర్మా సైనికులు స్వాధీనం చేసుకున్నాయి. 40 రోజుల నుండి కరెన్ తిరుగుబాటుదారులు బర్మా కేంద్ర ప్రభుత్వాధికారాన్ని సవాలుచేస్తూ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు.

బర్మా దళాలు జరిపిన దాడిలో తొమ్మిదిమంది పోరాటవాదులు కుప్పగూలగా, ఒక సైనికుడు గాయపడ్డాడు.

కరెన్ తిరుగుబాటు వివలమైందని, ఆ సంఘటనలో ఇద్దరు థాయ్ గ్రామస్థులు తీవ్రంగా గాయపడ్డారని థాయ్ నదిపొడ్డు పోలీసులు వివరగా వలన తెలుస్తోంది.

తిరుగుబాటుదారులు చెదురిరిగి పోయినప్పటికీ మూడు గంటల తరువాత తూర్పు పేపునుండి ఫిరంగులతో మళ్లీ దాడి జరిపారని థాయ్ పోలీసులు తెలిపారు. అయితే ఈ దాడిని చెయ్యి మండ బర్మా సైనికులు ఎదుర్కొన్నారని థాయ్ అధికారుల వలన తెలుస్తోంది.

పైనా నదిపొడ్డునుండి 30 కిలోమీటర్ల దూరంలో గల ఖాంతాన్ బర్మాలో మొంఘమ్ అనే ప్రదేశంలో ప్రభుత్వ సైనిక దళాలు కరెన్ తిరుగుబాటుదారులకు చెందిన ఒక శిబిరాన్ని జనవరి 31న పట్టుకున్నట్లుగా వార్త అందింది.

ఈ ప్రాంతంలో తొమ్మిది మంది తిరుగుబాటుదారుల శవాలు దొరకగా, సైనిక దళాలు కరెన్ పోరాటవాదుల కుటుంబాలకు చెందిన 44 మంది ఖైదీలను, కరెన్ తిరుగుబాటుదారులతో కలసి పోరాటం కొనసాగిస్తున్న బర్మా విద్యార్థిని కూడా పట్టుకొన్నారు.

1988 సెప్టెంబర్‌లో ప్రభుత్వ వ్యతిరేక పోరాటవాదులను సైనికదళం విద్యార్థినుల్లా అణచివేసిన తరువాత వేలాది మంది బర్మా విద్యార్థులు తిరుగుబాటు బృందాలలో చేరటానికి తరలివెళ్లారు.

కరెన్ లోయకు చెందిన ఇద్దర్ని తప్ప మిగతా వారినందరినీ సైనికదళాలు పట్టుకున్నాయి.

కరెన్లను నదిపొడ్డుల నుండి తరిమివేయడానికి 1988 నుండే బర్మా ప్రభుత్వం ఉద్యమస్థాయిలో దాడులు ప్రారంభించింది.

ప్రభుత్వంతో పోరాడుతున్న తిరుగుబాటు బృందాలలో అత్యంత శక్తివంతమైన కరెన్ తిరుగుబాటుదారులు తమ ఉద్యమానికి కావలసిన నిధులను నదిపొడ్డులలో జరిగే వాణిజ్యాన్ని నియంత్రించడం ద్వారా సంపాదించుకునేవారు. అయితే బర్మా, థాయ్‌లాండ్ ప్రభుత్వం యీ నదిపొడ్డు వాణిజ్యం సజావుగా సాగడానికి ప్రయత్నాలు చేస్తూనే వున్నారు.

ఈనెల 11న మోటార్ రేస్

మద్రాసు, ఫిబ్రవరి 4:

ఈ నెల 11, 18 తేదీలలో మద్రాసుకు 30 కిలోమీటర్ల దూరంలో గల ఇరుంగత్తుకొట్టైలో ఇటీవల నిర్మించిన మోటార్ రేసింగ్ ట్రాక్‌పై 33 వ అఖిలభారత్ మోటార్ రేస్ మీట్ జరుగుతుందని పోటీల నిర్వాహక సంఘం అధ్యక్షులు లికోచాంథోక్ తెలిపారు.

ఈ పోటీలలో మనదేశం నుండే కాక ఇతర దేశాల రైడర్స్ కూడా పాల్గొంటున్నారని మొత్తం మూడు వందల మంది పాల్గొనే ఈ పోటీలలో హాంగ్‌కాంగ్‌కు చెందిన 20 మంది క్రీడాకారుల జట్టు ప్రత్యేకాకర్షణ కాగలదని ఆయన అన్నారు.

అయితే ఈ పోటీలలో ఆసియా పసిఫిక్ ప్రాంతాల క్రీడాకారులను మాత్రమే అనుమతిస్తున్నామని, ఈ సంవత్సరం మద్రాసు మోటార్ స్పోర్ట్స్‌క్లబ్ ఏషియా పసిఫిక్ నర్మ్యూట్‌లో భాగమైన కొత్త ట్రాక్ విషయమై సంబంధాలు పెట్టుకోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

యూరప్ దేశాల రైడర్స్‌ను ఈ పోటీలకు ఆహ్వానించడం ఖర్చుతో కూడుకున్న విషయమని అందువల్ల వారిని పిలవడం లేదని చంథోక్ తెలిపారు.

అంతర్జాతీయస్థాయికి తగిన విధంగా మార్పులింగ్ మొదలైన విషయాలలో అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు.

ఆనంబరు మాకొద్దు బాబోయ్!

లండన్, ఫిబ్రవరి 4:

ప్రజలు రాను రాను అంధ విశ్వాసులుగా మారిపోతున్నారా? లేక నిజంగానే దుష్టశక్తుల ప్రభావం మనుషులపైన ఉందా? సాతానుకు సంకేతమైన ఆరు, ఆరు, ఆరు (666) సంఖ్య ఉండే కార్లను బ్రిటన్ ప్రజలు కొనడానికి భయపడుతుండటంతో ఈ సందేహం తలెత్తుతుంది.

పదవీ విరమణ చేసిన అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ కూడా తన కాలిఫోర్నియాలోని సెయింట్ క్లేడ్ ఇంటి నంబరును 6.6.6 నుండి 6.6.8 కి మార్చుకున్నారు.

బ్రిటిష్ కార్ల లైసెన్స్‌ప్లేట్లనుంచి ఈ సంఖ్యను తొలగిస్తున్నట్టు ట్రాఫిక్ అధికారులు చెప్పారు. ఈ నంబరు ఉన్న కార్లను తొలుతున్న డ్రైవర్లు తమకు తెలియకుండా కొన్ని కొన్ని వింతసంఘటనలకు పాల్పడటమే దీనికి కారణమని ఒక అధికారి చెప్పారు.

అలాగని తమకు ఈ సంఘటనలను నమ్మటంలేదని కాకపోతే ప్రజలను అనవసర భయూందోళనలనుకు గురిచెయ్యకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన చెప్పారు. 666 నంబరు సాతానుకు సంకేతమన్న విషయాన్ని బైబిల్‌లో పేర్కొన్నారు.

ఈ సంఖ్యతో కారున్న ఒక యువతి తాను కారును నడుపుతున్నప్పుడు కారు అదుపుతప్పి తన ఇంటిలోకి దూసుకుపోయిందని తెలిపింది. మరో యువతి మాట్లాడుతూ ఎంతో బుద్ధిమంతుడు సాధుస్వభావి అయిన తన కొడుకు 666 నంబరున్న వాన్‌డ్రైవర్‌గా చేరి పాంతకుడిగా మారాడని చెప్పింది.

మరోవ్యక్తి 666 నంబర్ కారును కొన్న తర్వాత తన కుటుంబాన్ని, ఆస్తిని కోల్పోయినట్టు చెప్పారు.

డి.వి.ఎల్.సి. కార్ల నంబర్ అధికారి మాట్లాడుతూ తాము ఈ నంబరున్న కార్లను ఇకపై అమ్మకానికి పెట్టమని అన్నారు. అయితే ఇప్పుడు మార్కెట్‌లో ఉన్న ఈ నంబర్ కార్లను విరమించుకోమని ప్రజలు మూడనిశ్వాసాలు అయితే ఈ నంబర్ కార్లను కొనకండ్లని అన్నారు.